ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..
13.8.2025 బుధవారం Wednesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 65 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana




# 72 గంటలు అలర్ట్‌గా ఉండండి

## మూడు రోజులు అప్రమత్తత అవసరం

- ఉద్యోగులకు మూడురోజుల పాటు సెలవులు రద్దు
- తెలంగాణకు భారీ వర్ష సూచన
- ఇన్‌చార్జి మంత్రులు అలర్ట్‌గా ఉండాలి
- కరెంట్, మంచినీటికి ఇబ్బంది రాకుండా చూడాలి
- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు



**హైదరాబాద్, ఆగస్ట్ 12:** తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

మిగతా 2 లో



## తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

ఉరుములు,మెరుపులతో వానలు

ప్రజలు అసవరమైతే తప్ప బయటకు రావద్దు

ప్రయాణాలు వాయిదా వేసుకోవాలన్న వాతావరణ శాఖ

**హైదరాబాద్, ఆగస్ట్ 12:** తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్, అరెంజ్ అలర్టులు జారీ చేసింది. అయితే మరోసారి వాతా వరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఈ మేరకు ప్రజలందరూ.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తుంది.

మిగతా 2 లో



02

## బండికి కేటీఆర్ లీగల్ నోటీసులు

ఫోన్‌ట్యాపింగ్‌లో నిరాధారణ ఆరోపణలు చేశారంటూ ఫైర్




## ఏసీబీకి చిక్కిన మహిళా ఉద్యోగి

అసైన్డ్ భూమి విషయంలో లంచం డిమాండ్


రూ.15 వేలు తీసుకుంటూ పట్టివేత

04



02

## సీబీఐకి న్యాయవాద దంపతుల హత్య కేసు



04

## 2.17 లక్షల ఫేక్ కరెన్సీ స్వాధీనం



## 'సృష్టి' కేసు సిట్ కు బదిలీ

ఇప్పటి వరకు 25 మంది అరెస్ట్

నార్త్‌జోన్‌డీసీపీ రష్మీ పెరుమాళ్

.. వివరాలు 2లో



02

## ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి

- వనరులను సద్వినియోగం చేసేలా ప్రణాళికలు
- అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ ఫారెస్టులకు సౌకర్యాలు
- అటవీశాఖపై సమీక్షలో సీఎం రేవంత్ సూచనలు

రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సింగపూర్ వంటి దేశాల్లో 30 ఎకరాల్లోనే నైట్ సఫారీలు ఉన్నాయని... మన దగ్గర భారీ విస్తీర్ణాల్లో అటవీ ప్రాంతాలు.. అందులోనే నదులు, జలపాతాలు ఉన్నందున మనకు ఉన్న వనరులను సద్వినియోగం చేసే ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు.

## గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి


గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం సరికాదంటూ ఓ వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

- ఆపోలంటూ హైకోర్టులో పిటిషన్
- ప్రభుత్వానికి కోర్టు నోటీసులు



## చందానగర్‌లో భారీ దోపిడీ

- ఖజానా జ్యువెలర్స్‌పై కాల్పులు
- బంగారం, వెండి, నగదు అపహరణ
- రంగంలోకి దిగిన పోలీసులు.. గాలింపు ముమ్మరం



చందానగర్‌లోని ఖజానా జ్యువెలర్స్ షాపులో కొంతమంది దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. ఒక్కసారిగా దుకాణం లోపలికి ప్రవేశించిన దొంగలు తుపాకులతో బెదిరింపులకు దిగారు. అక్కడున్న సిబ్బంది బెదిరించి పెద్దఎత్తున నగలు ఎత్తుకెళ్లారు.

03



## సమర్థులమే

మంత్రి పదవిపై మరోమారు రాజగోపాల్ కస్సుబుస్సు

03

## ఫ్రీడమ్‌ఫైటర్స్ పెన్షన్ కేసుల పరిష్కారం

02

ఎనిమీ ప్రాపర్టీ ఆస్తులు గుర్తించి తగు చర్యలు ఉన్నతాధికారులతో సమీక్షించిన కేంద్రమంత్రి బండి సంజయ్



03



## ఆధార్‌ను పౌరసత్వంగా గుర్తించలేం

బీహార్ ఓటర్ల జాబితా సవరణ పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ

కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని వివరణ

వివరాలతో సిద్ధంగా ఉండాలని ధర్మాసనం ఆదేశం

02

## కుక్కలను పూర్తిగా నిర్మూలించడం సరికాదు



షెల్టర్లు ఏర్పాటు చేసి, స్టెరిలైజేషన్ చేయాలి

రాహుల్ గాంధీ అభిప్రాయం

సుప్రీం ఆదేశాలు

పునః పరిశీలించాలన్న అడవి శేష్

04

# 72 గంటలు అలర్ట్‌గా ఉండండి

మొదటి పేజీ తరువాయి



మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలపై 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం.. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫర్స్ అందుబాటు లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కూల్స్, కాలేజీలు, ఐటీ- సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు ముందే సిబ్బందిని తరలించాలని అన్నారు. ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు- చేయాలని రేవంత్ అన్నారు. వైద్యులు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. భారీ వర్షాలు, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను నియమించాలని అన్నారు.



# 'సృష్టి' కేసు సిట్ కు బదిలీ

**ఇకపై అన్నీ ప్రత్యేక బృందమే చూసుకుంటుంది**

**ఇప్పటి వరకు 25 మందిని అరెస్ట్‌చేశాం • నార్త్‌జోన్‌డీసీపీ రష్మీ పెరుమాళ్**

**హైదరాబాద్, ఆగస్ట్ 12 :** సృష్టి ఫెర్టిలిటీ స్కాం కేసును ప్రభుత్వం సిట్‌కు అప్పగించింది. ఇందులో అనేక దందాలు తోడవ్వడంతో దీనిపై లోతైన విచారణ కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును సిట్‌కు అప్పగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మంగళవారంఈ కేసుకు సంబంధించిన విషయాలను హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ మీడియాకు వెల్లడించారు. సృష్టి కేసును సీసీఎస్ సిట్‌కి బదిలీ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో 25 మంది నిందితులను అరెస్ట్ చేశామని వెల్లడించారు. సృష్టి కేసులో 8ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని వివరించారు. ఓకేసులో సృష్టి యాజమాన్యం బాధితులకు చనిపోయిన బిడ్డను చూపించారని చెప్పుకొచ్చారు. మరో కేసులో రూ.15 లక్షలు ఎక్కువగా ఇవ్వాలని సృష్టి యాజమాన్యం డిమాండ్ చేసిందని తెలిపారు డీసీపీ రష్మీ పెరుమాళ్. విశాఖపట్నంలో కూడా సరోగసీ పేరుతో మోసం చేశారని డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు. బాధితులకు ఇచ్చిన బేబీ గర్ల్‌కి డీఎన్ఏ టెస్ట్ చేసి సరి పోల్చినప్పుడు ఈ వ్యవహారం బయట పడిందని వెల్లడించారు. ఈ కేసులో చాలామంది డాక్టర్ల ప్రమేయం ఉందని తెలిపారు. విశాఖపట్నంలోని డాక్టర్లు విద్యులత, రవిను అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. వైజాగ్‌కి చెందిన డాక్టర్ విద్యులతతో పాటు డాక్టర్ రవి, డాక్టర్ ఉషను అరెస్ట్ చేశామని వివరించారు. సికింద్రాబాద్‌లో ఉన్న హాస్పిటల్‌ను కేవలం కన్సల్టెన్సీగా మాత్రమే వాడుకున్నారని గుర్తుచేశారు. ఇక్కడ పేరుతో శాంపిల్స్ తీసుకుంటున్నారని చెప్పారు. మిగతా సరోగసీ ప్రాసెస్ అంతా వైజాగ్‌లో చేస్తున్నారని తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు 25 మందిని అరెస్ట్ చేశామని వెల్లడించారు డీసీపీ రష్మీ పెరుమాళ్. వీరిలో చాలామంది మహిళలు ఉన్నారని, మహిళా నిందితుల్లో చాలామంది అండాలు అమ్ముకున్న వారు ఉన్నారని, సరోగసీ తల్లులుగా నటించిన వాళ్లు ఉన్నారని తెలిపారు. ఎవరైనా దంపతులు సరోగసీ కోసం అప్రోచ్ అవగానే.. వాళ్లకు కొన్నిరోజుల తర్వాత ఒక ఫేక్ అల్ట్రా స్కాన్ రిపోర్ట్ పంపుతారని చెప్పుకొచ్చారు. సరోగసీ పద్ధతిలో మీకు పుట్టబోయే పాప స్కానింగ్ రిపోర్ట్ అని చెబుతారని అన్నారు. అదే సమయంలో డాక్టర్ నమ్రత ఏజెంట్లు ఓ గర్భిణిని వెతికి పెడతారని తెలిపారు. 9 నెలల తర్వాత వైజాగ్‌లో డెలివరీ చేసి.. ఆ శిశువును సరోగసీ ద్వారా పుట్టిన పాప అని చెప్పి దంపతులకు అప్పగిస్తారని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు.

# ఏసీబీకి చిక్కిన మహిళా ఉద్యోగి



**వికారాబాద్, ఆగస్ట్ 12:** తెలంగాణ వ్యాప్తంగా అవినీతి అధికారుల గుండెల్లో ఏసీబీ గుబులు పుట్టిస్తోంది. లంచం తీసుకుంటున్న ప్రభుత్వ అధికారుల భరతం పడుతోంది. ఫిర్యాదులు వచ్చిన వెంటనే రంగంలోకి దిగి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంటోంది. అయినా ప్రభుత్వ అధికారుల తీరు మారడం లేదు. లంచాల కోసం టేబుల్ కింద చేయిపెడుతున్నారు. తాజాగా వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో ఏసీబీ అధికారులకు ఓ మహిళా ఉద్యోగి లంచం తీసుకుంటూ దొరికింది. రంగారెడ్డి జిల్లా ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్ చెప్పిన వివరాల ప్రకారం.. రెవెన్యూ సెక్షన్లలో పనిచేస్తున్న సుజాత అనే మహిళా ఉద్యోగిని రూ.15 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. నవాబుపేట మండల పరిధిలోని రెండు ఎకరాల అసైన్డ్ భూమి విషయంలో తహశీల్దార్ కార్యాలయానికి ప్రొసిడింగ్ కాపీ పంపించడానికి మహిళా ఉద్యోగి సుజాత 20 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసింది . కలెక్టర్ సంతకం కోసం టేబుల్ మీద ఫైల్ పెట్టడానికి 5 వేల రూపాయలు ముందుగానే ఫోన్ పే ద్వారా తీసుకుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏసీబీకి ప్రభుత్వం ఫ్రీహ్యాండ్ ఇచ్చింది. అవినీతి అధికారులు ఏ శాఖలో ఉన్నా.. ఏ హోదాలో ఉన్నా.. ఉపేక్షించొద్దని తేల్చిచెప్పింది. ఫిర్యాదులు రాగానే వెంటనే రంగంలోకి దిగాలని ఆదేశించింది. దీంతో లంచాల విషయం తెలిస్తే తమకు సమాచారం అందించాలంటూ టోల్ ఫ్రీ నంబర్ కు, వాట్సాప్ నంబర్ ను జనంలోకి విస్తృతంగా ఏసీబీ అధికారులు తీసుకెళ్తున్నారు.

# గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి

**ఆపాలంటూ హైకోర్టులో పిటిషన్ • ప్రభుత్వానికి కోర్టు నోటీసులు**




**హైదరాబాద్, ఆగస్ట్ 12:** గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం సరికాదంటూ ఓ వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. గోషామహల్ స్టేడియంలో కొత్త భవనం నిర్మించి ఉస్మానియా ఆస్పత్రిని అక్కడికి తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రాము అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. స్టేడియానికి చెందిన స్థలాన్ని ఆస్పత్రి కోసం బదలాయిస్తూ తీసుకున్న నిర్ణయం ఏకపక్షమని, పట్టణ ప్రాంతాల అభివృద్ధి చట్టాలకు విరుద్ధమని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆ స్టేడియంలో పాఠశాల ఉందని, విద్యార్థులకు చెందిన ఆటస్థలంలో ఆస్పత్రి నిర్మాణం సరికాదన్నారు. ప్రస్తుతం మైదానం కూల్చివేత పనులు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ఇతర పాఠశాలల్లో సర్దుబాటు చేసినట్లు అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. పేదలకు వైద్య సదుపాయం అందించడానికే ఆస్పత్రి నిర్మాణం జరుగుతోందన్నారు. ఎంత స్థలంలో నిర్మాణం చేపడుతున్నారని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ఎంత స్థలంలో కడుతున్నాం.. ఎంత ఖాళీ స్థలం ఉంటుంది తదితర పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయడానికి గడువు కావాలని ఏజీ కోరారు. దీనికి అనుమతిస్తూ విచారణను సెప్టెంబర్ 26కు వాయిదా వేసింది. ఆలోగా ఆస్పత్రి తరలింపునకు సంబంధించి పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

# ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి



**హైదరాబాద్,ఆగస్ట్ 12:** రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సింగపూర్ వంటి దేశాల్లో 30 ఎకరాల్లోనే నైట్ సఫారీలు ఉన్నాయని... మన దగ్గర భారీ విస్తీర్ణాల్లో అటవీ ప్రాంతాలు.. అందులోనే నదులు, జలపాతాలు ఉన్నందున మనకు ఉన్న వనరులను సద్వినియోగం చేసే ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. అటవీ శాఖపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. మన దగ్గర అమ్రాబాద్, కవ్వాల్ -టైగర్ రిజర్వ్ ఫారెస్టులున్నా తెలంగాణ వాసులు ఇతర రాష్ట్రాల్లోని బందీపూర్, తడోబా వంటి ప్రాంతాలకు పులుల సందర్శనకు వెళుతున్నారని సీఎం అన్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు సందర్శకుల సంఖ్య పెంచేలా సౌకర్యాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. అటవీ, రెవెన్యూ శాఖల మధ్య భూ వివాదాల పరిష్కారానికి సంయుక్త సర్వే చేపట్టాలని సీఎం సూచించారు. కలెక్టర్లు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వరంగల్ కాకతీయ జూ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో పెద్ద నగరమైన వరంగల్‌లో జూ ను ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలన్నారు. అటవీ జంతువుల దాడిలో మృతిచెందిన లేదా గాయపడిన వారికి, పశువులు, పెంపుడు జంతువులు కోల్పోయిన వారికి తక్షణమే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇందుకు సీఎం ఆర్ఎఫ్ నుంచి అవసరమైన మేరకు నిధులు వినియోగించుకోవాలని సీఎం సూచించారు. అటవీ శాఖ పరిధిలో చేపడుతున్న రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతుల విషయంలో అటవీ శాఖ, ఆయా పనులు చేపడుతున్న శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సీఎం సూచించారు. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నుంచి అనుమతులను సాధ్యమైనంత త్వరగా సాధించాలన్నారు. అడవుల్లో వన్య ప్రాణుల సంరక్షణ, వాటి కదలికలను గమనించేందుకు ఏర్పాటు- చేసిన కెమెరాలన్నింటిని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలని సీఎం ఆదేశించారు. అటవీ శాఖలో అధికారుల కొరతపైనా సీఎం ఆరా తీశారు. రాష్ట్రానికి తగిన సంఖ్యలో ఐఎఫ్ఎస్ అధికారుల కేటాయింపుపై కేంద్రంతో సంప్రదించాలని సీఎస్‌కు సూచించారు. అటవీ శాఖలో ప్రమోషన్లు... ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖలో ఉత్తమ పని తీరు కనబర్చుతున్న వారికి అవార్డులను ఇచ్చే ప్రక్రియను పునరుద్ధరించాలని సీఎం సూచించారు. సమీక్షలో రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, పీసీసీఎఫ్ డాక్టర్ సి.సువర్ణ, పీసీసీఎఫ్ (వైల్డ్ లైఫ్) ఎలుసింగ్ మేరు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# సీబీఐకి న్యాయవాద దంపతుల హత్య కేసు

**స్వాగతించిన మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్, ఆగస్ట్ 12:** న్యాయవాదులు గట్టు వామనరావు దంపతుల హత్యకేసును సీబీఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్ అబిడ్స్‌లోని ఓ కార్యక్రమానికి హాజరైన మంత్రి.. ఈ విషయంపై మాట్లాడారు. గత ప్రభుత్వం హయాంలో వామనరావు దంపతులను దారుణంగా హత్య చేస్తే విచారణ కూడా సరిగ్గా చేపట్టలేదని మంత్రి విమర్శించారు. దీంతో వామనరావు తండ్రి వెంకటరావు సుప్రీంకోర్టును ఆశ్రయించారని తెలిపారు. సుప్రీంకోర్టు తాజాగా ఈ కేసును సీబీఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. వారి హత్యలో గత ప్రభుత్వంలోని కొంతమంది పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉందని, దోషులు ఎంతటివారైనా చట్టం నుంచి తప్పించుకోలేరన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. న్యాయవాదుల రక్షణ కోసం, చట్టం తెచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# ఆధార్‌ను పౌరసత్వంగా గుర్తించలేం

**బీహార్ ఓటర్ల జాబితా సవరణ పిటిషన్లపై సుప్రీంకోర్టు**

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 12:** బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే సరైన వివరాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం సూచించింది. విచారణ క్రమంలో ఆర్జేడీ నేత మనోజ్ ఝా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఓ నియోజకవర్గంలో 12 మంది చనిపోయారని ఈసీ పేర్కొందని, కానీ వారు సజీవంగా ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. మరో సందర్భంలో.. బతికే ఉన్న వ్యక్తులను చనిపోయినట్లు ప్రకటించారని ఆరోపించారు. అయితే.. ఇటువంటి ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్లు, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్లు- ప్రకటించడం వంటి తప్పిదాలను సరిదిద్దవచ్చని.. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే.. వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి 'సుప్రీం' ధర్మాసనం సూచించింది. ఎస్ఐఆర్ పక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారు; గతంలో నమోదైన మరణాల సంఖ్య; ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య వంటి వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపింది. బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే. అంతకుముందు జులై 10న చేపట్టిన విచారణ సందర్భంగా.. బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది. అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ఆధార్ సేవలను కీలకమైన గుర్తింపు డాక్యుమెంట్‌గానే పరిగణనలోకి తీసుకుంటున్నామని, భారతదేశ పౌరసత్వానికి అది కచ్చితమైన రుజువు కాదని, సరైన వెరిఫికేషన్ తప్పనిసరని ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న వైఖరిని సుప్రీంకోర్టు సమర్థించింది. బిహార్ ప్రత్యేక సమగ్ర సవరణ కు ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఆధార్‌ను కంక్లూజివ్ ప్రూఫ్‌గా ఆమోదించలేమని ఎన్నికల కమిషన్ చెప్పడం సరైనదేనని జస్టిస్ సూర్య కాంత్ అన్నారు. ఓటర్ వెరిఫికేషన్ పక్రియను చేపట్టే అధికారం ఈసీఐకి ఉందా అనే ప్రాథమిక అంశాన్ని నిర్ణయించాల్సి ఉంటుందని జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. అలాంటి అధికారం లేనట్టయితే ఈ అంశం ఇక్కడితో ముగుస్తుందని, ఆ అధికారం ఈసీఐకి ఉన్నట్లయితే ఓటర్ వెరిఫికేషన్ పక్రియపై ఎలాంటి అభ్యంతరాలు ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది కపిల్ సిబాల్ తన వాదన వినిపిస్తూ, 1950 తర్వాత పుట్టిన ప్రతివ్యక్తి భారతదేశ పౌరుడేనని, అయితే ప్రస్తుతం జరుగుతున్న ఎక్సర్‌సైజ్‌లో విధానపరమైన తీవ్ర తప్పిదాలున్నాయని అన్నారు. ఉదాహరణగా ఒక చిన్న అసెంబ్లీ నియోజకవర్గంలో నివసిస్తున్న 12 మందిని చనిపోయినట్టు- పేర్కొన్నారని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించ లేదని అన్నారు. పోల్ ప్యానల్ సరైన విధానాన్ని అనుసరించకపోవడం వల్ల పెద్ద సంఖ్యలో ఓటర్ల తొలగింపు జరిగిందని, ముఖ్యంగా అవసరమైన దరఖాస్తులు సమర్పించలేక పోయిన వారిపై ఈ ప్రభావం ఉంటుందని అన్నారు. 2003 ఓటర్ల జాబితాలో పేరున్న వారిని కూడా కొత్తగా ఫామ్‌లు సమర్పించమనడం, అలా చేయని పక్షంలో రెసిడెన్స్‌లో ఎలాంటి మార్పు లేనప్పటికీ వారిని తొలగించడం జరుగుతుందన్నారు. ఈసీఐ ప్రకటించిన గణాంకాల ప్రకారం 7.24 కోట్ల మంది అవసరమైన ఫామ్స్ దాఖలు చేశారని, అయినా 65 లక్షల మంది ఓటర్ల పేర్లు సరైన వెరిఫికేషన్ లేకుండా తొలగించారని అన్నారు. పేర్ల తొలగింపును బలపరచే ఎలాంటి సర్వే నిర్వహించ లేదని అఫిడవిట్‌లో ఎన్నికల కమిషన్ అంగీకరించిందని ఆయన పేర్కొన్నారు. కాగా, ఇటువంటి పక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్టు-, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్టు- ప్రకటించడం వంటి తప్పుదాలని సరిదిద్ద వచ్చన్నారు. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని కోర్టుకు విన్నవించారు. ఈ క్రమంలోనే వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. ఇదిలా ఉండగా.. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ ఇప్పటికే పూర్తయ్యింది. ఈ నెల 1న ముసాయిదా జాబితాను ప్రచురించారు. ఎస్ఐఆర్ పక్రియ చేపట్టక ముందు రాష్ట్రంలో మొత్తం నమోదిత ఓటర్ల సంఖ్య 7.9 కోట్లుగా ఉండగా, ముసాయిదాలో అది 7.24 కోట్లకు తగ్గింది. సెప్టెంబర్ 30న తుది జాబితాను ప్రకటించనున్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి.

# ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్ కేసుల పరిష్కారం

- ఎనిమీ ప్రాపర్టీ ఆస్తులు గుర్తించి చర్యలు
- ఉన్నతాధికారులతో సమీక్షించిన కేంద్రమంత్రి బండి సంజయ్




**న్యూఢిల్లీ, ఆగస్ట్ 12:** నెలాఖరులోపు స్వాతంత్ర్య సమరయోధుల పింఛను కేసులను పరిష్కరిం చాలని అధికారులను కేంద్రమంత్రి బండి సంజయ్ ఆదేశించారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన.. దీనిపై తక్షణమే సర్వే చేయాలని ఆదేశించారు. దేశవ్యాప్తంగా 12,800 ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయని కేంద్రమంత్రికి అధికారులు తెలిపారు. 600కుపైగా ప్రాపర్టీస్ వేలందశలో ఉన్నాయని వివరించారు. వేలం వేసిన ఆస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.107 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. పెండింగ్ ఫైళ్లను వేగంగా క్లియర్ చేసిన అధికారులను కేంద్రమంత్రి అభినందించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కార్యాలయంలో పునరావాస విభాగంసీనియర్ అధికారులు, ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్ష అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్లు, శత్రు ఆస్తుల ఆర్థికీకరణ, శరణార్థుల పునరావాసలపై అధికారులు కేంద్ర మంత్రికి సమగ్ర నివేదిక అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ కేసులను ఈ నెలాఖరులోపు పరిష్కరించాలని బండి సంజయ్ అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా 12,800 ఎనిమీ ఆస్తులున్నాయని అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వివరించారు. 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయని తెలిపారు. ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించి, ఎనిమీ ఆస్తులపై తక్షణమే సర్వే చేయించాలని ఆయన అధికారులకు సూచించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఎనిమీ ప్రాపర్టీస్ సమస్యలను పరిష్కరించేందుకు సర్వేను వేగవంతం చేయాలని ఆయన చెప్పుకొచ్చారు.

# చందానగర్‌లో భారీ దోపిడీ

**ఖజానా జ్యువెలర్స్‌పై కాల్పులు**

**బంగారం, వెంటి, నగదు అపహరణ**

**రంగంలోకి దిగిన పోలీసులు.. గాలింపు ముమ్మరం**



**హైదరాబాద్, ఆగస్ట్ 12:** హైదరాబాద్ మహా నగరంలో ఓ జ్యువెలరీ షాపులో కాల్పులు జరిపిన దుండగులు భారీ దోపిడీకి ఒడిగట్టారు. చందానగర్‌లోని ఖజానా జ్యువెలర్స్ షాపులో కొంతమంది దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. ఒక్కసారిగా దుకాణం లోపలికి ప్రవేశించిన దొంగలు తుపాకులతో బెదిరింపులకు దిగారు. అక్కడున్న సిబ్బంది బెదిరించి పెద్దఎత్తున నగలు ఎత్తుకెళ్లారు. వారిని అడ్డుకునేందుకు సిబ్బంది ప్రయత్నించగా.. కాల్పులకు తెగపడ్డారు. షాపు డిప్యూటీ మేనేజర్ కాళ్లపై రెండు రౌండ్ల కాల్పులు జరిపారు దుండగులు. ఈ దాడిలో అతనికి తీవ్రగాయాలు అయ్యాయి. అనంతరం సీసీ కెమెరాలపైనా కాల్పులు జరిపారు. షాపు తెరిచిన 5 నిమిషాల్లోనే భారీ దోపిడీకి పాల్పడి అక్కడ్నుంచి కేటుగాళ్లు ఉడాయించారు. షాపు సిబ్బంది, స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అయితే, దోపిడీ అనంతరం దుండగులంతా జహీరాబాద్ వైపు పారిపోయినట్లు- గుర్తించారు. ఈ మేరకు జిల్లా సరిహద్దు పోలీసులను అలర్ట్ చేశారు. కాగా, నిందితులను పట్టుకునేందుకు 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సైబరాబాద్ సీపీ వెల్లడించారు. కెపిహెచ్‌బిలో దోపిడీకి పాల్పడిన ముఠానే ఖజానా జ్యువెలర్స్‌లోనూ కాల్పులు జరిపి దొంగతనం చేసినట్లు- తెలిపారు. 20 తులాల బంగారం, రూ.3లక్షలను ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు. కాగా, ఖజానా జ్యువెలర్స్‌లో భారీగానే గోల్డ్ చోరీ అయినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో ఎదురుతిరిగిన సిబ్బందిపై కాల్పులు జరిపారు. ఆరుగురు దుండగులు.. రెండు రౌండ్ల ఫైరింగ్ జరిపారు. తొలుత తుపాకీతో బెదిరించిన దుండగులు.. సిబ్బందిని లాకర్ కీ అడిగారు. వారు కీ ఇవ్వకపోవడంతో డిప్యూటీ- మేనేజర్‌పై కాల్పులు జరిపారు. లోపల బంగారు ఆభరణాలకు సంబంధించిన స్టాల్స్ విరగ్గొట్టి సిబ్బందిపై దాడులకు సైతం పాల్పడ్డారు. నగల దుకాణ సిబ్బంది భయంతో పోలీసులకు కాల్ చేశారు. ఈక్రమంలో అక్కడికి చేరుకున్న పోలీసులను చూసి దుండగులు పారిపోయారు. నిందితుల కోసం పది బృందాలను ఏర్పాటు-చేసి గాలిస్తున్నారు. ఉదయం 10.30 గంటలకు దొంగల ముఠా దుకాణంలో చొరబడిందని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు. బంగారు ఆభరణాలు ఉన్న కౌంటర్లను దుండగులు తెరవలేకపోయారని పేర్కొన్నారు. వెండి ఆభరణాలు ఉన్న కౌంటర్లు ధ్వంసం చేసి వెండి వస్తువులు ఎత్తుకెళ్లారని తెలిపారు. వెండి ఎంత ఎత్తుకెళ్లారనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదన్నారు. బుల్లెట్ గాయ-ŋమైన డిప్యూటీ- మేనేజర్ పరిస్థితి బాగానే ఉందని వివరించారు.

# తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

- ఉరుములు,మెరుపులతో వానలు
- ప్రజలు అసవరమైతే తప్ప బయటకు రావద్దు : వాతావరణ శాఖ



హైదరాబాద్, ఆగస్ట్ 12: తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్, అరెంజ్ అలర్టులు జారీ చేసింది. అయితే మరోసారి వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఈ మేరకు ప్రజలందరూ.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తుంది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని పేర్కొంది. వర్షం పడే సమయంలో చెట్ల కింద కూడా ఉండకూడదని హెచ్చరిస్తుంది. ప్రయాణాలు మానుకోవాలని, లేని పక్షంలో వాయిదా వేసుకోవాలని తెలుపుతుంది. భారీ వర్షాల కారణంగా రోడ్లు, బస్టాండ్, రైల్వే స్టేషన్లు జలమయం అవుతున్నాయి. కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందస్తు.. చర్యలు చేపడుతుంది. ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ.. అధికారులను ప్రజలతో సమన్వయం అయ్యేలా.. చూస్తుంది. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. జిల్లా ప్రజలు వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని తెలుపుతున్నారు. పొలాల దగ్గరకు వెళ్లాల్సిన రైతుల కూడా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజల దృష్ట్యా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ నెంబర్ 7981975495 కు ఫోన్ చేయాలని అధికారులు వెల్లడించారు. ఇకపోతే ఎగువన కురుస్తున్న వర్షాలతో నాగార్జున సాగర్ జలాశయానికి వరద ప్రవాహం పెరిగింది. దీంతో అధికారులు 16 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టుకు 1,77,173 క్యూసెక్కుల వరద వస్తోంది. స్పిల్‌వే ద్వారా 1,28,768 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రస్తుత నీటి మట్టం 589 అడుగులుగా ఉంది. ఇకపోతే వరంగల్, హనుమకొండ, కాజీపేటలో భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో హనుమకొండ బస్టాండ్, చౌరస్తా, ఇతర లోతట్టు- ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచింది. రహదారులు జలమయమయ్యాయి. ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. రోడ్డుపై భారీగా నీరు నిలవడంతో ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. వర్ధన్నపేటలోని ఆకేరువాగు పొంగిపొర్లుతోంది. సంగెం మండలం ఎల్గూరురంగంపేట పెద్దచెరువు, పర్వతగిరి మండలం ఏనుగల్లు ఊరచెరువు మత్తడి పోస్తోంది. ఎల్గూరు స్టేషన్ పరిధిలోని తిమ్మాపురం-ఎల్గూరు రంగంపేట గ్రామాల మధ్య రైల్వే అండర్ పాసు పూర్తిగా నీటితో నిండిపోయింది. దీంతో ఆ గ్రామాల మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామానికి రెండు వైపులా రహదారి దిగ్బంధం కావటంతో ఎల్గూరు రంగంపేట గ్రామం జల దిగ్బంధమైంది. వరదల కారణంగా వర్ధన్నపేట తహశీల్దార్ కార్యాలయం నీట మునిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గ్రామాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఆముదాల పల్లెలో గండివాగు పంట పొలాల మీదుగా ఉధృతంగా ప్రవహిస్తోంది. గోల్లబుద్ధారం గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ప్రాంగణం పూర్తిగా జలమయమై, విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గ్రామంలో ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. గద్దగుంట వాగు పొంగి, భూపాలపల్లి నుంచి రాంపూర్,గోల్లబుద్ధారం మీదుగా గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇదిలావుంటే గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో తెలంగాణలోని పలు ప్రాంతాలు తడిసి ముద్దావుతున్నాయి. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్, హనుమకొండ, మహబూబ్‌నగర్, జనగామ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక రాష్ట్రంలో బుధవారం అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, హనుమకొండ, జనగామ, వరంగల్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, సిద్ధిపేట, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. అందుకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.



# బండికి కేటీఆర్ లీగల్ నోటీసులు

**ఫోన్‌ట్యాపింగ్‌లో నిరాధారణ ఆరోపణలు చేశారంటూ ఫైర్**

**హైదరాబాద్, ఆగస్ట్ 12:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు మంగళవారం లీగల్ నోటీసులు పంపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, నిరాధారమైనవని, అవి తన ప్రతిష్టను దిగజార్చే ఉద్దేశంతో చేసినవని కేటీఆర్ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన బండి సంజయ్ నిర్వహించిన పత్రికా సమావేశంలో చేసిన ఆరోపణలపై కేటీఆర్ ఈ నోటీసులను పంపించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, దురుద్దేశ పూరితమైనవని కేటీఆర్ తరపు న్యాయవాదులు నోటీసులో తెలిపారు. బండి సంజయ్ తన హోదాను దుర్వినియోగం చేస్తూ, ప్రజల్లో తన ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేవలం రాజకీయంగా వార్తల్లో నిలిచేందుకు అడ్డగోలుగా ప్రాపగండ చేస్తున్న బండి సంజయ్ పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. బండి సంజయ్ ఆరోపణలతో తన ప్రతిష్టకు భంగం కలిగిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు-తో పాటు- ఆ తర్వాత మంత్రిగా తాను అనేక రంగాల్లో అద్భుతమైన సేవలు అందించానని చెప్పుకొచ్చారు. అయితే బండి సంజయ్ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలతో తన క్లయింట్ కేటీఆర్ పరువుకి భంగం కలుగుతుందని నోటీసులో న్యాయవాదులు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో బండి సంజయ్ చేసిన ఏ వ్యాఖ్యలకు కూడా ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని, ఒక పార్లమెంటు- సభ్యుడుగా, కేంద్ర మంత్రిగా బాధ్యత కలిగిన పదవుల్లో ఉండి మరొక శాసనసభ్యుడుపైన అసత్య పూరిత అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని లీగల్ నోటీ-సులో కేటీ-ఆర్ న్యాయవాదులు ప్రస్తావించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని, ఇవి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చేశారని నోటీ-సులో వెల్లడించారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ కేటీఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. కేటీఆర్ అతని కుటుంబ సభ్యులపై భవిష్యత్తులో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని నోటీ-సులో కోరారు. నోటీసులు అందిన ఏడు రోజుల్లోగా ఈ డిమాండ్లను పాటించని పక్షంలో, చట్టపరంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆరోపణలతో కలిగిన నష్టానికి బండి సంజయ్ బాధ్యత వహించాల్సి ఉంటుందని నోటీసులో కేటీఆర్ న్యాయవాదులు పేర్కొన్నారు.

# అన్నదమ్ములం సమర్థులమే

**ఖమ్మంకు లేని నిబంధన నల్లగొండకే ఎందుకో!**

**మంత్రి పదవిపై మరోమారు రాజగోపాల్ కస్సుబుస్సు**



**నల్గొండ, ఆగస్ట్ 12:** మంత్రి పదవి విషయంలో తనకుకావాలనే అన్యాయం చేయడంపై మరోమారు కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పార్టీనేతల తీరుపై విమర్శలు గుప్పించారు. కేబినెట్‌లో ఇద్దరు అన్నదమ్ములకు పదవులు ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్నవారు, పార్టీలో ఇద్దరు ఉన్నారని ముందు తెలియదా అని కూడా ప్రశ్నించారు. మంత్రి పదవి విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మునుగోడు మండలం ఎలగలగూడెంలో రాజ్‌గోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తన నియోజకరవ్గం మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే తనకు అన్యాయం జరిగినట్లేనని వ్యాఖ్యానించారు. తనకు అన్యాయం జరిగితే ఫర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని.. గత ప్రభుత్వానికి చెప్పానని.. ఈ ప్రభుత్వానికి కూడా చెబుతున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ తనకు మంత్రి పదవి ఇస్తానని మాట ఇచ్చింది, మంత్రి పదవి ఇచ్చినప్పుడు ఇవ్వండి కానీ.. అప్పటివరకు మాత్రం మునుగోడు అభివృద్ధికి సహకరించి ఒక్క రూపాయి కూడా ఆపొద్దని కోరారు. తనకు మంత్రి పదవి ఇస్తామన్నమాట ఆలస్య మైందని.. సమీకరణాలు కుదరటం లేదని ఇప్పుడు ఎందుకు అంటున్నారని ప్రశ్నించారు. తనను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకునే సమయంలో మంత్రి పదవి ఇస్తాననే తీసుకున్నారని గుర్తుచేశారు. అప్పుడు తాము ఇద్దరం అన్నదమ్ములం కాంగ్రెస్‌లోనే ఉన్నామని తెలియదా అని నిలదీశారు. తొమ్మిది మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్నారు కదా అని ప్రశ్నించారు. 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండటం తప్పా అని నిలదీశారు. ఇద్దరం అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమేనని, ఇద్దరం గట్టి వాళ్లమేనని.. ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటని ప్రశ్నల వర్షం కురిపించారు. మంత్రి పదవి ఇవ్వడానికి ఆలస్యమైనా సరే తాను ఓపిక పడుతానని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# అనిశెట్టి రజిత మృతికి కేసీఆర్ సంతాపం




**హైదరాబాద్,ఆగస్ట్ 12:** ప్రముఖ కవయిత్రి, అభ్యుదయ స్త్రీవాద రచయిత్రి, తెలంగాణ సాహితీవేత్త అనిశెట్టి రజిత మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొని, పీడిత వర్గాల పట్ల సామాజిక బాధ్యతతో కూడిన సాహిత్యాన్ని అందించిన వరంగల్ బిడ్డ అనిశెట్టి రజిత మరణం తెలంగాణకు తీరని లోటన్నారు. తెలంగాణ గొప్ప ప్రజాస్వామిక సాహితీవేత్తను కోల్పోయిందన్నారు. వారి అకాల మరణంతో శోకతప్తులైన బంధు మిత్రులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...



# మోడీతో పాక్‌కు తీవ్ర నష్టం

- భారత్‌పై యుద్ధం మినహా మరోదారి లేదు
- పాక్ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ప్రేలాపన




**లాహోర్,ఆగస్ట్12:** నరేంద్ర మోదీ సారథ్యంలోని భారత ప్రభుత్వ చర్యలు పాక్‌కు చాలా నష్టం కలిగించాయి. ఈ చర్యలకు మనమంతా ఐకమత్యంగా ఎదురొడ్డి నిలవాలని పాకిస్థాన్‌కు చెందిన మాజీమంత్రి బిలావల్ భుట్టో అన్నారు. అధికారంలో లేకపోవడంతో ఖాళీగా ఉన్న ఆయన తన పార్టీని అధికారంలోకి తీసుకునిరావాలంటే భారత్ వ్యతిరేక వైఖరితో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నట్లుగా ఉంది. గతంలో మోడీపైనా విపరీత వ్యాఖ్యలు చేసిన భిలావల్ తాజాగా సింధు జలాల ఒప్పందం నిలుపుదల ఇలాగే కొనసాగితే భారత్‌పై యుద్ధం మినహా పాక్‌కు మరో ప్రత్యామ్నాయం ఉండకపోవచ్చని వార్నింగ్ ఇచ్చారు. పాక్ ప్రజలు యుద్ధానికి సమర్థులంటూ రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. 'మేము యుద్ధం ప్రారంభించ లేదు. కానీ, ఆపరేషన్ సిందూర్ లాంటి దాడులు మళ్లీ చేస్తే పాక్‌లోని అన్ని ప్రావిన్స్‌ల (రాష్ట్రాలు) ప్రజలు మీతో (భారత్) పోరాడేందుకు సిద్ధమే. ఈ యుద్ధంలో భారత్‌కు ఓటమి తప్పదు' అని అన్నారు. పహల్గాం ఉగ్ర దాడి తరువాత భారత్ పాక్‌పై ఆపరేషన్ సిందూర్‌ను ప్రయోగించిన విషయం తెలిసిందే. పాక్‌కు గట్టి బుద్ధి చెప్పేందుకు సింధు నదీ జలాల ఒప్పందం అమలును కూడా నిలిపివేసింది. దీంతో, పాక్‌లో నదీ జలాల కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో తప్పును సరిదిద్దుకోవాల్సిన పాక్ నేతలు తమ దేశ ప్రజల్లో భారత్‌పై అకారణ ద్వేషం రగిలించి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే పాక్ ఆర్మీ చీఫ్ మునీర్.. అణుబాంబు ప్రయోగిస్తామంటూ ఉన్మాదంతో ఊగిపోయారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు- సగం ప్రపంచం అంతమైపోతుందని హెచ్చరించారు. సింధు జలాలను అడ్డుకునేందుకు భారత్ చేపట్టే నిర్మాణాలను కూడా కూల్చేస్తామని అన్నారు. నిర్మాణాలు పూర్తయ్యే వరకూ వేచి చూసి ఆపై ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. సింధు జలాలు భారతీయ కుటుంబ ఆస్తి కాదని కామెంట్ చేశారు. ఈ నదీ జలాల ఒప్పందం నిలుపుదలతో 250 మిలియన్‌ల మంది పాకిస్థానీలకు ఆహార కొరత ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. మునీర్ వ్యాఖ్యలకు భారత్ గట్టిగా బదులిచ్చింది. ఈ బాధ్యతారహిత వ్యాఖ్యలను ప్రపంచం అర్థం చేసుకుందని కామెంట్ చేసింది. పాక్‌లో అణ్వాయుధాలకు భద్రత లేదని, అక్కడి మిలిటరీ టెర్రరిస్టులతో కుమ్మక్కయ్యిందని ఈ వ్యాఖ్యలు మరోసారి స్పష్టం చేశాయని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. తాజాగా బిలావల్ భుట్టో వ్యాఖ్యలుకూడా ప్రజలను రెచ్చగొట్టేందుకే అని అర్థం చేసుకోవచ్చు.

## సంపాదకీయం



# పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ ఓ గుంటనక్క!

పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ మరోమారు ప్రేలారు. మొన్నటి ఆపరేషన్ సింధూర్‌తో బుద్ధి రానట్టుగా ఉంది. భారత్ చేసిన తప్పు ఏంటంటే పక్కలో బల్లెంలా ఉన్న పాక్‌ను నమ్మడమే. కాల్పుల విరమణను నోటిమాటగా నమ్మి విరమించుకోవడం తప్పు. ఇకపోతే భారతదేశ విభజనతో పాకిస్థాన్ ఏర్పడిందన్న కనీస జ్ఞానం లేని పాలకులు ఇప్పుడు భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. అమెరికా దగ్గరకు తీసే కొద్దీ పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ రేచ్చిపోయి మాట్లాడుతున్నారు. అమెరికాను ఉగ్రవాదులు వెంటాడి ట్విన్ టవర్స్‌ను కూల్చి విషయం మర్చి పోయిన ట్రంప్ భారత్‌ను వ్యతిరేకించే క్రమంలో పాక్‌ను మళ్లీ చేరదీస్తున్నాడు. పాక్ పన్నాగాలు తెలిసీ మనం మొన్నటి ఆపరేషన్ సిందూర్ సమయంలో అనవసరంగా తొందర పడ్డామా అన్నది ఆలోచించాలి. మునీర్ లాంటి గుంటనక్కలను ఇంకా నమ్మకుండా జాగ్రత్త పడాలి. ఇకపోతే స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోబోతున్న తరుణంలో భారత చరిత్ర గురించి ప్రజలు తెలుసుకోవాలి. బ్రిటిష్ వారు పోతూపోతూ దేశాన్ని మతప్రాతిపదకన విభజించే చిచ్చు పెట్టారు. ఇందుకు గాంధీ, నెహ్రూ,జిన్నాల పాత్రను కాదనలేం. ఒక్కటిగా ఉన్న భారతావనిని ముక్కలు చేద్దామ్న ప్రతిపాదనను ఆనాడు గాంధీ,నెహ్రూలు పట్టించుకోలేకపోయారు. బ్రిటిష్ వారు పాలించడం వల్ల కలిగిన నష్టం కంటే విభజించడం వల్ల కలిగిన నష్టం పూడ్చుకోలేకుండా పోయింది. పాక్ ఇప్పుడు పక్కలో బల్లెంలా ఉగ్రవాదంతో భారత్‌తో చెలగాటమాడుతోంది. విభజనను ఆపడానికి నాటి నాయకులకు శక్తి లేకుండా ..స్వాతంత్ర్యంతో ముడిపెట్టి చేతులు కట్టేశారు. ఓ రకంగా ఈ నష్టం భూమ్యా కాశాలు ఉన్నంత వరకు తీరవనే చెప్పాలి. మతతత్వం సమాజాన్ని కార్చిచ్చులా భస్మీపటలం చేస్తుందని ఆనాటి విభజన రుజువు చేసింది. నేటికీ అది రావణకాష్టంలా రగులూతనే ఉంది. అందుకు ఇటీవలి పహల్గమ్ వరకు ఎన్నో రక్తపాతాలను చూఊశాం. విద్వేషం, విధ్వంసాలతో కూడా విభజన సాగింది. భరత మాత నుదిటిపై నేటికీ ఆ రక్తపు చారికలు ఇంకా వరదలా కొనసాగుతూనే ఉన్నాయి. అలాంటి మహా భయంకరమైన విధ్వంసం, విషాదం మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు చోటు చేసుకొంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంబరం కంటే దేశ విభజన కారణంగా జరిగిన రక్తతర్పణమే భయంకర విషాదంగా మారింది. స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకోబోతున్న వేళ దేశం మరోమారు నాటి విభజన రక్తపాతాన్ని గుర్తు చేసుకోవాలి. మతతత్వం మనుషులను ఎంత భయంకరంగా విభజిస్తుందో అన్నది మరువలేని గాయంగా మిగిలింది. ఈ దేశంలో ఇతర మతాలను అణచివేసి హిందూరాజ్యం స్థాపించాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని జిన్నా రెచ్చగొట్టుడు ప్రసంగాలు మొదలెట్టాడు. గాంధీ మీద తీవ్ర విమర్శలు చేశాడు. దీంతో సొంత గడ్డ మీద హిందువులంతా బానిసలయ్యారు. విభజిత పాక్ భూభాగం నుంచి గుట్టలుగా శవాలు ఢిల్లీకి వచ్చాయి. అక్కడి హిందువులను ఊచకోత కోశారు. ఊచకోతలు తప్పించుకుని మిగిలిపోయిన వారు పాక్‌లో బలవంతంగా ముస్లింలుగా మారాల్సి వచ్చింది. ఇది మన స్వాతంత్ర్య చరిత్రలో మిగిలిన విషాదం. భారత జతీయోద్యమంలో లక్షలాది హిందూ ముస్లిం ప్రజలు భుజం భుజం కలుపుకొని కదన రంగంలో పోరాడితే.. జిన్నా విద్వేషాగ్నిని రగిలించే ప్రయత్నాలకు బ్రిటిషర్లు ఆజ్యం పోశారు. మతాలకతీతంగా అనేకమంది నాయకులు స్వరాజ్యం కోసం పోరాడుతుండగానే ముస్లిం లీగ్ చాపకింద నీరులాగ మతతత్వాన్ని విస్తరింపచేసింది. 1947 నాటికి అది పతాక స్థాయికి చేరింది. మరోపక్క కాంగ్రెస్‌లో అధికారం కోసం జరిగిన ముఠా తగాదాలు కూడా దీనిని చిన్నదిగా చేశాయి. తూర్పు బెంగాల్లో మైనార్టీలుగా ఉన్న హిందువుల మీద దాడులు జరిగాయి. ఒకదానికి ఒకటి ప్రతీకారంగా మతతత్వవాదులు ప్రజలను రెచ్చ గొట్టారు. హిందూ - ముస్లిం విబేధాలు దారుణ మారణ కాండకు దారి తీసినా పెద్దా పట్టించుకోలేదు. ఇండియా వైస్రాయి మౌంట్ బాటన్ ... ఏప్రిల్‌లో రాజకీయ పక్షాలతో చర్చలు జరిపాడు. తరువాత 1947 ఆగస్టు 14 అర్ధరాత్రి దేశ విభజన, స్వాతంత్ర్య ప్రకటన చేశాడు. ముస్లింలీగ్ ప్రేరేపించిన మతతత్వం విజృంభించి, దేశం రెండుగా విడిపోయింది. ఇలా స్వాతంత్ర్య ఉత్సాహం ఉవ్వెత్తున లేవాల్సిన 1947 ఆగస్టు 15.. మతకలహాల నీడతో అంధకారమై పోయింది. మత ప్రతిపాదికన ప్రజలు తమ తమ ఇళ్లను, ఆస్తులను వదిలి వెళ్లిపోవాల్సి వచ్చింది. అదే సందర్భంలో పిచ్చెక్కిన మతోన్మాదం దాడులకు, దౌర్జన్యాలకు బరి తెగించింది. హత్యలూ, అత్యాచారాలూ, అత్యంత అమానవీయ సంఘటన లూ చోటు చేసుకు న్నాయి. రైళ్లు రక్తసిక్త మృతదేహాలతో, అగమ్యగోచర విషాద వదనాలతో ప్రయాణించాయి. వేలాది మంది ప్రజలు తమ ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా తమదైన నేలను వదిలి, తమది కాని గడ్డ మీదికి కేవలం మతం ప్రతిపాదికన కాందిశీకులుగా తరలిపోవాల్సి వచ్చింది. మధ్యలోనే ఎంతో మంది తమ కుటుంబ సభ్యులను కోల్పోయారు. మహిళలను ఎవరెవరో బలవంతంగా లాక్కెళ్లిపోయి, అత్యాచారాలకు పాల్పడ్డారు. వేలాదిమంది బాలబాలికలు తమ తల్లిదండ్రుల నుంచి తప్పిపోయి, అనాథలై పోయారు. ప్రజలకు అవసరమూ, ఆమోదమూ లేని దేశ విభజన సృష్టించిన ఇలాంటి విషాద, విచారకర దృశ్యాలెన్నో ఇప్పటికీ కళ్లముందు కదలాడుతున్నాయి. ఇవన్నీ తెలుసుకోవాలి. దాదాపు 2 శతాబ్దాలు ఏండ్లు భారత్‌ను ఏలిన ఆంగ్లేయులు వెళ్లిపోతూ భారత ఉపఖండంలో పెట్టిన విభజన చిచ్చు నేటికీ దాయాది దేశాల మధ్య రగులుతూనే ఉన్నది. దేశ విభజనతో సుమారు 1.5 కోట్ల మంది పౌరులు నిరాశ్రయులయ్యారు. దాదాపు పది లక్షల మందిని బలితీసుకున్న విభజన గీత నేటికీ రక్తమోడుతూనే ఉన్నది. భారతదేశం నుంచి 60 లక్షల మంది పాకిస్థాన్‌కు తరలిపోతే.. పాకిస్థాన్ నుంచి 40 లక్షల మందికి పైగా భారతదేశానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణల్లో రెండు లక్షల నుంచి 20 లక్షల మంది వరకు మరణించారని చరిత్ర చెబుతోంది. చట్టాన్ని అమలు చేసే వారు లేక మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరిగాయి. విభజిత పాక్, బంగ్లాలో ఇంకా ఛాందసవాద మతోన్మాదుల విజృంభణ కారణంగా అక్కడి మైనార్టీ హిందువులు విధిలేక మతం మారడమో, హత్యలకు గురికావడమో జరుగు తూనే ఉంది. చరిత్ర తెలియని మునీర్ లాంటి మూర్ఖులు భారత్ గురించి ప్రేలుతుంటే చూస్తూ ఊరుకోవడం సరికాదు. సరైన సమయంలో గట్టిగా బుద్ధి చెప్పాల్సిందే.

# కుక్కలను పూర్తిగా నిర్మూలించడం సరికాదు

**వాటికి షెల్టర్లు ఏర్పాటుచేసి, స్టెరిలైజేషన్ చేయాలి**

**రాహుల్ గాంధీ అభిప్రాయం**

**సుప్రీం ఆదేశాలు పునః పరిశీలించాలన్న అడవి శేష్**





**న్యూఢిల్లీ, ఆగస్ట్ 12:** దిల్లీ, ఎన్సీఆర్‌లలో వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భిన్నంగా స్పందించారు. రోజురోజుకు మనం సైన్స్, మానవత్వం లేని ప్రాచీన యుగంలోకి వెళ్లిపోతున్నట్లుగా ఉందన్నారు. మూగజీవాలైన కుక్కలు సమాజంలో పెద్ద సమస్య కాదని.. వాటిని పూర్తిగా నిర్మూలించడం సరైన చర్య కాదని అన్నారు. కుక్కల నుంచి ప్రజలకు భద్రత కల్పించాలనుకుంటే వాటికి స్థానికంగా షెల్టర్ల ఏర్పాటు, స్టెరిలైజేషన్, టీకాలు వేయడం వంటి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వీధి కుక్కల అంశంలో 'సుప్రీం' ఇచ్చిన ఆదేశాలను పునఃపరిశీలించాలని అభ్యర్థిస్తూ సినీ నటుడు అడివి శేష్ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌కు లేఖ రాశారు. ఈ విషయంలో దిల్లీ సీఎం రేఖా గుప్తాకు కూడా లేఖ రాసినట్లు- ఆయన వెల్లడించారు. తీర్పుపై ఇప్పటికే పలు జంతు హక్కుల సంస్థలు ఆక్షేపణ తెలిపాయి. కేంద్ర మాజీమంత్రి, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ సైతం ఈ విషయాన్ని లేవనెత్తారు. ఈ తీర్పు ఆచరణ సాధ్యం కాదన్నారు. దిల్లీలో 3 లక్షల వీధి కుక్కలున్నాయి. వీటికోసం 3 వేల షెల్టర్లు కావాలి. వీటి ఏర్పాటుకు రూ. 15 వేల కోట్లు ఖర్చు చేసే పరిస్థితిలో దిల్లీ ప్రభుత్వం ఉందా? అని ప్రశ్నించారు. దిల్లీ వీధుల్లో కుక్కల బెడద, కుక్కకాటు, రేబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. కుక్కలను దూరంగా ఉన్న షెల్టర్లకు తరలించాలని సోమవారం సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని, తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఆదేశాలు జారీ చేశామని ధర్మాసనం పేర్కొంది. వీలైనంత త్వరగా దిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి కుక్కలను దూర ప్రాంతాలకు తరలించాలని అధికారులను అదేశించింది.

# జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు

**అభిశంవసన తీర్మానం స్వీకరించిన స్పీకర్**

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 12:** ఇంట్లో నోట్ల కట్టలు లభించిన ఘటనలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు తిరిగింది. ఆయన అభిశంసన కోసం లోక్‌సభ సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్పీకర్ ఓం బిర్లా స్వీకరించారు. ఈ ఉదంతంపై విచారణ కోసం ముగ్గురు సభ్యులతో కూడిన ఓ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ ప్యానెల్‌లో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు జస్టిస్ ఎమ్ఎమ్ శ్రీవాత్సవ, సీనియర్ న్యాయవాది బీవీ ఆచార్యులు సభ్యులుగా ఉన్నారు. అభిశంసన తీర్మానంపై ప్రతిపక్ష, పాలక పక్షానికి చెందిన 146 మంది సంతకం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ అభిశంసన పక్రియ ప్రారంభం కావాల్సిందేనని అన్నారు. అవినీతికి పార్లమెంటు పూర్తిగా వ్యతిరేకమని చెప్పారు. ప్రజలకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని అన్నారు. ఇక స్పీకర్ ఏర్పాటు- చేసిన కమిటీ ఈ ఉదంతానికి సంబంధించిన సాక్షులు ప్రశ్నించి, ఆధారాలను పరిశీలిస్తుంది. విచారణ అనంతరం, తుది నివేదికను స్పీకర్‌కు సమర్పిస్తుంది. అనంతరం నివేదికను సభ ముందు ఉంచుతారు. ఈ ఉదంతంలో న్యాయమూర్తి దోషిగా తేలిన పక్షంలో ఆయన అభిశంసన తీర్మానంపై ఓటింగ్ జరుగుతుంది. రాజ్యసభలో కూడా ఇదే పక్రియను అమలు చేస్తారు. ఉభయ సభలు ఆమోదించిన తీర్మానానికి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిస్తారు. దిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి ఆవరణలో కాలిపోయిన నోట్ల కట్టలు దొరికాయి. మంటలను ఆర్పేందుకు వచ్చిన సిబ్బంది వాటిని గుర్తించారు. ఈ ఘటనపై అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా.. అంతర్గత విచారణ కోసం ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులతో ఒక కమిటీ-ని వేశారు. ఆ కమిటీ నోట్ల కట్టలు దొరికింది వాస్తవమేనని తేల్చింది. ఆ నివేదికను జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. అక్కడ ఆయనకు చుక్కెదురైంది.






# 2.17 లక్షల ఫేక్ కరెన్సీ స్వాధీనం

**ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి**

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 12:** గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 2.17 లక్షల ఫేక్ కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నామని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు వేదికగా తాజాగా వెల్లడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ సారి వీటి సంఖ్య కొద్దిగా తగ్గిందని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారు. మంత్రి ప్రకటన ప్రకారం, 1,17,722 నకిలీ రూ.500 నోట్లు-, 51,069 నకిలీ100 నోట్లు-, 32,660 ఫేక్ 200 నోట్లను కేంద్రం స్వాధీనం చేసుకుంది. ఇతర డినామినేషన్‌ల ఫేక్ కరెన్సీ నోట్లు- కూడా లభించాయి. ఈ మేరకు మంత్రి లోక్ సభలో లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. ప్రభుత్వం, ఆర్‌బీఐతో కలిసి, నోట్ల భద్రతా ఫీచర్లను తరచుగా సమీక్షిస్తుంటుందని కేంద్ర మంత్రి పంకజ్ పేర్కొన్నారు. అవసరమైన సందర్భాల్లో నోట్లకు కొత్త భద్రతా ఫీచర్లు జోడిస్తామని తెలిపారు. ఆర్‌బీఐ యాక్ట్ సెక్షన్ 25 ప్రకారం ఈ చర్యలు తీసుకుంటామని వివరించారు. నకిలీ నోట్లకు అడ్డుకట్ట వేసేందుకు ఇది నిరంతరంగా జరిగే పక్రియ అని కూడా వెల్లడించారు. ఇక లోక్ సభ సభ్యులు అడిగిన మరో ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ దేశంలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల స్థిర ఆస్తులు గత మూడు సంవత్సరాలుగా పెరుగుతున్నాయని అన్నారు. ఫిక్సడ్ అసెట్స్ పెరిగాయని తెలిపారు. ఇక బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు 2021-22 ఆర్థిక సంవత్సరంలో 401 ప్రాజెక్టులను ఆమోదించగా, 2023-24 నాటికి ఈ సంఖ్య 944కి పెరిగిందని మంత్రి అన్నారు. మొత్తం ప్రాజెక్ట్‌ల వ్యయం ...1.4 లక్షల కోట్ల నుండి ...3.9 లక్షల కోట్లకు పెరిగిందని తెలిపారు. ప్రైవేట్ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కేంద్రం పలు చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా మూలధన వ్యయం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక రంగ సంస్కరణలు, వ్యాపార నిర్వహణ సులభతరం చేయడంపై దృష్టి సారించామని పేర్కొన్నారు.





# ఫ్లోర్ క్లీనర్స్‌తో జాగ్రత్త..

## మహిళలు, పిల్లలకు పొంచివున్న దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల ముప్పు!



వర్షాకాలం వచ్చిందంటే చాలు.. కొంతమంది శుభ్రత పేరుతో పదే పదే హ్యాండ్‌వాష్ లిక్విడ్‌తో చేతులు కడుక్కుంటూ ఉంటారు. ఇంట్లో దుర్వాసనను పోగొట్టేందుకు ఎయిర్ ఫ్రెషనర్‌లు వాడుతూ ఉంటారు. అంతేకాదు, ఫ్లోర్ కీనర్స్‌తో ఇల్లు తెగ శుభ్రం చేస్తుంటారు. ఇలా శుభ్రత పేరుతో వాడే క్లీనర్స్ ఇంటినీ, ఒంటినీ కాలుష్య కాసారంగా మారుస్తాయంటున్నారు నిపుణులు. ఈ క్లీనర్స్ తరచుగా వాడటం వల్ల ముఖ్యంగా మహిళలు, పిల్లల్లో దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

ఘాటైన వాసనతో కూడిన రసాయనాలతో తయారు చేసే క్లీనర్స్ వాడకం వల్ల ఇంట్లో ఎక్కువ సమయం గడిపే మహిళలే ఎక్కువ అనారోగ్యం పాలవుతున్నారని తాజా పరిశోధనలో తేలింది. వీరిలో ముఖ్యంగా గుండె, గర్భధారణ సమస్యలు, శ్వాసకోశ ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెల్లడైంది. అంతేకాదు ఈ క్లీనర్స్ వాడకం వల్ల కొన్ని రకాల క్యాన్సర్ల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు పరిశోధకులు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సర్వే ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఏటా 40 లక్షల మంది మహిళలు, చిన్నారులు ఇండోర్ కాలుష్యం బారిన పడుతున్నారు. ఫ్లోర్ క్లీనర్లు, గ్యాస్ స్టవ్, ఫర్నిచర్, షాంపూలు, క్రీములు, డ్రయ్యర్లు, ఏసీ, ఫ్రిజ్, పెయింట్లు, దుప్పట్లు, కార్పెట్లు, కర్టెన్లు, పెంపుడు జంతువులు, వంటగదిలో వెలువడే వాయువులు, వాడుకునే ఉపకరణాలు, తేమ, ఆఖరికి కొన్ని రకాల మొక్కలు అన్నీ కాలుష్యాన్ని విడుదల చేసేవే! వీటి వల్ల వాయు కాలుష్య కారకాలైన టోలీన్, జైలీన్, బెంజీన్ లాంటివి ఆరుబయట కన్నా ఇంట్లోనే రెండు నుంచి ఐదు రెట్లు ఎక్కువగా విడుదల అవుతున్నాయని పలు పరిశోధనల్లో తేలింది. అమెరికాకు చెందిన ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ ఏజెన్సీతో పాటు 'హైదరాబాద్ ఎమిషన్స్','ఐఐటీ రూర్కీ', మహారాష్ట్రలోని 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటీరియాలజీ'లు చేసిన సంయుక్త అధ్యయనంలోనూ ఇదే స్పష్టమైంది.

**సహజ పరిమళాలు..**

దుమ్ము వస్తుందనో, భద్రత కోసమనో, ఎండ పడుతుందనో కొందరు ఎప్పుడూ ఇంటి తలుపులు, కిటికీలూ మూసే ఉంచుతుంటారు. దాంతో గోడలూ, బాత్‌రూముల్లో తేమ చేరి హానికారక సూక్ష్మజీవులకు ఆవాసాలుగా మారతాయి. వీటివల్ల అలర్జీ సమస్యలు వస్తాయి. చెడు వాసనను తరిమికొట్టడానికి కృత్రిమ పరిమళ ద్రవ్యాలు కాకుండా సహజంగా పూలు, నూనెలతో సుగంధాలు వెదజల్లేలా చేయాలని సూచిస్తున్నారు. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా తలుపులు, కిటికీలు తెరిచి ఉంచాలి. చల్లదనం కోసం ఏసీలు వాడకుండా సహజంగా ఇంటిని చల్లబరిచే మొక్కలు, షేడ్ నెట్‌లు ఉపయోగించాలి. ఇంట్లోనే సహజంగా గాలిని శుద్ధి చేసేందుకు నాసా ధ్రువీకరించిన ఇంగ్లిష్ ఐవీ, మనీప్లాంట్, ఫిలడెండ్రాన్, ఆంథూరియం, పీస్ లిల్లీ వంటి వాటిని పెంచుకోవడం మంచిది.

**ఇంట్లోనే క్లీనర్ తయారీ..**

ఇంటి శుభ్రత కోసం వాడే బాత్రూమ్ క్లీనర్లు, డిటర్జెంట్లు అన్నింట్లోనూ రసాయనాలు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి దీర్ఘకాలంలో మూత్రపిండాలు, కాలేయం, నాడీ వ్యవస్థలపైనా ప్రభావాన్ని చూపుతాయి. వీటికి బదులుగా మరిగించి వడకట్టిన కుంకుడుకాయ రసంలో కాస్త వెనిగర్, బేకింగ్ సోడా కలిపి డిష్ వాషర్‌గా వాడుకోవచ్చు. ఈ మిశ్రమానికి లెమన్, లావెండర్ లాంటి ఎసెన్షియల్ ఆయిల్స్ రెండు చుక్కలు, కాస్త రాళ్ల ఉప్పుని చేర్చి ఫ్లోర్ క్లీనర్, డిటర్జెంట్‌గా ఉపయోగించవచ్చు.

ఇంటిలో తిరిగే చీమలు, బొద్దింకలు, చిన్న చిన్న పురుగులు సహజంగానే కాలుష్య వాహకాలు. ఇక దోమల వల్ల రకరకాల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఈ కీటకాలను అరికట్టడానికి వాడే రెపల్లెంట్‌లూ శ్వాసకోశ సమస్యలకు దారితీస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బొద్దింకల్ని అరికట్టేందుకు బయోక్లీనర్‌గా పనిచేసే వెనిగర్‌ని వాడటం మంచిదని సూచిస్తున్నారు. దోమలను అరికట్టడానికి నీటిలో సిట్రనెల్లా, యూకలిప్టస్, లెమన్ గ్రాస్ ఆయిల్స్ కలిపి కిటికీల దగ్గర, ఇల్లంతా స్ప్రే చేయడం వల్ల ఫలితం ఉంటుంది. ఇంట్లో నీరు, ఆహార వ్యర్థ పదార్థాలు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

# దగ్గు బాధితులూ.. జర భద్రం



ఆరోగ్యం విషయంలో అందరూ జాగ్రత్తగా ఉండాల్సిందే. అయితే కొన్నిరకాల అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లు వానల వేళ మరింత జాగ్రత్తగా ఉండటం అవసరం. ముఖ్యంగా దగ్గు, ఆస్తమా, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీఓపీడీ) సమస్యలతో బాధపడుతున్నవాళ్లు ఆహారం విషయంలో చేయాల్సిన, చేయకూడని పనులు కొన్ని ఉంటాయి.

శ్వాసకోశ సమస్యలు ఉన్నవాళ్లు యాంటి ఇన్‌ఫ్లమేటరీ ఆహార పదార్థాలు తీసుకోవాలి. ప్రతిరోజూ ఆహారంలో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ముఖ్యంగా ఈ వర్షాకాలంలో తీసుకునే ఆహారం అతి వేడిగా లేదా మరీ చల్లగా ఉండొద్దని నిపుణులు సూచిస్తున్నారు. ఉదాహరణకు చల్లటి ఐస్ క్రీమ్, యోగర్ట్ లాంటివి తీసుకుంటే గొంతులోని పొరలు దెబ్బతిని దగ్గు సమస్య పెరుగుతుంది. అలాగే వేడివేడి సూప్స్, పానీయాలు తాగినా గొంతులో చికాకు, నొప్పి అధికమవుతాయి.

ఆస్తమా, సీఓపీడీతో బాధపడేవాళ్లు మంచి ఫ్యాట్స్ ఉండే అవిసె గింజలు, వాల్ నట్స్, సాల్మన్ చేపలు, ఫిష్ ఆయిల్ తీసుకోవాలి. మంచి కొవ్వులు ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తాయి. అలాగే ఇవి శరీరంలోని ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ప్రస్తుతం ఫ్రిజ్ వాడకం పెరగడం వల్ల చాలారకాల ఆహార పదార్థాలను అందులో పెట్టేస్తున్నారు. దాంతో వెంటనే వాటిలోంచి తీసి చల్లగా ఉన్నప్పుడే తింటున్నారు. అలాకాకుండా వాటిని కొద్దిసేపు బయటపెట్టి చల్లదనం తగ్గాక తీసుకున్నా మంచిదని చెబుతున్నారు న్యూట్రిషనిస్ట్‌లు. అలాగే వేడివేడిగా ఉన్నవి తిన్నా, తాగినా దగ్గు పెరగడంతో పాటు రోగనిరోధక శక్తి కూడా తగ్గుతుందట. అందువల్ల ఈ వర్షాకాలంలో శ్వాసకోశ సమస్యలు ఉన్నవాళ్లు అందరికంటే ఎక్కువ జాగ్రత్తగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచిస్తున్నారు.

# బీపీ ఔషధాలు పని చేయట్లేదా.. కారణాలు ఇవే..

బీపీ మందులు పనిచేయకపోవడానికి కొన్ని ముఖ్యమైన కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. గుండె, మెదడు, కిడ్నీ ఆరోగ్యానికి బీపీ నియంత్రణలో ఉండటం అత్యంత అవసరం. అయితే, మందులు తీసుకుంటున్నప్పటికీ కొందరికి రక్తపోటు కంట్రోల్‌లో ఉండదు. ఈ పరిస్థితికి కొన్ని జీవనశైలి అలవాట్లు, ఇతర అంతర్గత ఆరోగ్య సమస్యలు ప్రధాన కారణం. మరి ఇవేంటో ఈ కథనంలో విపులంగా తెలుసుకుందాం.

**ఉప్పు అధికంగా తీసుకోవడం**

సాధారణంగా మనం తినే ప్యాకేజ్డ్ ఫుడ్స్, క్యాన్స్‌లో వచ్చే ఇతర ఫుడ్స్, రెస్టారెంట్ భోజనాలు, స్నాక్స్‌లో ఉప్పు ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇవి తినే వాళ్ల శరీరంలోకి రోజుకు 5 గ్రాములకంటే ఎక్కువ ఉప్పు చేరుతుంటుంది. దీంతో, మందుల ప్రభావం తగ్గిపోతుంది. ఈ పరిస్థితిని తప్పించుకునేందుకు ఫుడ్ ప్యాకెట్స్‌పై ఉన్న లేబుల్స్ చదవాలి. ఉప్పు తక్కువగా ఉన్న ఫుడ్స్‌నే ఎంచుకోవాలి. పొటాషియం అధికంగా ఉన్న పండ్లు, కూరగాయలు తీసుకోవాలి.




**అధిక కెఫీన్ వినియోగం**

రోజుకు ఒకటి రెండు కాఫీలు, టీలు తాగితే పర్లేదు కానీ ఈ పరిమితి దాటితే మాత్రం రక్తపోటు కచ్చితంగా పెరుగుతుంది. కెఫీన్ ప్రభావం ఎక్కువగా ఉండే వారికి ఇది మరింత ప్రమాదకరం. కాబట్టి, మధ్యాహ్న సమయాల్లో టీ, చాయ్‌కు బదులు హెర్బల్ టీలు వాడటం మంచిది.

**అంతర్గత ఆరోగ్య సమస్యలు**

స్లీప్ యాప్నియా, థైరాయిడ్, కిడ్నీ, ఎడ్రనల్ గ్రంథి సమస్యలు.. బీపీ మందుల ప్రభావాన్ని తగ్గిస్తాయి. కాబట్టి ఈ సమస్యలు ఉన్నదీ లేనిదీ తప్పనిసరిగా చెక్ చేసుకోవాలి. ఆ తరువాత రోగి పరిస్థితిని బట్టి చికిత్స ప్రారంభిస్తే బీపీ సులువుగా నియంత్రణలోకి వస్తుంది. ఒకేసారి అన్ని మందులు తీసుకోవడం వల్ల శరీరం అసమతౌల్యానికి లోనవుతుంది. కాబట్టి, పలు మందులు వాడే వారు వైద్యుల సలహా మేరకు వాటిని ఉదయం, సాయంత్రం వేళల్లో విడివిడిగా తీసుకోవడం మంచిది. ఇక ప్రతిరోజూ ఒకే సమయానికి మందుల తీసుకోకపోయినా వాటి ప్రభావం తగ్గుతుంది.

**డోసేజ్లో మార్పు అవసరం**

వయస్సు, బరువు, జీవనశైలి మార్పుల వల్ల కాలం గడిచే కొద్దీ ఔషధ డోసేజ్ పెంచాల్సి రావొచ్చు. రోగి పరిస్థితిని అంచనా వేశాక వైద్యులు ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటారు. కాబట్టి, బీపీ నియంత్రణలో లేని సమయాల్లో వెంటనే వైద్యులను సంప్రదించాలి.

బీపీ మందులు పనిచేయకపోవడానికి చాలా సందర్భాల్లో జీవనశైలి మార్పులే కారణం. మందులు వేసుకోవడంలో సమయపాలన, సరైన జీవన శైలి అలవాట్లు, వైద్యుల సహకారంతో ఈ సమస్యను సులువుగా పరిష్కరించుకోవచ్చు. తద్వారా దీర్ఘకాలిక హృదయ సంబంధిత సమస్యలను నివారించవచ్చు.

# రోజూ అసలు ఎన్ని జామకాయలను తినాలి..?

## వీటి వల్ల కలిగే లాభాలు ఏమిటి..?

జామకాయలు అంటే చాలా మంది ఇష్టంగానే తింటారు. కొందరు జామకాయలను తింటే కొందరు జామ పండ్లను తినేందుకు ఆసక్తిని చూపిస్తారు. జామకాయలు కొద్దిగా దోరగా, పులుపు, తీపి రుచుల కలయికలో ఉంటాయి. జామ పండ్లు తియ్యగా ఉంటాయి. జామ కాయలను లేదా పండ్లను వేటిని తిన్నా ఆరోగ్యకరమైన ప్రయోజనాలే కలుగుతాయి. జామకాయలను తినడం వల్ల లాభాలు కలుగుతాయని చాలా మందికి తెలుసు. కానీ రోజుకు ఎంత మోతాదులో వీటిని తినాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. అయితే ఇందుకు పోషకాహార నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. 100 గ్రాముల జామ కాయలు లేదా పండ్లను రోజూ తినవచ్చు. అంతకు మించితే జీర్ణ సమస్యలు వస్తాయి. ఇక జామకాయలను తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. అనేక పోషకాలు మన శరీరానికి లభిస్తాయి.

**డయాబెటిస్ ఉన్నవారికి..**

జామకాయలు లేదా పండ్లను పోషకాలకు నెలవుగా చెప్పవచ్చు. వీటిల్లో మన శరీరానికి కావల్సిన అనేక విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే పోషకాహార లోపం తగ్గుతుంది. ఈ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లను తగ్గేలా చేస్తుంది. రోగాలు రాకుండా చూస్తుంది. జామ పండ్లను తినడం వల్ల ఫైబర్ అధికంగా లభిస్తుంది. దీని వల్ల పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది. షుగర్ ఉన్నవారికి జామ కాయలు ఎంతో మేలు చేస్తాయి. వీటిని తింటే షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. ఈ కాయల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగవు. పైగా ఈ కాయల్లో ఉండే ఫైబర్, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. అందువల్ల జామకాయలను తరచూ తింటుంటే డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..**

జామకాయల్లో పొటాషియం, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి బీపీని నియంత్రిస్తాయి. రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఈ కాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉన్న కారణంగా వీటిని తింటే చర్మం సంరక్షించబడుతుంది. సూర్యకాంతి నుంచి చర్మం సురక్షితంగా ఉంటుంది. ఆక్సీకిరణ ఒత్తిడి తగ్గిపోతుంది. ఫలితంగా వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మం యవ్వనంగా మారి కాంతివంతంగా కనిపిస్తుంది. జామకాయల్లో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ కాయలను తింటే గ్యాస్, అజీర్తి, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. పేగుల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి.

**రోగ నిరోధక వ్యవస్థకు..**

జామకాయలను తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జామకాయలను తింటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. జామ కాయల్లో తెలుపు, పింక్ రంగులో ఉండే కాయలు ఉంటాయి. అయితే పింక్ రంగులో ఉండే కాయలను తింటే విటమిన్ ఎ అధికంగా లభిస్తుంది. ఇది కంటి చూపును మెరుగు పరచడంతోపాటు రోగ నిరోధక శక్తిని సైతం పెంచుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఇలా జామ కాయలు లేదా పండ్లను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



# నడకతో క్యాన్సర్ దూరం!



రోజువారీ నడక, ఇంటి పనులు లాంటి తేలికపాటి కార్యకలాపాలు కూడా శరీరానికి మంచి వ్యాయామంగా పరిగణించవచ్చని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించిన అధ్యయనం వెల్లడించింది. ఈ సాధారణ పనులే క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తాయని అధ్యయనకారులు వెల్లడించారు. భారీ కసరత్తుల కన్నా రోజూ వేసే అడుగుల సంఖ్య, చురుకుగా ఉండటమే క్యాన్సర్ నివారణలో చాలా కీలకమని ఈ పరిశోధన స్పష్టం చేసింది. కఠినమైన వ్యాయామాలు చేయకపోయినా, రోజువారీ సాధారణ కదలికలు ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నది.

ఆక్స్‌ఫర్డ్ సెంటర్ ఫర్ ఎర్లీ క్యాన్సర్ డిటెక్షన్ నిర్వహించిన ఈ అధ్యయనంలో రోజుకు 5,000 అడుగులు నడిచే వారితో పోలిస్తే 7,000 అడుగులు నడిచే వారిలో క్యాన్సర్ ప్రమాదం 11% తగ్గిందని తేలింది. 9,000 అడుగులు నడిచే వారిలో ఈ ప్రమాదం 16% వరకు తగ్గిందట. 'సాధారణ నడక, ఇంటి పనులు, తేలికపాటి వ్యాయామాలు లాంటివి చేస్తూ రోజూ చురుకుగా ఉండటమే ముఖ్యం' అని పరిశోధకులు పేర్కొన్నారు. కాబట్టి, రోజూ చురుకుగా ఉండండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోండి. నడకను దినచర్యలో భాగం చేసుకోండి!

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY
బుధవారం 13 ఆగస్టు 2025 కరీంనగర్


# కెప్టెన్‌గా తొలి ఐసీసీ అవార్డు




## నాలుగోసారి 'ప్లేయర్ ఆఫ్ ది మంత్'గా గిల్..!

ఇంగ్లండ్ పర్యటనలో దంచికొట్టిన శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా తొలి ఐసీసీ అవార్డు అందుకున్నాడు. అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీలో సారథిగా జట్టును ముందుండి నడిపించిన గిల్.. ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్'గా ఎంపికయ్యాడు. జూలై నెలకుగానూ అతడు ఈ అవార్డును కైవసం చేసుకున్నాడు.

ఇంగ్లండ్ గడ్డపై పరుగుల వరద పారించిన అతడు ఆ జట్టు నాయకుడు బెన్ స్టోక్స్, దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ వియాన్ మల్డర్ కంటే అత్యధిక ఓట్లతో విజేతగా నిలిచాడు. విశేషం ఏంటంటే.. గిల ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు గెలుపొందం ఇది నాలుగోసారి. పురుషుల క్రికెట్‌లో మరెవరూ ఇన్నిసార్లు ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు అందుకోలేదు.

**ఈ అవార్డు ఎంతో ప్రత్యేకం**

'జూలై నెలకు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు ఎంపికవ్వడం గొప్పగా అనిపిస్తోంది. టెస్టు కెప్టెన్‌గా అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన చేసినందుకు ఈ అవార్డు రావడం ఎంతో ప్రత్యేకంగా అనిపిస్తోంది. ఇంగ్లండ్ పర్యటనలో బర్మింగ్‌హామ్‌లో సాధించిన ద్విశతకాన్ని నేను కలకాలం గుర్తించుకుంటాను' అని గిల్ వెల్లడించాడు. సీనియర్ల గైర్హాజరీలో టెస్టు జట్టు పగ్గాలు అందుకున్న గిల్ తొలి సిరీస్‌లోనూ తన తడాఖా చూపించాడు. ఒక డబుల్ సెంచరీ, రెండు సెంచరీలతో కలిపి 754 పరుగులతో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు గెలుపొందాడీ స్టార్ ప్లేయర్.

**2023 జనవరిలో**

గత రెండేళ్ల నుంచి భీకర ఫామ్‌లో ఉన్న గిల్.. తొలిసారి 2023 జనవరిలో ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు గెలిచాడు. అదే ఏడాది సెప్టెంబర్‌లోనూ తన బ్యాట్ పవర్ చూపించిన ఈ యువకెరటం మరోసారి విజేతగా నిలిచాడు. 2025 ఫిబ్రవరిలోనూ నామినేట్ అయిన గిల్ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు తన్నుకుపోయాడు. తొలి మూడు పర్యాయాలు పరిమిత ఓవర్ల క్రికెట్‌లో విజేతగా అవతరించిన ఈ డాషింగ్ బ్యాటర్.. ఈసారి టెస్టు క్రికెట్‌లోనూ తనకు తిరుగులేదని చాటాడు.

అత్యుత్తమంగా పర్ఫార్మెన్స్ ఇస్తుంతతన్నంత వరకు

# రోహిత్, విరాట్‌లకు ఢోకా లేదు

**టీమ్ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్**




టీమ్ఇండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే కెరీర్ ఫ్యూచర్? గురించి కొన్ని రోజులుగా తీవ్ర చర్చ జరుగుతోంది. అయితే ఈ ఇద్దరూ 2027 వరల్డ్‌కప్‌లో ఆడాలనుకుంటున్నప్పటికీ, దీనిపై బీసీసీఐ సుముఖంగా లేదని వార్తలు వస్తున్నాయి. 2025 అక్టోబర్‌లో జరగనున్న ఆస్ట్రేలియా సిరీసే ఆఖరిదని ప్రచారం కూడా జరుగుతోంది. అయితే హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తాజా కామెంట్స్ ఆసక్తి రేపుతున్నాయి. రోహిత్, విరాట్ వన్డే ఫ్యూచర్‌పై విలేకరులు అడిగిన ప్రశ్నకు గౌతమ్ గంభీర్ నేరుగా కాకపోయినా, పరోక్షంగా సమాధానమిచ్చాడు. 2027 వన్డే వరల్డ్‌కప్‌కు ఇంకా చాలా సమయం ఉందని, ఈ మెగా టోర్నీకంటే ముందు 2026 టీ20 ప్రపంచకప్ ఉంటుందని చెప్పాడు. ప్రస్తుతం తమ ముందున్న లక్ష్యం కూడా అదేనన్నాడు. అయితే ఫామ్‌లో ఉండి, వీలైనన్ని ఎక్కువ పరుగులు చేసినంత వరకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకు ఎలాంటి ఢోకా ఉండదని తెలుస్తోంది. "వన్డే వరల్డ్ కప్ కంటే ముందు టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఇది చాలా పెద్ద టోర్నమెంట్. కాబట్టి ప్రస్తుతం మా దృష్టి మొత్తం దానిపైనే ఉంది. 2027లో జరగనున్న వన్డే వరల్డ్ కప్‌కు ఇంకా రెండున్నరేళ్ల టైమ్ ఉంది. అయితే అత్యుత్తమంగా పర్ఫార్మెన్స్ ఇస్తుంతన్నంత వరకు వయసు అనేది ఓ సంఖ్య మాత్రమే అని నేను ఎప్పుడూ చెబుతుంటా" అని గంభీర్ అన్నాడు. కాగా, ఈ ఏడాది ముగిసేలోపు టీమ్ఇండియా ఆరు వన్డే మ్యాచ్‌లు ఆడనుంది. అక్టోబర్‌లో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత నవంబర్‌లో సౌతాఫ్రికాతోనూ మూడు వన్డేల సిరీస్‌లో పాల్గొననుంది. ఇలా టీమ్ఇండియాకు 2025లో మొత్తం ఆరు వన్డే మ్యాచ్‌లు ఉన్నాయి. ఈ సిరీస్‌ల్లో రోహిత్, విరాట్ దాదాపు బరిలోకి దిగడం ఖాయమే. అయితే ఈ సిరీస్‌ల్లో ప్రదర్శన ఆధారంగానే రోహిత్, విరాట్ ఫ్యూచర్ ఆధారపడి ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు.

## త్వరలో సల్మాన్ కొత్త ఐపీఎల్ టీమ్




క్రికెట్, బాలీవుడ్ మధ్య చాలా కాలం నుంచి మంచి అనుబంధం ఉంది. ఐపీఎల్ దీనిని మరింత బలోపేతం చేసింది. బాలీవుడ్ స్టార్స్ అయిన షారుఖ్ ఖాన్, ప్రీతి జింటా చాలా కాలం నుంచి ఐపీఎల్ ఫ్రాంచైజీలైన కేకేఆర్, పంజాబ్ కింగ్స్‌కు యజమానులుగా ఉన్నారు. ఒకానొక సమయంలో శిల్పా శెట్టి కూడా రాజస్థాన్ రాయల్స్ జట్టుకు భాగస్వామిగా ఉన్నారు. అయితే, ఇటీవల సల్మాన్ ఖాన్‌ను కూడా ఐపీఎల్‌లో టీమ్ ఎందుకు కొనకూడదు అని అడిగితే, ఆయన ఇచ్చిన సమాధానం ఆశ్చర్యపరిచింది. ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో సల్మాన్ ఖాన్‌ను మీరు ఎప్పుడైనా ఐపీఎల్‌లో టీమ్ కొనాలనుకుంటున్నారా? అని అడిగారు. దీనికి సల్మాన్ స్పందిస్తూ.. ఐపీఎల్‌కు ఇప్పుడు మేము చాలా ముసలివాళ్లం అయ్యామని నవ్వుతూ సమాధానం చెప్పారు. కాగా, ఈ సంవత్సరం సల్మాన్ ఖాన్ ఐఎస్‌పీఎల్ (ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్) లో ఢిల్లీ ఫ్రాంచైజీకి యజమానిగా మారారు.ఐపీఎల్ మొదటి సీజన్ అయిన 2008లోనే తాను ఒక జట్టుకు యజమానిగా మారే అవకాశం వచ్చిందని సల్మాన్ ఖాన్ వెల్లడించారు. కానీ, ఆ ఆఫర్‌ను తిరస్కరించినట్లు తెలిపారు. ఆ సమయంలోనే నాకు ఐపీఎల్ ఆఫర్ వచ్చింది. కానీ నేను తీసుకోలేదు. దీని గురించి నేను ఇప్పుడు బాధపడటం లేదు, సంతోషంగా ఉన్నానని సల్మాన్ ఖాన్ అన్నారు. షారుఖ్ ఖాన్ కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఫ్రాంచైజీలో 55 శాతం వాటాలు కలిగి ఉన్నారు. మిగిలిన 45 శాతం వాటాలు జూహీ చావ్లా భర్త జై మెహతాకు చెందిన మెహతా గ్రూప్ వద్ద ఉన్నాయి. ప్రీతి జింటా 2008 నుంచి పంజాబ్ కింగ్స్ జట్టుకు భాగస్వామిగా ఉన్నారు. ఆమెకు ఆ జట్టులో 23 శాతం వాటాలు ఉన్నాయి. శిల్పా శెట్టి, ఆమె భర్త రాజ్ కుంద్రా 2009లో రాజస్థాన్ రాయల్స్‌లో 11.9 శాతం వాటాలు కొనుగోలు చేశారు. ఈ వాటాలు 2015 వరకు వారి దగ్గరే ఉన్నాయి. అక్షయ్ కుమార్ ఏ జట్టుకు యజమాని కానప్పటికీ, చాలా ఏళ్ల క్రితం ఢిల్లీ డేర్‌డెవిల్స్‌తో (ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్) మూడు సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకున్నారు. నష్టాలను తగ్గించుకోవడానికి ఢిల్లీ ఈ ఒప్పందం చేసుకుంది.

# ఆసియాకప్‌కు సిద్ధమవుతున్న బుమ్రా !

ఆసియాకప్ 2025 టోర్నీకి ముందు టీమిండియా అభిమానులకు గుడ్ న్యూస్. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఇంగ్లండ్ పర్యటనలో మూడు మ్యాచ్‌లే ఆడిన టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా.. ఆసియా కప్ 2025 టోర్నీ ఆడనున్నాడు. పనిభారం కారణంగా ఈ టోర్నీకి బుమ్రా దూరంగా ఉంటాడని ప్రచారం జరిగింది. కానీ తాజా సమాచారం ప్రకారం ఆసియాకప్ ఆడేందుకు బుమ్రా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బుమ్రా.. ఆసియా కప్ ఆడితే వెస్టిండీస్‌తో జరిగే రెండు టెస్టుల సిరీస్‌లో తొలి మ్యాచ్ నుంచి అతనికి విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది.బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి భారత క్రికెటర్ల ఫిట్‌నెస్ రిపోర్ట్స్ అందిన తర్వాత అజిత్ అగార్కర్ సారథ్యంలోని భారత సెలెక్షన్ కమిటీ ఆగస్టు 19, 20వ తేదీల్లో సమావేశం కానుంది. టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. హెర్నియా సర్జరీ నుంచి కోలుకొని ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టాడు.




ఇంగ్లండ్ పర్యటనలో దుమ్మురేపిన శుభ్‌మన్ గిల్ ఆసియా కప్‌తో టీ20 ఫార్మాట్‌లోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. వైస్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా స్వీకరించే అవకాశం ఉంది. ఇంగ్లండ్‌తో జరిగిన టీమిండియా ఆఖరి టీ20 సిరీస్‌కు గిల్ దూరంగా ఉన్నాడు. ఆ సిరీస్‌లో అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు.అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యాలతో కూడిన బ్యాటింగ్ లైనప్‌నే ఆసియాకప్‌లో కొనసాగించే అవకాశం ఉంది. కీపర్‌గా బ్యాటర్‌గా సంజూ శాంసన్ సత్తా చాటాడు. అతనికి బ్యాకప్‌గా జితేశ్ శర్మ లేదా ధ్రువ్ జురెల్‌కు అవకాశం లభించనుంది. ఎక్కువ ప్రత్యామ్నాయాలు ఉండటంతో జట్టు ఎంపిక సెలెక్టర్లకు తలనొప్పిగా మారింది.జస్‌ప్రీత్ బుమ్రా రాకతో సిరాజ్‌కు రెస్ట్ ఇవ్వనున్నారు. రెండో పేసర్‌గా అర్ష్‌దీప్ సింగ్ ఆడనుండగా.. మూడో పేసర్‌గా ప్రసిధ్ కృష్ణ, హర్షిత్ రాణాల మధ్య పోటీ నెలకొంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో 25 వికెట్లు తీసిన ప్రసిధ్ కృష్ణవైపు సెలెక్టర్లు మొగ్గు చూపవచ్చు. స్పిన్ ఆల్‌రౌండర్ల కోటాలో అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ ఆడనుండగా.. స్పెషలిస్ట్ స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ ఆడనున్నారు. వన్డేల్లో కీపర్‌గా కొనసాగుతున్న కేఎల్ రాహుల్ రీఎంట్రీ ఇవ్వడం కూడా కష్టమే.జస్‌ప్రీత్ బుమ్రా రాకతో టీమిండియా బౌలింగ్ బలం పెరగనుంది. బుమ్రా వేసే నాలుగు ఓవర్లు జట్టుకు కీలకం కానున్నాయి. పొట్టి ఫార్మాట్‌లో జస్‌ప్రీత్ బుమ్రా చివరిసారిగా టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో బుమ్రా(2/18) తన ప్రదర్శనతో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఐపీఎల్‌లోనూ బుమ్రా మెరుగైన ప్రదర్శనే చేశాడు.

## చరిత్ర సృష్టించిన జూనియర్ ఏబీడీ!



సౌతాఫ్రికా యువ క్రికెటర్ డెవాల్డ్ బ్రెవిస్ చరిత్ర సృష్టించాడు. టీ20 క్రికెట్‌లో అత్యంత వేగంగా సెంచరీ సాధించిన రెండో సౌతాఫ్రికా బ్యాటర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియాతో మంగళవారం జరిగిన రెండో టీ20లో 41 బంతుల్లో సెంచరీ సాధించడం ద్వారా డెవాల్డ్ బ్రెవిస్ ఈ ఫీట్ సాధించాడు. ఈ క్రమంలో అతను న్యూజిలాండ్ బ్యాటర్ మార్టిన్ గప్టిల్ పేరిట ఉన్న ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డ్‌ను అధిగమించాడు. గప్టిల్ ఆస్ట్రేలియాపై 49 బంతుల్లోనే శతకం సాధించాడు. సౌతాఫ్రికా తరఫున అత్యంత వేగంగా శతకాలు నమోదు చేసిన బ్యాటర్ల జాబితాలో డెవాల్డ్ బ్రెవిస్ రెండో స్థానంలో నిలిచాడు. అతనికి కన్నా ముందు డేవిడ్ మిల్లర్ ఉన్నాడు. 2017లో బంగ్లాదేశ్‌పై అతను 35 బంతుల్లోనే శతకం సాధించాడు. డేవిడ్ మిల్లర్, డెవాల్డ్ బ్రెవిస్ తర్వాత క్వింటన్ డికాక్(43 బంతుల్లో), రిచర్డ్ లెవెల్(45 బంతుల్లో), ఫాఫ్ డుప్లెసిస్(46 బంతుల్లో) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. టీ20 ఫార్మాట్‌లో సెంచరీ బాదిన సౌతాఫ్రికా యంగెస్ట్ బ్యాటర్‌గా నిలిచాడు. అతను 22 ఏళ్ల 105 రోజుల వయసులో ఈ రికార్డ్ సాధించాడు. బ్రెవిస్ కన్నా ముందు రిచర్డ్ లెవి 24 ఏళ్ల 36 రోజుల వయసులో సెంచరీ సాధించాడు. 2012లో న్యూజిలాండ్‌పై అతను శతకం సాధించాడు. జూనియర్ ఏబీడీగా అభిమానుల ప్రేమను పొందిన డెవాల్డ్ బ్రెవిస్.. 56 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్సర్లతో 125 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఆసీస్ బౌలర్లను ఊచకోత కోసాడు. దాంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 218 పరుగుల భారీ స్కోర్ చేసింది. అతనికి తోడుగా ట్రిస్టన్ స్టబ్స్(22 బంతుల్లో 3 ఫోర్లతో 31) మాత్రమే రాణించాడు. ఆస్ట్రేలియా బౌలరర్లలో గ్లేన్ మ్యాక్స్‌వెల్(2/44), బెన్ ద్వార్షుయిస్(2/24) రెండేసి వికెట్లు తీయగా.. జోష్ హాజెల్ వుడ్, ఆడమ్ జంపా చెరో వికెట్ పడగొట్టారు.

# పరాగ్ కారణంగానే రాజస్థాన్ నుంచి వెళ్లిపోతున్నాడా




రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ తనను జట్టు నుంచి వదిలేయాలని మేనేజ్‌మెంట్‌కు విజ్ఞప్తి చేశాడంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ వ్యవహారంపై రాజస్థాన్ ఫ్రాంచైజీ నుంచి ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. కానీ, తాజాగా దీనిపై చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ఆటగాడు సుబ్రహ్మణ్యం బద్రినాథ్ స్పందించాడు. జట్టును వీడాలన్న శాంసన్ నిర్ణయానికి, రాజస్థాన్ యంగ్ ప్లేయర్ రియాన్ పరాగ్ కారణం అని ఆరోపించాడు. తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ బద్రినాథ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. రాజస్థాన్ రాయల్స్ జట్టులో 23ఏళ్ల రియాన్ పరాగ్ ప్రభావం పెరుగుతుందని బద్రినాథ్ అన్నాడు. 2025 ఐపీఎల్‌లో తొలి మూడు మ్యాచ్‌లకు పరాగ్ రాజస్థాన్‌ను కెప్టెన్‌గా వ్యవహరించాడని, అంతేకాకుండా లీగ్ మధ్యలో శాంసన్ గాయపడి బెంచ్‌కు పరిమితమైనప్పుడు కూడా అతడే సారథిగా ఉన్నాడని గుర్తుచేశాడు. దీంతో ఫ్రాంచైజీ మేనేజ్‌మెంట్ పరాగ్‌ను కెప్టెన్‌గా పరిగణించడం వల్లే శాంసన్ రాజస్థాన్‌ను వీడాలనుకుంటున్నాడేమోనని బద్రినాథ్ అభిప్రాయపడ్డాడు."శాంసన్ రాజస్థాన్‌ను విడిచి వెళ్లిపోవాలనుకోవడానికి పరాగ్ కారణం అని నాకు అనిపిస్తుంది. మేనేజ్‌మెంట్ పరాగ్‌ను కెప్టెన్‌గా పరిగణిస్తే, శాంసన్ లాంటి ఆటగాడు ఇంకా అక్కడ ఎందుకు ఉంటాడు" అని బద్రినాథ్ అన్నాడు. అలాగే శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు వెళ్తాడన్న ప్రచారంపై కూడా మాట్లాడాడు. ఒకవేళ శాంసన్ సీఎస్కే జట్టులోకి వెళ్తే, తుది జట్టు ఎంపిక మరింత కష్టంగా ఉంటుంది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, ఆయూశ్ మాత్రే, డివాల్డ్ బ్రేవిస్ లాంటి నాణ్యమైన ప్లేయర్లు ఉండగా, శాంసన్?ను టాప్?లో ఆడించడం సవాలే అని అన్నాడు. "ఒకవేళ శాంసన్ చెన్నైలోకి వస్తే, అతడు ఎమ్ఎస్ ధోనీకి రిప్లేస్‌మెంట్ కావొచ్చు. శాంసన్ టాప్ మూడు లేదా నాలుగు స్థానాల్లో వచ్చే బ్యాటర్. అంతేకాని అతడు మిడిలార్డర్‌లో ఐదు లేదా ఆరు అంతకంటే కింది స్థానాల్లో సెట్ అవ్వడు. కానీ, చెన్నై టాపార్డర్‌లో ఇప్పటికే గైక్వాడ్, మాత్రే, బ్రెవిస్‌తో బలంగా ఉంది. అయితే శాంసన్ చెన్నైలోకి రాడని నేనైతే కచ్చితంగా చెప్పలేను. కానీ, సీఎస్కేలోకి వస్తే మాత్రం అతడిని మేనేజ్?మెంట్ ఏ స్థానంలో బ్యాటింగ్‌కు పంపుతుందనేది ఆసక్తికరం" అని బద్రినాథ్ అన్నాడు. సంజు శాంసన్ 2013 ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. ప్రారంభంలో రెండేళ్లు రాజస్థాన్ రాయల్స్ జట్టుకే ఆడాడు. తర్వాత రెండు సీజన్లలో పాటు దిల్లీ డేర్‌డెవిల్స్ (ప్రస్తుతం దిల్లీ క్యాపిటల్స్) జట్టులో ఉన్నాడు. ఆ తర్వాత 2018లో తిరిగి మళ్లీ రాజస్థాన్?కు రిటర్న్ వచ్చాడు. 2021లో ఫ్రాంచైజీ అతడిని జట్టుకు సారథిగానూ నియమించింది. 2022లో శాంసన్ కెప్టెన్సీలో రాజస్థాన్ ఫైనల్ దాకా చేరింది. కానీ ఆ ఫైనల్‌లో గుజరాత్ టైటాన్స్? చేతిలో ఓటమిపాలై, రన్నరప్?తో సరిపెట్టుకుంది. ఇక 2024, 2025 సీజన్లలోనూ రాజస్థాన్? జట్టులోనే ఉన్న శాంసన్ పెద్దగా రాణించలేదు. కాగా, ఓవరాల్‌గా శాంసన్ 149 మ్యాచ్‌ల్లో ఆడాడు. 30.75 యావరేజ్?తో ఇప్పటిదాకా 4704 పరుగులు చేశాడు. ఇందులో 3 సెంచరీలు, 27 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.




# విడుదలకు ముందే కూలీ కలెక్షన్ల రికార్డు




రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో విడుదలవుతున్న చిత్రం 'కూలీ' విడుదలకు ముందే రికార్డులను సొంతం చేసుకుంది. తాజాగా ప్రీ బుకింగ్స్ ఓపెన్ చేయడంతో టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. దీంతో ఓవర్సీస్‌లో రికార్డు నమోదైంది. విడుదలకు రెండు రోజుల ముందే 'కూలీ' రెండు మిలియన్ల క్లబ్‌లో చేరిపోయింది. ప్రీమియర్స్‌లోనే ఈ స్థాయిలో వసూళ్లు సాధించిన మొదటి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. 2016లో రజనీకాంత్ నటించిన 'కబాలి' నార్త్ అమెరికాలో విడుదలకు ముందే 60 వేల డాలర్లు వసూళ్లు చేసిన మొదటి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇప్పుడు మళ్లీ తొమ్మిదేళ్ల తర్వాత ఆయన రికార్డును ఆయనే బ్రేక్ చేశారు. సూపర్‌స్టార్ రికార్డును బ్రేక్ చేయడం మళ్లీ ఆయనకే సాధ్యమని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన 'కూలీ' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. నాగార్జున, ఆమిర్‌ఖాన్, ఉపేంద్ర, శ్రుతిహాసన్, సత్యరాజ్, సౌబిన్‌షాహిర్, మహేంద్రన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించారు. తాజాగా విడుదల చేసిన పాటలు, –ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. 'కూలీ'తో లోకేశ్ మరో సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించాడంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.




## విదేశాల్లో స్పిరిట్ తొలి షెడ్యూల్

కథానాయకుడు ప్రభాస్.. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కలయికలో 'స్పిరిట్' పేరుతో బహుభాషా చిత్రం రూపొందనున్న సంగతి తెలిసిందే. ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. త్రిప్తి దిమ్రి కథానాయిక. ఈ సినిమా సెప్టెంబరు నెలాఖరున పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుంది. అయితే తొలి షెడ్యూల్ మాత్రం విదేశాల్లో మొదలు కానుందని సమాచారం. దీనికోసం సందీప్ ఇప్పటికే మెక్సికో, ఇండోనేషియా, మలేషియా, బ్యాంకాక్ తదితర దేశాల్లో లొకేషన్లు రెక్కీ చేసి పెట్టుకున్నారు. సినిమాలోని కీలక షెడ్యూల్స్‌ను అక్కడే ప్లాన్ చేస్తున్నట్లు– తెలిసింది. ప్రభాస్ నవంబరు నాటికి సెట్లోకి అడుగు పెట్టే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఆయన ఈ భారీ యాక్షన్ ఎంటర్–టైనర్‌లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. సంగీత దర్శకుడు హర్ష వర్ధన్ రామేశ్వర్ ఈ చిత్ర పాటల్ని ఇప్పటికే సిద్ధం చేసినట్లు– తెలిసింది.

## కేరళ కుట్టిగా జాన్వీ పరమ్ సుందరి



సిద్ధార్థ్ మల్హోత్రా , జాన్వీ కపూర్ జంటగా తెరకెక్కిన సినిమా 'పరమ్ సుందరి' తుషార్ జలోటా దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఇందులో.. సౌత్ ఇండియన్ టాప్ హీరోలు రజనీకాంత్, మోహన్‌లాల్, అల్లు అర్జున్‌లాంటి వారిని ఇమిటేట్ చేసి జాన్వీ అలరించారు. కేరళ అమ్మాయిగా జాన్వీ, దిల్లీ అబ్బాయిగా సిద్ధార్థ్ సందడి చేశారు.




## రావు బహదూర్‌గా సత్యదేవ్

'కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో స్టార్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు వెంకటేశ్ మహా చాలా రోజుల తర్వాత తన కొత్త సినిమాను ప్రారంభించాడు. వెంకటేశ్ మహా దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం రావుబహదూర్. ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ –టైటిల్‌తో పాటు– ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఇందులో సత్యదేవ్ రావు బహదుర్ అనే జమీందార్ పాత్రలో కనిపించబోతున్నట్లు– తెలుస్తుంది. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్–టైనమెంట్స్ బ్యానర్లపై అనురాగ్ రెడ్డి, చింత గోపాలకృష్ణ రెడ్డి, శరత్ చంద్ర నిర్మించబోతున్నారు. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. సత్యదేవ్ వృద్ధుడి పాత్రలో ఉండగా.. అతడి చూట్టు– చిన్నపిల్లలు ఉండడం చూడవచ్చు. ఈ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు– చిత్రబృందం ప్రకటించింది.



## టిల్లు స్క్వేర్.. ముందు ఫిక్స్ అయ్యే అలా చేశా..!

ఒకే హీరోయిన్ రెండు వెర్షన్ లా చూడాల్సి వస్తే అది అనుపమ పరమేశ్వరన్ అనేలా చేసుకుంది అమ్మడు. అఆ, ప్రేమమ్ సినిమాలతో తెలుగు తెరకు పరిచయమైన అనుపమ తెలుగులో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. యువ హీరోల నుంచి టైర్ 2 హీరోల దాకా అనుపమ జత కడుతూ వచ్చింది. అమ్మడు ఇచ్చిన పాత్రలకు న్యాయం చేస్తూ మెప్పిస్తూ వచ్చింది. ఐతే ఎందుకో అమ్మడు ఆశించిన స్థాయి పాపులారిటీ తెచ్చుకోలేదు. అంతకుముందు అనుపమ గ్లామర్ షోకి దూరంగా మంచి రోల్స్ చేస్తూ వచ్చింది. ఐతే స్లిం అయ్యాక అనుపమ పూర్తిగా మారిపోయింది. ఆమె గ్లామర్ షోతో ఫోటో షూట్స్ చేయడమే కాదు టిల్లు స్క్వేర్ లో తన లిప్ లాక్, స్కిన్ షోతో షాక్ ఇచ్చింది. టిల్లు స్క్వేర్ లో అనుపమని అలా చూసిన వాళ్లు షాక్ అయ్యారు. ఐతే టిల్లు స్క్వేర్ సినిమా గురించి తన మనసులో ఉన్న మాటని బయట పెట్టింది అనుపమ పరమేశ్వరన్. నా ఫ్యాన్స్ కి ఆ రోల్ నచ్చలేదని తెలుసు. నేను కూడా ఆ సినిమా చేయడానికి చాలా టైం తీసుకున్నా.. చెయ్యాలా వద్దా అని ఆలోచించా.. కానీ చేసినా తప్పేముంది అనిపించింది. ఐతే డెసిషన్ తీసుకున్నా కూడా అలా చేయడం కాస్త కష్టమైంది. అందుకే ఆ సినిమాలో 100 శాతం కాన్ ఫిడెంట్ గా చేయలేదని అంటుంది అనుపమ.




## సతీలీలావతి చిత్రం పెళ్లిపాట విడుదల

లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సతీ లీలావతి'కి తాతినేని సత్య దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సినిమా నుంచి పెళ్లిపాటను టీమ్ విడుదల చేసింది. 'ఓరి పిల్లా..చిత్తూరు పిల్లా..' అంటూ సాగే ఈ పాటకు వనమాలి లిరిక్స్ అందించగా.. నూతన్ మోహన్, కృష్ణ తేజస్వీ ఆలపించారు. మిక్కీ జే మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.

## వార్-2 లో బాబీ డియోల్ రోల్?

ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కీలక పాత్రల్లో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'వార్2' కియారా అద్వాణీ కథానాయిక. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. ఆగస్టు 14న ఈ మూవీ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ సినిమాలో కనిపించనున్నట్లు– సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా –ల్గ÷కె–మాక్స్‌లో బాబీ అతిథి పాత్రలో మెరుస్తారని సమాచారం. ఇటీ–వల జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఎన్టీఆర్ మాట్లాడుతూ.. ఈ సినిమాలో ఎన్నో సర్‌ప్రైజ్‌లు ఉన్నాయని వాటిని ఎవరూ రివీల్ చేయొద్దని కోరారు. దీంతో ఆ సర్‌ప్రైజ్ ఈ పాత్రే కావొచ్చని అభిమానులు భావిస్తున్నారు. యానిమల్'తో మంచి విజయాన్ని అందుకుని అందరి ప్రశంసలు సొంతం చేసుకున్నారు బాబీ దేవోల్.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సినిమా విజయంలో స్క్రిప్ట్ కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. సూర్య హీరోగా వచ్చిన 'కంగువా'లో ఆయన ప్రతి నాయకుడిగా కనిపించారు. అయితే ఆ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకాదరణ సొంతం చేసుకోకపోవడంపై ఆయన స్పందించారు. స్క్రిప్ట్ సరిగా లేకపోతే ఏ సినిమా కూడా ఆడదని అన్నారు. సూర్య చాలా గొప్ప నటు–డు. 'కంగువా' మంచి విజయం సాధిస్తుందని అందరం అనుకున్నాం. కానీ మేం ఆశించింది జరగలేదు. నేను నటు–డిగా ఎదగడానికి సినిమాలు చేస్తున్నాను. అందుకే భిన్నమైన పాత్రలు ఎంచుకుంటాను. 'డాకు మహారాజ్'లో బాలకృష్ణతో నటించిన అనుభవం ఎప్పటికీ మర్చిపోలేను. ఆయన నిజంగానే మాస్ హీరో' అని తెలిపారు.



Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
13 ఆగస్టు 2025


# ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం వర్ధంతి వేడుకలు



**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 12 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం వర్ధంతి వేడుకలను మంగళవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మరికల్ మండల అధ్యక్షులు కాని గంటి నారాయణ మాట్లాడుతూ ఎర్ర సత్యం చేసిన సేవలు మరువలేని వారు. ముదిరాజ్ లా ముద్దుబిడ్డ ఎర్ర శేఖరన్నారు. జడ్చర్ల మహబూబ్నగర్ నియోజకవర్గాల్లో నిరుపేదల కోసం సేవలు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖరు వర్ధంతిని పురస్కరించుకొని ఇంద్ర గాంధీ చౌరస్తాలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఎర్ర సత్యం వర్ధంతిని పురస్కరించుకొని అరటిపండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల నాయకులు పెంట మీద నర్సింలు, బొంబాయి కొండప్ప, సురిటి రజనీకాంత్, శృతి చంద్రశేఖర్, అచ్చు శ్రీనివాసులు, కాటేకొండ ఆంజనేయులు, సురిటి శ్రీనివాసులు, గౌని శ్రీనివాసులు, బొంత సతీష్ కుమార్, మేస్త్రికురుమన్న, పటేల్ శ్రీనివాసులు, పి , వి రామకృష్ణ, టైలర్ మొగులన్న, వీరితో పాటు అఖిలపక్ష నాయకులు గొల్ల కృష్ణయ్య, హనిమిరెడ్డి , రామ స్వామి, మతిన్ సెట్, టైసన్ రాఘవేంద్ర, పెంట మీద రఘు, బొంత మొగిలన్న, హరీష్ కుమార్ చెన్నయ్య, గోవర్ధన్, జంగిడి రఘు, కానుగంటి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కళాబృందాలచే ప్లాస్టిక్ పైన అవగాహన

## ఒక మార్పు అభివృద్ధికి మలుపు




**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వందరోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆధ్వర్యంలో కళాబృందాలచే తడి చెత్త,పొడి చెత్త, హానికరమైన చెత్త, డెంగ్యూ, మలేరియా గురించి మరియు ప్లాస్టిక్ పైన పాట రూపంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాలను నాలుగు ప్రదేశాలలో నిర్వహించారు. గడి మార్కెట్ ఏరియాలో, వివేకానంద నగర్ లో, నంది చౌరస్తా, కొత్త బస్టాండ్ లో ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కళా బృందాల ద్వారా తడి చెత్త, పొడి చెత్త, హానికారమైన చెత్త గురించి మరియు సింగిల్ యూస్ ప్లాస్టిక్ గురించి అవగాహన చేయడం జరిగింది. ప్రజలు ఇంటి నుంచి వచ్చే తడి చెత్త, పొడి చెత్త హానికరమైన చెత్తలు గా వేరు చేసి మున్సిపల్ ఆటోలకు అందించాలి అని కోరినారు. రోడ్లమీద కానీ, మురికి కాలువలో గాని, ఎక్కడపడితే అక్కడ చెత్తను పారవేసినచో దోమలు మరియు ఈగలువ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యానికి గురవుతారు. కావున చెత్త ఎక్కడపడితే అక్కడ వెయ్యరాదు, పారేసిన తో జరిమానా విధించబడును. మరియు ఇంటి చుట్టుపక్కల ఉన్న పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. అలాగే కోరుట్ల పట్టణంలో ఉన్న వాణిజ్య సంస్థలందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు లేనియెడల జరిమానా విధించడంతోపాటు షాప్ సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, అకౌంటెంట్ ఆఫీసర్ శివకుమార్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, టి.ఎం.సి శ్రీరామ్ గౌడ్, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ఆర్పి లు, మరియు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సద్భవన జ్యోతి యాత్రకు ఘన స్వాగతం



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 12 :** నారాయణపేట జిల్లాలో రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్రకూ ఘన స్వాగతం పలుకుతూ యాత్రను ప్రారంభించిన జిల్లా డిసిసి అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి.ప్రజా సమైక్యతకు ప్రతీకగా, కుల-మతాల మధ్య సామరస్యానికి చిహ్నంగా,రాజీవ్ గాంధీ గారి సద్భావన స్ఫూర్తిని పునరుద్ధరించే రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్ర మంగళవారం, 11 గంటలకు కర్ణాటక రాష్ట్రం రాయచూరు నుండి కృష్ణ మండలం టై రోడ్ వయా మక్తల్ మున్సిపల్ టౌన్ ద్వారా మన నారాయణపేట జిల్లా కేంద్రంలోకి ప్రవేశించడం జరిగింది. ఈ సందర్భంగా మన నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులైన కె.ప్రశాంత్ కుమార్ రెడ్డిగారు ఈ యొక్క యాత్రను ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ పరిధిలోని కృష్ణ, మాగనూర్, మక్తల్ & ఉట్కూర్ మండల పార్టీ అధ్యక్షులకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామాల/వార్డ్ ల అధ్యక్షులు,పార్టీ అన్ని అనుబంధ సంఘాల, విభాగాల అధ్యక్షులు, సభ్యులు, మరియు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసి కృష్ణ బ్రిడ్జ్ (టై రోడ్ )దగ్గర యాత్రలో పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు. ఇట్టి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం దేశ ఏకత్వం, సామ-రస్య భావన కోసం మనమంతా ఒక్కటై, స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి సద్భావనస్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తూ ఈ యాత్రను విజయవంతం చెయ్యాలన్నారు.

# మదారి కురువలకు ఎస్సీ సర్టిఫికేట్ ఇవ్వకూడదు



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 12 :** పేట జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం లో మాదాసి కురువ మదారి కురువ వ్యక్తులు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఎవరు లేరు అని వాళ్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ Sc సర్టిఫికేట్ జారీ చేయకూడదని జాతీయ ఎస్సీ కమిషన్ పై సూచన ప్రకారం జాతీయ ఎస్సీ కమిషన్ ఇండియ న్యూఢిల్లీ గారీ సూచన ప్రకారం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మాదాసి కురువ,మదారి కురువలు పై ఎస్సీ సర్టిఫికేట్ ఇచ్చుటకు విచారణ కమిటీ " వేసినారు అట్టి కమిటీ అన్ని మండలాల్లో విచారణ చేసి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మాదాసి కుర్వ లు మాదారి కుర్వలు నివసించుటలేదని రిపోర్టు జిల్లా కలెక్టర్ కి ఇచ్చినారు . కావున విచారణ కమిటీ రిపోర్టు ప్రకారం మాదాసి కురువ మదారి కురువ కుర్వ లు ఉమ్మడి మహ బూబ్నగర్ జిల్లాలో ఎవ్వరు లేరు అని తెలియజేస్తూ అట్టి సర్టిఫికెట్లు నిలుపుదల చేయవలసిందిగా విజ్ఞప్తి చేయుచున్నాము. కాబట్టి మాదాసి కురువ మదారి కురువలకు ఎస్సీ సర్టిఫికేట్ ఇవ్వకూడదని నారాయణ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ గారికి మరియు ఆర్డిఓ కార్యాలయం ఆర్డిఓ గారికి వె-ంమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అట్రాసిటీస్ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ అధ్యక్షుడు బాల రాజు ,మరికల్ మాజీ సర్పంచ్ లక్ష్మి రామస్వామి ,మాజీ ఉప సర్పంచ్ సీమ శివకుమార్,కమల్, సీమ రాఘవేంద్ర, గూప నర్సిములు, గూప చెన్నయ్య,కుర్మయ్య, వెంకటేష్,అంజి, రాజు , మాసన్న తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల డిపో మేనేజర్ కి వినతిపత్రం



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** ఆర్టీసీ రాష్ట్ర ఉద్యోగుల పిలుపుమేరకు కోరుట్ల డిపో మేనేజర్ కి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు 2017 పిఆర్సి ఏరియర్స్ చెల్లించుట గురించి, మరియు 2022 రిటర్మెంట్ ఉద్యోగులకు రావాల్సిన లీవ్ పే గురించి, వినతి పత్రం సమర్పించి తొందరగా వారి సమస్యలు పరిష్కరించాలని వివరించారు. రిటైర్ ఉద్యోగస్తులు కెవి స్వామి, ఎన్కె రావు, దేవయ్య, శేఖర్, ప్రతాప్ సింగ్ లతోపాటు దాదాపు 50 మంది ఉద్యోగస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సామూహిక మంగళ గౌరీ వ్రతం



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయంలో పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో శ్రావణ మాస సందర్భంగా సామూహిక మంగళ గౌరీ వ్రతాలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనగా ప్రధాన అర్చకులు ప్రదీప్ శర్మ మంగళ గౌరీ వ్రతాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్ మరియు కార్యవర్గం- యువత కార్యవర్గం పాల్గొని భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా మంగళ గౌరీ వ్రతాన్ని నిర్వహించారు.

# అక్రమ అరెస్టులను ఖండించిన బిజెపి నాయకులు



**నేటి సాక్షి.. రిపోర్టర్..చిలుకూరు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల. హైదరాబాద్ పెద్దమ్మగుడి దగ్గర కూల్చివేతలు చేపట్టడాన్ని హిందూ సంఘాలు భారీ ఎత్తున వ్యతిరేకించడం జరిగింది , ఈ నేపథ్యంలో హిందూ సంఘాల పిలుపుమేరకు చేపట్టబోయే కుంకుమార్చన కార్యక్రమాన్ని అడ్డుకోవడం తెలంగాణ రాష్ట్రంలో దురదృష్టకరమణి భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో హిందువులకు రేవంత్ రెడ్డి పాలనలో స్వచలేదను బిజెపి నాయకులు ఆరోపించారు ముందస్తు అరెస్ట్ అయిన వారిలో బిజెపి నాయకులు చిలుకూరు మండల ప్రధాన కార్యదర్శి కొండ శీను, ఉపాధ్యక్షుడు వన్నాపురం సతీష్, సీనియర్ నాయకులు కోడారు రాము, కొండ రాంబాబు, యువ నాయకుడు మేకపోతుల నవీన్ ఉన్నారు

# ఉద్యోగాలు అడిగితే నిర్బందిస్తారా?

## బీఆర్ఎస్వి మండలాధ్యక్షుడు దేవి వంశీ ద్వజం



**నేటి సాక్షి:** ఉద్యోగాల నియమకంపై ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ నిరుద్యోగులు పోరు సాగిస్తున్నారు. మంగళవారం నిరుద్యోగులు చలో గాంధీ భవన్-హైదరాబాద్ కార్యక్రమం పిలుపునిచ్చారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు నిరుద్యోగులను, విద్యార్థి సంఘం నాయకులను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేసి హైదరాబాద్ రాకుండా పోలీసు స్టేషన్ లలో నిర్బంధించారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల బీఆర్ఎస్వి అధ్యక్షులు దేవి వంశీ కృష్ణ తో పాటు మరి కొందరు నాయకులను మంగళవారం ఉదయం వారి ఇంటి నుండి అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా దేవి వంశీ కృష్ణ మాట్లడుతూ..అక్రమ అరెస్టు లతో ఉద్యమాలను ఆపలేరని, కాంగ్రేస్ ఎన్నికల్లో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఉద్యోగాల నోటిఫికేషన్, జాబ్ క్యాలెండర్ వంటి వాటినే నిరుద్యోగులు అడుగుతున్నారని, హామీలు అమలు చేయకుండా ఇంకెంత కాలం నిరుద్యోగులను మోసం చేస్తారని ప్రభుత్వంపై ఆయన ద్వజమెత్తారు. అరెస్టు అయిన వారిలో బిఆర్ఎస్వి నాయకులు సల్వాజీ మాధవ్ రావు, మహ్మద్ ఆజాం బాబా, చిదుగు సంపత్ లు ఉన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# మంత్రి గారి ఇలాక రోడ్లన్నీ అస్తవిస్తాం

- కర్నె అలుగు బాగు చెయ్యాలి
- గువ్వల పల్లి వాగు బాగు చెయ్యాలి,
- సత్యరం వాగు ఎత్తు పెంచాలి
- బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షుడు కె.వి. నరసింహ



**నేటిసాక్షి,నారాయణపేట, ఆగస్టు 12 :** బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ పార్టీ కార్యాలయంలో బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కెవి నరసింహ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బహుజన్ సమజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జుట్ల నరేందర్ జిల్లా కార్యదర్శి బండారి చంద్రశేఖర్ పాల్గొన్నారు ఈ కార్యక్రమన్ని ఉదేశించి కెవి నరసింహ మాట్లాడుతూ మక్తల్ అసెంబ్లీ పరిధిలో మంతన్ గోడ్ రోడ్ లో గువ్వల పల్లి దగ్గర వాగు ఎత్తు పంచి వాగు నిర్మాణం చేపట్టాలి, మెయిన్ రోడ్ రెడ్డే మ్ నుండి మండిపల్ వరకు బిటి రోడ్ వెయ్యాలి అలాగే అసెంబ్లీ పరిధిలో అన్ని గ్రామాలకు బిటి రోడ్లు వెయ్యాలి,రాయికోడ్ పాతర్ చెడు మధ్యలో స్టేజ్ వేయించాలి, నారాయణ పేట రోడ్ మక్తల్ ఎస్ బి ఐ బ్యాంకు దగ్గర మరమ్మత్తులు చేపట్టాలి.సమాన్ పల్లి మంతన్ గోడ మధ్యలో రోడ్ మరమ్మత్తులు చేయించాలి అని అన్నారు. ఈ సమస్య లు వర్షాకాలం వచ్చిందంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం రాక పోకలకు ఎంతో ఇబ్బంది కారగా ఉంటుంది అని అలాగే నేటి వరకు అసెంబ్లీ పరిధిలో ఉన్న సమస్యలు తీర్చాలని లేని పక్షంలో బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ పరిధిలో ప్రజల సమక్షంలో ఆందోళన కార్యక్రమలు నిర్వహిస్తామని అయన హెచ్చరించారు. ఈ కార్యక్రమలో పార్టీ ఇంచార్జి పాలెం వెంకటయ్య మీడియా మిత్రులు మైనార్టీ జిల్లా అధ్యక్షులు అమిర్ మక్తల్ పట్టణ అధ్యక్షులు లక్ష్మన్ శివన్న వెంకటేష్ గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధన మేరకు ఇంటి నిర్మాణం చేపట్టాలి



**నేటి సాక్షి, రాయికల్ :** ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలని మున్సిపల్ మేనేజర్ వెంకట్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని 1 వార్డులలో నిరుపేద కుటుంబానికి చెందిన భారతం దేవమ్మ ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి,ఆన్లైన్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారు సూచించిన స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ కు తగ్గకుండా 600 స్క్వేర్ ఫీట్స్ కు పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి.వెంకటి,హౌసింగ్ ఎ.ఇ పి. తిరుమల,మున్సిపల్ సిబ్బంది రజాక్,గంగారెడ్డి, శేఖర్, నరేష్, వార్డు కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ మొహమ్మద్ షాకీర్ ,బొద్దుల శివ కుమార్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# తహాసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**నేటి సాక్షి,వేమనపల్లి :** వేమనపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం అదనపు కలెక్టర్(రెవిన్యూ)పి. చంద్రయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలోని రికార్డుల గదిని పరిశీలించారు. కార్యాలయంలోని అధికారులు,సిబ్బందిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను,రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. ప్రజలకు సత్వర సేవలు అందించాలని ఇబ్బందులు పడకుండా చూడాలని ఆదేశించారు ముఖ్యంగా పింఛన్లు రేషన్ కార్డులు భూమి సంబంధిత సమస్యల పరిష్కారంలో జాప్యం చేయవద్దని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని ఆదేశించారు. వీరితో తహసీల్దార్ సంధ్యారాణి, డిటి సాయి కృష్ణ రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

# జాజాపూర్ ప్రాథమిక పాఠశాల సందర్శన ఎంఈఓ

**నేటి సాక్షి,నారాయణపేట,, ఆగస్టు 12 :** ప్రాథమిక పాఠశాలను జాజాపూర్ మండల విద్యాధికారి బాలాజీ సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది.



విద్యార్థులకు రుచికరమైనటువంటి భోజనం అందించాలని పరిశుభ్రంగా పాత్రలను కడగాలని విద్యార్థులకు మెన్ ప్రకారము చేయాలని బియ్యాన్ని నీటితో ఎక్కువసార్లు కడిగి ఉండాలని కూరగాయలు మరియు ఆకుకూరలు ఎక్కువగా ఉపయోగించాలని తెలియజేశారు. ఉపాధ్యాయుల హాజరు మధ్యాహ్న భోజనం యొక్క వివరాలు విద్యార్థుల ఎఫ్ ఆర్ ఎస్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ ఎమ్మార్సీ కంప్యూటర్ ఆపరేటర్ నారాయణ విశ్వనాథ్ పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో మరో అవినీతి చేప.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పి హెచ్ సి ఉద్యోగి



**నేటి సాక్షి,( కోటపల్లి) :** మంచిర్యాల జిల్లా కోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏ ఓ గా పనిచేస్తున్న గడియారం శ్రీనివాసులు లంచం స్వీకరిస్తూ మంగళవారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. మంచిర్యాల సమీకృత కలెక్టర్ కార్యాలయ సమీపంలోని ఒక హెూటల్ వద్ద లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ప్రతినెల ప్రభుత్వం ప్రకటించిన డీఏ బకాయిల బిల్లులను తయారు చేసి, డీడీవోకు పంపించేందుకు ఫిర్యాదుదారుని నుండి రూ. 6,000 లంచం డిమాండ్ చేసి స్వీకరించినట్టు ఏసీబీ అధికారులు తెలిపారు. నోట్లను స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు నిర్వహించిన రసాయన పరీక్షలో సదరు అధికారి చేతివేళ్లు పాజిటివ్‌గా తేలినట్టు తెలిపారు. ఈ మేరకు అతన్ని అరెస్టు చేసి కరీంనగర్ లోని ఏసీబీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ముందు హాజరు పరిచి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు . లంచం డిమాండ్ చేసే అధికారులను పట్టించేందుకు టోల్ ఫ్రీ నంబర్ 1064 లేదా వాట్సాప్ నంబర్ 9440446106 కు ఫిర్యాదు చేయాలని ఎసిబి అధికారులు సూచించారు.

# ధన్వాడలో ఘనంగా ఎర్ర సత్యం వర్ధంతి వేడుకలు



**నేటి సాక్షి,నారాయణపేట ఆగస్టు 12 :**నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో ఘనంగా మరాఠీ సత్యనారాయణ ఎర్ర సత్యం మాజీ ఎమ్మెల్యే 30 వ వర్ధంతి కార్యక్రమాన్ని శ్రీ నీరటి నర్సిములు నాయుడు ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మరియు ఎఫ్ సి ఎస్ ధన్వాడ అధ్యక్షులు గారి ఆధ్వర్యంలో ధన్వాడ మండల కేంద్రంలో స్వర్గీయ ఎర్ర సత్యం మాజీ ఎమ్మెల్యే అన్నగారి 30 వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్ర సత్యం అన్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పాలమూరు ముద్దుబిడ్డ బలహీనవర్గాల అభివృద్ధికి కోసం తన ప్రాణాలను అర్పించారని న్యాయం కోసం ధర్మం కోసం అహర్నిశలు శ్రమించి పేదల జీవితాలలో వెలుగులను నింపాడని కొనియాడారు అదేవిధంగా అన్ని వర్గాల నాయకులు ఆయనను స్మరించుతూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పంది రామచంద్రయ్య మాజీ ఎంపీపీ, నీరటి రామచంద్రయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్, జట్రం లక్ష్మయ్య గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, గౌని శ్రీనివాసులు మాజీ ఎంపిటిసి, జట్రం గోవర్ధన్ గౌడ్ మాజీ ఎంపిటిసి, లంకాల శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపిటిసి చీరాల సుధాకర్ రెడ్డి ధన్వాడ మండల రెడ్డి సేవా సమితి అధ్యక్షులు, సంద బాల నరసింహులు ఉపాధ్యక్షులు, వలికే ఆనంద్ డైరెక్టర్ నీరటి నారాయణ, కంచె రఘువీర్, రామాంజనేయులు, జట్రం రాజేష్ కుమార్ గౌడ్, సంద బాలరాజు, సంద రాములు, చీరాల విష్ణువర్ధన్ రెడ్డి, సుంకు సత్యనారాయణ శెట్టి, శంకర్, భాస్కర్, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, షాకీర్ హుస్సేన్, రహమాన్ ఖాన్, కురుమయ్య, నర్సింలు, చెన్నప్ప, శంకర్, మూలింటి రామాంజనేయులు, భానుచందర్ బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి యువతే వెన్నుముక

## ప్రిన్సిపాల్ దామెర అనిత




**నేటి సాక్షి ఆత్మకూర్ :** ప్రపంచానికి యువతే వెన్నెముక. యువతే ప్రపంచ దేశాల భవిష్యత్తు. ప్రపంచ దేశాల అభివృద్ధి యువత చేతుల్లోనే ఉంది అని మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల ప్రిన్సిపాల్ దామెర అనిత విద్యార్థులకు తెలియజేశారు. ఈ రోజు అంతర్జాతీయ యువత దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఒక దేశం అభివృద్ధి చెందింది అంటే దాని కోసం ఆ దేశ యువత కృషి ఎంతో ఉంది. మన భారత దేశంలో కూడా యువత ఎక్కువ సంఖ్యలో ఉంది అందుకే మన దేశం కూడా అభివృద్ధి పథం లో నడుస్తుంది అని అన్నారు. మీరు కూడా దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని తద్వారా దేశ పురోభివృద్ధికి పాటు పడాలని విద్యార్థులకు సూచించారు. అలాగే లైబ్రేరియన్ సైన్స్ పితామహుడు అయిన ఎస్ ఆర్ రంగనాథన్ జయంతి సందర్భంగా ఆయన ప్రతిమను పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ సైన్స్ ఉపాధ్యాయురాలు అయిన కె. కవితా రాణి ఎస్ ఆర్ .రంగనాథన్ యొక్క జీవితానుభవాలు మరియు లైబ్రరీ ఒక విజ్ఞాన భాండాగారం,ఇక్కడ మనం ఎంతో జ్ఞానం సంపాదించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ చంద్రకళ,ఉపాధ్యాయునులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పొంగిపోర్లిన పాలేరు రిజర్వాయర్

- నిండు కుండల్లా చెరువులు ,కుంటలు
- అలుగులుపారడంతో రాకపోకలకు అంతరాయం



**నేటి సాక్షి పాలేరు, ఆగస్ట్ 12 :** కూసుమంచి మండలంలో గత రాత్రి కురిసిన భారీ వర్షంకు మండలంలోని పలు గ్రామాల్లోనీ చెరువులు , కుంటలు మత్తడి తొక్కాయి.. పాలేరు రిజర్వాయర్ కు వరద పోటెత్తడంతో పూర్తి స్థాయి-ంలో నీటి మట్టం నీరు చేరి పొంగి పొర్లింది .. పాలేరు రిజర్వాయర్ అలుగు పోయడంతో అధికారులు రిజర్వాయర్ ను సందర్శించారు.. కూసుమంచి గంగమ్మ తల్లి చెరువు అలుగు పారింది. దీంతో పై గ్రామాలకు (కిష్టాపురం ,పోచారం ) రాకపోకలకు ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు.. కూసుమంచిలోని శనగకుంట , జీళ్ల చెరువు గ్రామంలో ఊర చెరువు అలుగు పారింది. అలుగు పారిన చెరువుల ,వాగుల వలన రోడ్లపై నుండి వరద ఉధృతి కొనసాగడంతో కొత్తూరు - నరసింహుల గూడెం గ్రామ ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు.. వరదల కారణంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడిన ప్రాంతాల్లో వంతెనలు కట్టాలని ప్రజలు కోరుతున్నారు.. ఉదయం నుంచి సాయంత్రం వరకు వరద తాకిడి ఉండడంతో ఒక గ్రామం నుండి మరో గ్రామానికి వెళ్లడానికి ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు..

# భారీ వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలి






జిల్లా స్పెషల్ ఆఫీసర్ దివ్య దేవరాజన్ కలెక్టర్

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండ క్షేత్ర స్థాయీ లో అధికారులు అందరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా స్పెషల్ అధికారి సి ఇ ఓ సెర్ఫ్ శ్రీమతి దివ్యా దేవరాజన్ ,ఐ ఎ. ఎస్ అన్నారు.మంగళవారము హైదరాబాద్ నుండి అది కారులందరి తో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా లో నిరంతర వర్షాల దృ ష్ట్యా భారి వర్షాలు వస్తే అత్యవసర సమయాలలో అందరు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్ సమన్వయము తో ముందుకేల్లలని అన్నారు. ఓవర్ ఫ్లో అవుతున్న చెరువులు, వాగుల లో ప్రజలు వరద ప్రవాహాలు ఎక్కువగా ఉన్న చోట జాగ్రతలు పాటించాలని తెలిపారు.జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో చెరువులు కుంటలు వాగులు పొంగి పొర్లాటంతో వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు.వాగులు వంతెనల వద్ద ప్రమాదము పొంచి ఉ న్న వాటి దగ్గరకు వెళ్లనీయకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని ,ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని, అధికారులకు ఆదేశించారు.జిల్లాలో గల పాఠశాలల్లో రెసిడెన్షియల్, గురుకుల పాఠశాలల్లో వసతి గృహాలలో పైకప్పు నుండి వర్షం కారణంగా నీరు వచ్చినట్టయితే అధికారులు గమనించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, పాత బడిన బవనాలను గుర్తించి ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరుగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటూ మురుగునీరు వర్షపు నీరు నిల్వ ఉండకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఎలాంటి రోగాలు ప్రబలకుండా వైద్య అధికారులు అందుబాటులో ఉండి అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకొని అంటు వ్యాధులు వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా వైద్య అధికారులకు ఆదేశించారు. ఆరోగ్యపరంగా వైద్య సిబ్బందిని అందుబాటులో ఉండి మలేరియా వంటి జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్త లు తీసుకోవాలని, పాము కాటుకు మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పట్టణాలలో , గ్రామాలలో శానిటేషన్, బ్లీచింగ్ చేయడం మున్సిపల్ కమిషనర్లు , ఏం పి డి ఓ లు చర్యలు తీసుకోవాలన్నారు.శాఖల వారిగా అధికారులు వర్షాల కారణంగా జిల్లా లో చేస్తున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విడియో కాన్ఫరెన్సు హాలు నుండి అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్,తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ , అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఆర్ డి ఓ సుదీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచితాల మత్తు-తెలంగాణ పని తత్వాన్ని మింగేస్తోంది

- **ఇతర రాష్ట్రాలవారు మన పొలాలు సొంతం చేసుకుంటే..మనవాళ్లు పొలాలు కోల్పోతున్నారు**
- **ఒక తెలంగాణ యువత మేలుకో..మన పనిని మనం చేసుకుందాం:ఈ పద్మారావు కాపు.**






**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 12 :** సర్కారు పథకాలు,ఉచిత సాయాలు ప్రజల్లో పని తత్వాన్ని తగ్గిస్తున్నాయన్నది వాస్తవం.రేషన్,వైద్యం,పింఛన్,ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత గ్యాస్,పెట్టుబడి సాయం,య-ువకులకు డబ్బు వంటి పథకాలతో చాలామంది కష్టపడి పనిచేయాలన్న మనస్తత్వాన్ని తెలంగాణ ప్రజలు కోల్పోతున్నారు.నెల తిరిగే సరికి రేషన్,రోగమొస్తే ఫ్రీ వైద్యం,స్కీం డబ్బులు ు ఇవన్నీ లభిస్తుండటంతో పనికోసం వెతికే ఉత్సాహం మాయమవుతోంది.పెట్టుబడి సాయం అందుతుండటంతో శ్రమ అవసరం లేదన్న భావన పెరిగింది.సర్కారు ఇస్తోంది కదా అన్న ధోరణి అలవాటైపోయింది.పైసా ఆమాన లేకపోయినా రుబాబుకు మాత్రం తగ్గడం లేదు.పని అడిగితే ు ఏం పని? ఎక్కడ? ఎంత దూరం? మద్యం తాపుతావా బిరియాని తినిపిస్తావా అని వాదనలు చెబుతున్నారు.ఉదయం లేచి పనికెళ్లడం కంటే రోడ్లపై తిరుగుతూ గడిపేస్తున్నారు.ఈ అలవాటు యువతలోనూ,పెద్దల్లోనూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.ఉదయం లేస్తూనే మందు, చందు అంటూ రోజును గడిపేస్తూ,తర్వాతి తరానికి నరకాన్ని మిగులుస్తున్నారు.తెలంగాణలో పనికి ఇతర రాష్ట్రాల వారు వచ్చి సంపాదించి పొలాలు కొనేస్తున్నారు.కానీ మన ప్రజలు ఉన్న పొలాలు అమ్ముకుంటున్నారు.మార్వాడీలు వ్యాపారాలు, నేపాలీలు ఫాస్ట్ ఫుడ్, ఆంధ్ర నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారులు,బీహార్ రైతు కూలీలు ు అందరూ తెలంగాణ ఖజానా ఖాళీ చేస్తున్నారు.మన ప్రజలు మాత్రం తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తులు అమ్మేసి ప్రస్తుత కాలాన్ని గడుపుతున్నారు.పిల్లల భవిష్యత్తు,వృద్ధాప్యంలో పరిస్థితి గురించి ఆలోచన లేదు.ఈ పరిస్థితి కొనసాగితే,తెలంగాణ ప్రజలు రాబోయే రోజుల్లో కూలీలుగానే మిగిలిపోతారు.ఈ పద్మారావు ఎల్కటి:మన తెలంగాణ ప్రజలు కొన్ని అనవసర వ్యసనాల బారిన పడి,పని అనే విషయాన్ని మర్చిపోయి,తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తుల మీద ఆధారపడి విలాసమైన జీవితం గడుపుతున్నారు.ఉదాహరణకు:-మా కోళ్ల పడకల్ గ్రామంలోని కిరాణా షాపులు అమ్ముతూ బతకడానికి కష్టపడుతున్న వాళ్లు ఉన్నారు.కానీ ఎక్కడినుండో వచ్చిన మార్వాడీలు మా షాపులను కిరాయికి తీసుకొని,కిరాయి ఇళ్లలో ఉండి,కేవలం 5%-%6 ఏళ్లలోనే ఇల్లు,స్థలాలు కొనుగోలు చేసి,తమ సొంత షాపులు పెట్టుకొని ఈరోజు దర్జాగా బతుకుతున్నారు.బంగారం షాపులు ఉన్నవాళ్లు కూడా ఇదే పరిస్థితి ఎదుర్కొంటున్నారు.మార్వాడీలు సొంత బంగారం షాపులు పెట్టుకొని ముందుకు వెళ్తున్నారు,కానీ మన వాళ్లు మాత్రం తమను తాము తప్పుపట్టుకోవడం లేదు.ఎవరెమ్మడి పోతే మనకి పూట గడుస్తుంది అనే ఆలోచనలో మునిగిపోతున్నారు.భవిష్యత్తులో నా,పిల్లల పరిస్థితి ఏమవుతుందో మాత్రం ఎవరూ ఆలోచించడం లేదు.

# కందుకూరులో ఘనంగా తిరంగా ర్యాలీ

- **జై జవాన్ నినాదాలతో విద్యార్థుల దేశభక్తి ఉత్సాహం**
- **మహేందర్, బీజేవైఎం రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ కన్వీనర్**




**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 12:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో బీజేవైఎం యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బూర దిలీప్,బీజేవైఎం రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ ఊటు మహేందర్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది.మండలంలోని అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు జాతీయ పతకాలను పట్టుకుని జై జవాన్ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహ రెడ్డి,మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ హాజరై,దేశం కోసం త్యాగాలు చేసిన సైనికులను స్ఫూర్తిగా తీసుకోవాలని,ప్రతి ఇంటి నుండి ఒక సైనికుడు తయారు కావాలని పిలుపునిచ్చారు.ఆపరేషన్ సింధూర్ లో మన సైనికుల వీరత్వం ప్రపంచవ్యాప్తంగా భారతదేశ శక్తి సామర్థ్యాలను చాటిందని అన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ అనేగౌని అశోక్ గౌడ్,బీజేపీ మండల అధ్యక్షుడు నిమ్మ అంజి రెడ్డి,దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి మంద పాండు,ఎంపీటీసీ బక్క మల్లేష్,సుధాకర్ రెడ్డి,దయాకర్ రెడ్డి,ఢిల్లీ అనిల్,తాళ్ల నరేందర్, అరుణ్, రవీందర్, శ్రీశైలం, లెక్చరర్లు రఘురాం రెడ్డి, జోనేష్, సంతోష్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచముఖ శివాలయాన్ని దర్శించుకున్న కూడా చైర్మన్



**నేటి సాక్షి ఆత్మకూర్ :** ఆత్మకూరు మండలంలోని పంచముఖ శివాలయాన్ని సోమవారం రోజున వరంగల్ కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ప్రజలకు ఎల్లవేళలా సుఖ సంతోషాలు చూపించాలని దేవుని వేడుకున్నారు. కూడా చైర్మన్ వెంట ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, ఆత్మకూరు మాజీ సర్పంచి సామ్యూల్, తదితరులు ఉన్నారు.

# తలాటి వరమ్మ మృతికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు



**నేటి సాక్షి ప్రతినిది మహేశ్వరం ఆగష్టు 12 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణ పురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత మాతృమూర్తి తలాటి వరమ్మ అనారోగ్యంతో మృతిచెందారు.వారి పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు మహేశ్వరం నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి.ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉ పేందర్ రెడ్డి, పిట్ట హరినాథ్ రెడ్డి, ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్, బొడ్డు పల్లి మహేందర్,లింగా స్వామి గౌడ్,కృష్ణ రెడ్డి,కళ్యాణ్ యాదవ్,శేశి యాదవ్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గుడులు, ఇళ్లు కూల్చి చెరువులో కాలేజీకి కాపాడుతున్న కాంగ్రెస్

**సరూర్నగర్ చెరువులో పేద విద్యార్థులకు స్కూల్ నిర్మిస్తానని సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 12 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి మాట్లాడుతూ.... ఖాన్ లక్కీ గ్రీసు పూసుడే ఈ కాంగ్రెస్ వాళ్ల పని అని, ఓవైసీ బ్రదర్స్ చెరువుని కబ్జా చేసి కట్టిన కాలేజీని కూల్చకుండా మన హిందువుల ఇళ్లు, హిందూ గుడులు మాత్రం కూలగొడతారని ఆరోపించిన సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, భట్టి విక్రమార్క స్ఫూర్తితో సరూర్నగర్ చెరువులో పేద విద్యార్థుల కోసం స్కూల్ నిర్మించడం ఖాయమని తెలిపారు.

# నులిని ' నులి ' పేద్దాం

**- మాస్ట్రో పాఠశాల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ**




**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** పిల్లల్లో నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేయాలని మాస్ట్రో పాఠశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్, ప్రిన్సిపాల్ ఆకుల రంజిత్ అన్నారు. మంగళవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా కథలాపూర్ మండల కేంద్రంలో మాస్ట్రో పాఠశాల విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఆకుల రాజేష్, ప్రిన్సిపాల్ ఆకుల రంజిత్ లు మాట్లాడుతూ... 1 నుండి 19 సంవత్సరాల వయసు వరకు తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని తెలిపారు. నులి పురుగుల ప్రభావంతో పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, ఆందోళన, కడుపునొప్పి, వికారం, విరేచనాలు బరువు తగ్గడం గ్రహించవచ్చన్నారు. నులి పురుగులతో పిల్లల శారీరక, మానసిక అభివృద్ధి కుంటుపడుతుందని, విషయ సంగ్రహణ దెబ్బతింటుందన్నారు. తద్వారా వారి అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్, ప్రిన్సిపల్ ఆకుల రంజిత్, డైరెక్టర్ ఆకుల రాజేందర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

## సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో

- మెగా వైద్య శిబిరాన్ని ఏర్పడ చేయడం
- అభినందనీయం
- జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య



**నేటి సాక్షి ఆత్మకూరు :** ఆత్మకూరు మండలం అగ్రంపాడు గ్రామంలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య అధికార డాక్టర్ అప్పయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత వానకాల సీజన్లో వచ్చే వ్యాధుల నివారణలో భాగంగా సర్వోదయ సంస్థ గ్రామీణ ప్రజల కోసం ఉచితంగా మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వం సమన్వయంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ప్రభుత్వ శాఖల నుండి సహకారం అందిస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న కార్యక్రమాలు నిర్వహిస్తున్న సర్వోదయ సంస్థ ఇతర ప్రాంతాల్లో కూడా ఇలాంటి మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ ఓ అన్నారు.సర్వోదయ సంస్థకు పూర్తి సహకారాన్ని జిల్లా యంత్రాంగం ద్వారా అందిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈరోజు నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్స్, డెంటిస్ట్ %డ% ఆఫ్తోమాలజిస్ట్ వైద్యులు రోగులను పరీక్ష చేశారు. అనంతరం రక్త పరీక్షలు, ఎక్స్ రే, ఈసీజీ, కంటి పరీక్షలు నిర్వహించి డిఎంహెచ్ఓ గారి చేతులమీదుగా ఉచితంగా మందులు మరియు కళ్లద్దాలు పంపిణీ చేయడం జరిగింది.సర్వోదయ సంస్థ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత 30 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు సర్వోదయ సంస్థ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేద ప్రజలకు ఉచితంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.ఆరోగ్యకరమైన సమాజాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్న సర్వోదయ సంస్థ రానున్న రోజుల్లో ప్రభుత్వ శాఖల సమన్వయంతో గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు, ఈరోజు నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరంలో సుమారు 512 మంది వివిధ వైద్య సేవలు, మందులు, కండ్ల అద్దాలు తీసుకోవడం జరిగింది.హ్యాండ్ ఆఫ్ హోప్ టీం లీడర్ జయరాజు గారు మాట్లాడుతూ సర్వోదయ సంస్థ తో కలిసి గత 15 సంవత్సరాల నుండి పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆత్మకూర్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి గారు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న సందర్భంగా సర్వోద సంస్థ ఇంత పెద్ద మొత్తంలో పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, మందులను మరియు వివిధ రకాల టెస్టులను నిర్వహించడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో హ్యాండ్ అప్ హోప్ సంస్థ డాక్టర్లు జితేందర్ రెడ్డి, జనరల్ ఫిజీషియన్, భరత్, జనరల్ ఫిజీషియన్ సమాఖ్య, జనరల్ ఫిజీషి మనోజ్ఞ, డాక్టర్. సంపత్, ఆప్తమాలోజిస్ట్, పారామెడికల్ టీం రెడ్డి,రోహిణి నర్సింగ్ కాలేజ్ సిబ్బంది ప్రణీత,పాల్ జిప్సన్, సర్వోదయ సంస్థ సిబ్బంది కవిరాజ్,రవీందర్, అక్తర్, వనిత, శ్రీలత నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో ఏసీబీ కలకలం

### 15000 వేల రూపాయలు తీసుకుంటూ పట్టుబడ్డ రెవెన్యూ డిపార్ట్మెంట్ ఉద్యోగిని



**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కలెక్టరేట్లో లంచం వ్యవహారం చోటుచేసుకుంది. రెవెన్యూ సెక్షన్లో పనిచేస్తున్న సుజాత అనే మహిళా ఉద్యోగిని లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. సమాచారం మేరకు, నవాబుపేట మండల తాసిల్దార్ కార్యాలయానికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీ పంపించడానికి సుజాత రూ. 15,000 లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది.బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయగా, వారు ట్రాప్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో సుజాత లంచం స్వీకరిస్తున్న సమయంలో పట్టుబడింది. మొత్తం 15,000 రూపాయలు సుజాత వద్ద స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ ఘటనపై ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవ చేయాల్సింది పోయి లంచం డిమాండ్ చేయడం తీవ్రంగా ఖండనీయమని తెలిపారు. కేసు నమోదు చేసి, మరిన్ని వివరాల కోసం దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించిన బిజెపి నాయకులు



**నేటి సాక్షి,వేమనపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్ పెద్దమ్మగుడి దగ్గర కూల్చివేతలు చేపట్టడాన్ని హిందూ సంఘాలు భారీ ఎత్తున వ్యతిరేకించడం జరిగింది.ఈ నేపథ్యంలో హిందూ సంఘాల పిలుపుమేరకు చేపట్టబోయే కుంకుమార్చన కార్యక్రమానికి భయలుదేరిన వేమనపల్లి బిజెపి నాయకులను పోలిస్టేషన్ తరలించి వెళ్లకుండా అడ్డుకోవడం తెలంగాణ రాష్ట్రంలో దురదృష్టకరమని భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో హిందువులకు రేవంత్ రెడ్డి పాలనలో స్వేచ్ఛలేదని బిజెపి నాయకులు ఆరోపించారు..ముందస్తు అరెస్ట్ అయిన వారిలో బిజెపి మండల అధ్యక్షులు ఏట మధుకర్,ఉప అధ్యక్షులు కొప్పుల మధునయ్య,బిజెవైఎం కంపెల అజయ్ కుమార్ ఉన్నారు.

# సనాతన ధర్మం హిందూ దేవాలయాల జోలికొస్తే ఊరుకోం

### రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి




**నేటి సాక్షి కేశంపేట్ ప్రతినిధి ఆగష్టు 12:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కేశంపేట్ మండల కేంద్రంలో.. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ...సనాతన హిందూ ధర్మం జోలికొస్తే ఊరుకునే ప్రసక్తి లేదని రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి హెచ్చరించారు.ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి గుడి పరిరక్షణ కోసం ఈరోజు సామూహిక లలితాసహస్రనామ పారాయణం మరియు కుంకుమార్చన కార్యక్రమానికి పాల్గొనాడనికి వెళ్తున్న మా హిందూ బంధువులందరినీ ముందస్తు అరెస్టులు సరికాదని హెచ్చరిస్తున్నాం, బిఆర్ఎస్ దారిలోనే కాంగ్రెస్ వివరిస్తుందని స్వచ్ఛందంగా పూజా కార్యక్రమాలు నిర్వహించాలనుకుని మమ్మల్ని దౌర్జన్యంగా అరెస్టులు చేయడం సరికాదని రాబోయే కాలంలో మీకు పుట్టగతులు కూడా ఉండయని హెచ్చరిస్తున్నాం.

# అవినీతి కార్యదర్శికి అధికారుల అండదండ



- అవినీతిపరున్ని వదిలి.. సిబ్బందిపై చర్యలు తీసుకుంటారా..?
- అధికారులను ప్రశ్నించిన గుడెప్పాడు గ్రామస్తులు
- జిల్లా కలెక్టర్ గారు మీరైనా స్పందించండి

**నేటి సాక్షి ఆత్మకూర్ :** గూడెప్పాడు గ్రామపంచాయతీ కార్యదర్శి క్రాంతి కి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇచ్చిన చెక్కులను మాయం చేసిన అవినీతిపరుడైన కార్యదర్శి క్రాంతి పై చర్యలు తీసుకోకుండా సిబ్బందిపై చర్యలు తీసుకుంటారా అంటూ గుడెప్పాడ్ గ్రామస్తులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం గూడెప్పాడు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీటీసీ బీరం రజనీకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జనగాం సాంబయ్య గౌడ్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు కాంతాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ నుంచి గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులను స్వాహా చేసిన పంచాయతీ కార్యదర్శి పై ఫిర్యాదు చేస్తే అధికారులు కార్యదర్శితో కుమ్మక్కై సిబ్బందిపై చర్యలు తీసుకుంటారా..అని మండిపడ్డారు. జిల్లా పంచాయతీ అధికారి, మండల అధికారుల కు అవినీతిపరుడైన పంచాయితీ కార్యదర్శి క్రాంతి పై ఫిర్యాదు చేస్తే సస్పెండ్ చేయకుండా గ్రామపంచాయతీ సిబ్బందికి నోటీసులు ఇస్తారా అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు స్పందించి వెంటనే అవినీతి కార్యదర్శి పై చర్యలు తీసుకొని స్వాహా చేసిన నిధులను గ్రామ పంచాయతీలో జమ చేయించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామస్తులతో కలిసి జాతీయ రహదారిపై ఆందోళనలు, రాస్తారోకోలు చేయడంతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్షలు చేస్తామని వారు హెచ్చరించారు. అధికారులు అవినీతి పరుడైన కార్యదర్శితో కుమ్మక్కై పంచాయతీ సిబ్బందిపై వేటు వేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించ పంచాయతీ సిబ్బందిపై వేటు వేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. అవినీతిపరులకు కొమ్ముకాస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతిపరులకు అధికారులు అండగా నిలుస్తూ కొమ్ముకాస్తున్నారని వారు విమర్శించారు ఈ సమావేశంలో మాజీ ఉపసర్పంచ్ వీసం శ్రీనివాసరెడ్డి, ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కాంతల కేశవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జనగాం సాంబయ్య, టిఆర్ఎస్ నాయకులు కాంతన రవీందర్ రెడ్డి రేమిడి బుచ్చిరెడ్డి చిమ్మని బిక్షపతి రేమిడి కృష్ణారెడ్డి బుర్ర రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మభ్యపెట్టి ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలి

### బిజెపి మండల మాజీ అధ్యక్షులు పల్నాటి సతీష్



**నేటిసాక్షి /మంగపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీ పథకాలు అమలు చెయ్యాలని భారతీయ జనత పార్టీ మండల మాజీ అధ్యక్షులు పల్నాటి సతీష్ అన్నారు మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు అంటే ముఖ్యమంత్రి కి భయం పట్టుకుంది అని ఏద్దేవా చేశారు మొన్నటికి మొన్న ఢిల్లీ పర్యటన నుండి వచ్చిక బీసీ రిజర్వేషన్ బీజేపీ మీద నిందా వేయడం సరైన విధానం కాదు అమలుకు సాధ్యం కానీ వాగ్దానాలు గ్యారంటీ లు ఇవ్వడం ఆరు గ్యారంటీ ల పేరుతొ ప్రజలను మభ్యపెట్టి మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ఇప్పుడు పథకాలు అమలు చేయాలంటే బడ్జెట్ సరిపోవడం లేదు మిగులు జలాలు ఉన్నా తెలంగాణ ను అప్పుల పాలు చేసిండు అని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మీదకు నెట్టడం యువతకి మిరిస్తానన్నా రాజీవ్ యువ వికాసం ఎటుపోయే మహిళా భరోసా నెలకు 2500అమలు కాలేదు వృద్దుల భరోసా పెంచలేదు ఇందిరమ్మ ఇండ్లు సొంత కార్యకర్తలకు ఇచ్చుకున్నారు ఉచిత విద్యుత్ వల్లనా రైతుల పరిస్థితి గోరంగా ఉంది ఇప్పుడు స్థానిక ఎన్నికల్లోకి వెళితే ప్రజలు కాంగ్రెస్ నాయకులని నిలధిస్తారు బుద్ది చెప్పుతారు డిపాజిట్లు రావు అని ఇప్పుడు రిజర్వేషన్ ల మీద సాకు చూపించి స్థానిక ఎన్నికల అపుతున్నారు మండలంలో గ్రామ పంచాయతీ లలో ఎన్నికలు జరుగక ప్రత్యేక అధికారుల చేతుల్లో అభివృద్ధి నోచుకోలేక ప్రతి గ్రామం అభివృద్ధి కి ఆమడ దూరంలో ఉంది.ప్రజలకు ఇచ్చిన గ్యారంటీ పథకాలను అమలు చేసి తొందరగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని పల్నాటి సతీష్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రబీ సీజన్ బియ్యాన్ని సీఎంఆర్ కు పూర్తిగా అందజేయాలి

### అదనపు కలెక్టర్ లింగ్య నాయక్



**నేటి సాక్షి వికారాబాద్:** రబీ 2024-25 సీజన్కు సంబంధించి బకాయిలో ఉన్న కస్టమ్ మిల్లింగ్ బియ్యం (సీఎంఆర్)ను మిల్లర్లు తక్షణమే పూర్తిగా అందజేయాలని, అలాగే ఖరీఫ్ మరియు రబీ 2025-26 సీజన్లకు సంబంధించిన బియ్యం డెలివరీలను వేగవంతం చేయాలని రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రైస్ మిల్లర్లను ఆదేశించారు.మంగళవారం తన చాంబర్లో నిర్వహించిన రైస్ మిల్లర్ల జిల్లా సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మిల్లర్లు తమ మిల్లు సామర్థ్యం మేరకు సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్సీఐకి సమయానికి అందజేయాలని కోరారు.అలాగే మిల్లర్లు తమకు అప్పగించిన ధాన్యం పరిమాణానికి తగినట్టుగా బియ్యం సరఫరా చేసుకోవాలని, తమ బాధ్యతగా భావించాలని ఆయన మిల్లర్లకు సూచించారు.ఎఫ్సీఐ అధికారులు డెలివరీలకు అనుగుణంగా తగిన సంఖ్యలో గోదాములను ఏర్పాటు చేసి, జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలి అని పేర్కొన్నారు.గోదాముల్లో సరైన తరలింపు కోసం తగినంత మంది హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆయన కోరారు.అలాగే బియ్యం నిల్వ మరియు రవాణా సదు-పాయం కలిపించాలని అన్నారు.ఈ సమావేశంలో ,డి ఎం సి ఎస్ మోహన్ కృష్ణ, డి ఎస్ ఓ సుదర్శన్ మరియు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్
- నేడు, రేపు భారీ వర్షాలు.. 13 నుంచి అతి భారీ వానలు

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 12 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో... నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ.... హైదరాబాద్ వాతావం-ణశాఖ మరోసారి రెయిన్ అలర్ట్ జారీ చేసింది.దక్షిణ కోస్తాంధ్ర తీరం వద్ద ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో, సోమ, మంగళ వారాల్లో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.ములుగు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, రాజన్న సిరిసిల్ల, జనగామ, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురవనున్నాయి. అంతేకాక, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉండటంతో, ఆగస్టు 13 నుంచి 16 వరకు రాష్ట్రంలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరించింది. జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, మెదక్, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలు వర్ష ప్రభావానికి లోనవనున్నాయి. నిన్న ఆదివారం నిర్మల్ జిల్లా అక్కాపూర్‌లో అత్యధికంగా 11.05 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. సూర్యాపేట జిల్లా ఫణిగిరిలో 8.93 సెంటీమీటర్లు, ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో 7.28 సెంటీమీటర్లు, వరంగల్ జిల్లా దుగ్గొండిలో 6.70 సెంటీమీటర్ల వర్షం కురిసింది.గత రెండు రోజులుగా హైదరాబాద్‌లో కురుస్తున్న వర్షానికి రహదారులు జలమయమై, ట్రాఫిక్ స్తంభించిపోయింది. పలు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటంతో, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు..



మహేశ్వరం నియోజకవర్గం ప్రజలు అత్యవసరం అయితేనే బయటికి రావాలని సమత ప్రకాష్ తెలియజేశారు

# నియోజకవర్గానికి నిధులివ్వండి

## అభివృద్ధి కోసం సిఎం'ను కలిసిన ప్రభుత్వ విప్ ఆది



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.తన వేములవాడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వినతిపత్రాన్ని అందజేశారు.

### అధికారులకు సిఎం ఆదేశాలు

హైదరాబాద్ లోని సిఎం నివాసంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కలిసి వేములవాడ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించవలసిందిగా కోరారు.'కలికోట సూరమ్మ' చెరువు ప్రాజెక్టుకు సంబంధించి కుడి-ఎడమ కాల్వల నిర్మాణ భూసేకరణ నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.కథలాపూర్..మేడిపల్లి.. భీమారం మండలాల వరద ప్రధాయని కలికోట సూరమ్మ చెరువు కుడి ఎడమ కాలువల నిర్మాణానికి భూసేకరణ నిధులను విడుదల చేయవలసిందిగా కోరారు.ఇప్పటికే గత పది రోజుల క్రితం కుడి ఎడమ కాలువల నిర్మాణా భూసేకరణ కోసం రూ.10 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగిందని, ఇంకా కొన్ని నిధులు విడుదల చేస్తే కుడి ఎడమ కాలువల నిర్మాణం పూర్తవుతుందని ముఖ్యమంత్రికి వివరించారు.గతంలో పిసిసి అధ్యక్షులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్న సమయంలో కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టును స్వయంగా వచ్చి పరిశీలించారని,ఆనాడు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే ప్రాజెక్టు పనిని ప్రారంభించి నేడు మత్తడి నిర్మాణం పూర్తి చేసుకున్నామని ప్రస్తుతం కట్ట పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కుడి ఎడమ కాలువల నిర్మాణం పూర్తయితే సుమారు 43 వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు.రెండు విడతలుగా నిధులు మంజూరు చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

### చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణానికి మరిన్ని నిధులు మంజూరు చేయండి

అలాగే..చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణానికి ఇప్పటికే అటవీశాఖ అనుమతులు వచ్చి ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి రూ.7 కోట్ల పైచిలుకు నిధులు కేటాయించిందని, రోడ్డు నిర్మాణం పూర్తవడానికి అదనంగా మరో రూ.10 కోట్ల అవసరం ఉందని కావున సంబంధిత పూర్తిస్థాయిలో నిధులను మంజూరు చేయవలసిందిగా ముఖ్యమంత్రిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు.గతంలో చందుర్తి- మోత్కరావుపేట రోడ్డును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించారని గుర్తు చేశారు. చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణం పూర్తయితే రాకపోకలకు ప్రజలకు సౌలభ్యంగా ఉంటుందని తెలిపారు.

### మూల వాగు,పెంటి వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించండి

ఇదేవిధంగా కోనరావుపేట మండల పరిధిలోని మూలవాగు పెంటివాగులపై బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు కేటాయించవలసిందిగా కోరారు.మూల వాగు, పెంటి వాగుపై ప్రత్యేకంగా ఈ గ్రామాల మధ్య బ్రిడ్జిల నిర్మాణానికి దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.బావుసాయిపేట-వెంకట్రావుపేట గ్రామాల మధ్య, మామిడిపెల్లి-నిజామాబాద్ గ్రామాల మధ్య, వట్టిమల్ల-నిమ్మపెల్లి ,వెంకట్రావుపేట -కొండాపూర్ గ్రామాలలో బ్రిడ్జిల నిర్మాణాన్ని చేయవలసిందిగా ముఖ్యమంత్రిని కోరగా హెచ్ఏఎం స్కీములో సంబంధిత బ్రిడ్జిల్లా నిర్మాణం చేపడతానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్టు శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

# ఇన్సినిరేషన్ ప్రక్రియ గంజాయి దహనం

- 9 లక్షల విలువ గల 35.96 కిలోల గంజాయి దహనం
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి గుండ ప్రశాంత్ గౌడ్ :** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ లలో నమోదైన 36 కేసుల్లో నిందితుల నుండి సీజ్ చేసిన ప్రభుత్వ నిషేధిత గంజాయి 35.96 -కిలోలను, NDPS చట్ట ప్రకారం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేయడం జరిగిందని, దహనం చేసిన గంజాయి విలువ సుమారు 9 లక్షలు రూపాయలు ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ వివరించారు. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్, కమిటీ సభ్యులుగా ఎస్బి డిఎస్పీ వెంకటరమణ, రిజర్వ్ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్,సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. NDPS యాక్ట్ లోని నియమనిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదు చేయనడిన 36 కేసులలో నిల్వ ఉన్న గంజాయిని దహనం చేయడం జరిగిందని ఎస్పీ తెలియజేసారు. కొందరు అక్రమార్జనలో భాగంగా, గంజాయి సాగు, విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా పోలీసుల ద్వారా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసిన, అమ్మిన, సేవించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు రఘు చందర్, రాములు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సి.ఐ లు రవి,కరుణాకర్, ఆర్ ఐ కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# దుఃఖంలో తోడుగా పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్

### బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



**నేటి సాక్షి పాలేరు, ఆగస్ట్ 12 :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి మానవత్వాన్ని చాటుకుంది. జూలై 16వ తేదీ నుంచి 31వ తేదీ మధ్య మరణించిన వ్యక్తుల కుటుంబాలకు మంగళవారం ఒక్కో కుటుంబానికి రూ. 10వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సాయంతో తిరుమలయపాలెం మండలంలోని పిండి ప్రోలు, తెట్టెలపాడు, గోపాయిగూడెం, జింకలగూడెం, జల్లెపల్లి, హైదర్ సాయిపేట, సుబ్లేడు, హస్నాబాద్, లక్ష్మీదేవిపల్లి, రఘునాధపాలెం, కాకరవాయి, సోలిపురం, పైనంపల్లి, రాజారం, బచ్చోడు, బీరోలు, తాళ్ళచెరువు గ్రామాల బాధిత కుటుంబాలకు మానసిక ధైర్యం కలిగింది. ప్రజల కష్టసమయంలో అండగా నిలబడటం పీఎస్ఆర్ ట్రస్ట్ లక్ష్యమని, భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లం శ్రీను, రామసహాయం నరేష్ రెడ్డి, రామసహాయం అరవింద్ రెడ్డి, కొప్పుల అశోక్, బోడా మంగీలాల్, ఉన్నం రాజశేఖర్, అంబేద్కర్, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



**నేటి సాక్షి పాలేరు, ఆగస్ట్ 12 :** కూసుమంచి మండలంలో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి ముంపుకు గురైన వరి పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని నేలపట్ల, తురకగూడెం, కూసుమంచి, నర్సింహులగూడెం , జీళ్లచెరువు గ్రామాలలో వర్షానికి దెబ్బతిన్న , నీటి ముంపునకు గురైన వరి పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడి పంట వివరాలను తెలుసుకున్నారు. మండలంలో సుమారుగా 600 నుండి 700 ఎకరాల్లో వరి ప్రత్తి ముంపునకు గురైనట్టు ప్రాథమిక అంచనా వేసామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, ఏఈఓ రవీందర్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన..

### మహమ్మద్ అబ్దుల్ మజీద్



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండల నూతన తహసీల్దార్ గా మహమ్మద్ అబ్దుల్ మజీద్ మంగళవారం రోజు బాధ్యతలు స్వీకరించారు జిల్లాలో పలువురు తహసిల్దార్లను కలెక్టర్ బదిలీ చేయగా బుగ్గరాం తహసిల్దార్ గొల్లపల్లి కి బదిలీ పై వచ్చారు.మహమ్మద్ అబ్దుల్ మజీద్ మంగళవారం రోజు కటకం వరందన్ నుంచి తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన తాసిల్దార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు

# పాలేరు జలాశయంలోకి కొట్టుకొచ్చిన మృతిదేహం



**నేటి సాక్షి పాలేరు, ఆగస్ట్ 12:** పాలేరు జలాశయంలోకి గుర్తు తెలియని మృతిదేహం వరదకు కొట్టుకొచ్చింది.. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కూసుమంచి మండలం పాలేరు జలాశయంలోకి సుమారు 40 ఏళ్ల వయస్సు ఉన్న పురుషుడి మృతిదేహం వరదకు కొట్టుకొచ్చింది.. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ఎస్సై నాగరాజు ఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించిన అనంతరం మృతిదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మార్చురీలో భద్రపరిచారు.. మృతుడిని ఎవరైనా గుర్తు పట్టిన యెడల స్థానిక పోలీస్ స్టేషన్లో వివరాలు తెలియజేయగలరని తెలిపారు.

# శంకర్పల్లి మండల బిజెపి ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన యాదయ్య.



**శంకర్పల్లి, ఆగస్టు 12 ( నేటి సాక్షి రిపోర్టర్) :** శంకర్పల్లి మండల పరిధి మోకిలా గ్రామానికి చెందిన సంకేపల్లి యాదయ్య శంకర్పల్లి మండల బిజెపి ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. తర్వాత వారు మాట్లాడుతూ బిజెపి పార్టీని గల్లి నుండి ఢిల్లీ వరకు అధికారాన్ని దక్కించుకోవడమే తమ ముందున్న కర్తవ్యం అని తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న నిస్వార్థమైన పనులకు యావత్తు దేశం జేజేలు తెలుపుతుందని తెలిపారు . ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని ఒక గుర్తించే స్థాయికి ఎదగడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. మనం భారతదేశంలో నివసిస్తున్నందుకు, భారతదేశాన్ని రక్షించే భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలని కోరారు. రోడ్లు, మరుగుదొడ్లు, స్మశాన వాటికలు, రేషన్ బియ్యం , ఇంకా చెప్పాలంటే చాలా ఉన్నాయి ,కానీ ఇలా అన్నింటికీ నరేంద్ర మోడీ ప్రభుత్వం డబ్బులను కేటాయిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, రాజు, కమల్, రాము, రవి, పుల్యా, మల్లేష్, హనుమంతు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# వారంలోగా దళితుల భూసమస్య పరిష్కరించాలి

### అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆదేశం



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** తిమ్మాపూర్, గన్నేరువరం మండలాల పరిధిలోని జూగుండ్ల- గోపాలపూర్ గ్రామాల్లో నెలకొన్న భూసమస్యను వారం రోజుల్లోగా పరిష్కరించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆ గ్రామాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, రెవెన్యూ డివిజనల్ అధికారి కె.మహేశ్వర్, జిల్లా సర్వే, భూరి కార్డులశాఖ సహాయ సంచాలకునితో కలిసి సంద ర్శించి సమస్య త్మాకమైన 8 ఎకరాల స్థలాన్ని వారు పరిశీ లించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గోపాలపూర్ గ్రామంలో ఒక రైతుకు, దళితులకు మధ్య భూవివాదం చాలా ఏళ్లుగా కొనసాగుతున్నదని, 178 సర్వే నెంబర్ లో దళితులకు చెందిన 8 ఎకరాల భూమి రికార్డుల్లో తప్ప మోఖాపై లేదని, ఆ భూములు ఆక్రమణలకు గురైనదని దళితులు ఆందోళన చెందుతున్నారన్నారు. దళితుల భూమి విషయంలో ఇరు గ్రామాల్లో రగులుతున్న భూ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతోనే జిల్లా అధికార యంత్రాం గాన్ని ఇక్కడకు తీసుకు వచ్చినట్టు ఎమ్మెల్యే వివరించారు. ఆ 8 ఎకరాల కొలతలు,హద్దులు తేల్చాలని, ఇందుకోసం సత్వరమే భూ సర్వే చేపట్టాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. చాలా కాలంగా నలుగుతున్న భూసమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందనే ఆశాభా వాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, గన్నేరువరం తహసీల్దార్ జె.నరేందర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు మామిడి అనిల్ కుమార్, బుధారపు శ్రీనివాస్, రెడ్డిగాని రాజు, ఉప్పులేటి రాజు, ఉప్పులేటి సతీష్, బాలయ్య, హసన్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి ప్రెస్ క్లబ్ ఐజేయు అధ్యక్షునిగా మధు మహాదేవ్ ఎన్నిక



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి గుండ ప్రశాంత్ గౌడ్ :** ధర్మపురి ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా మధు మహాదేవ్ , ప్రధాన కార్యదర్శిగా బొడ్డు కిషన్ ఎన్నికయ్యారు. స్థానిక కర్నె అక్కపెల్లి కళ్యాణమండపంలో రాష్ట్ర నాయకులు జె.సురేందర్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ సంపాదకులు సంగనభట్ల రామకృష్ణయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోపాలచారి, ఆధ్వర్యంలో ఐ జే యు జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, సంపూర్ణ చారి మరియు కార్యవర్గ సభ్యుల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ధర్మపురి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మధుమహదేవ్ , ప్రధాన కార్యదర్శిగా బొడ్డు కిషన్ నమస్తే తెలంగాణ రూరల్ ఉపాధ్యక్షులుగా క్యాదాసు స్వామి జనం సాక్షి మ-ంత్రినేని శ్రీనివాస్ బి ఆర్ కె న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా సహాయ కార్యదర్శిగా బాకీ రాజన్న క్రైమ్ న్యూస్ అక్కినపల్లి బాబు కుమార్ నవతెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీగా గడిపల్లి వెంకన్న పవర్ కోశాధికారిగా కర్నే సంతోష్ క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మధు మహదేవ్ మాట్లాడుతూ యూనియన్ నియమ నిబంధనలు అనుసరించి జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం అహర్నిషలు కృషి చేస్తానన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని జిల్లా కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం హరికృష్ణ ,అల్లేరాము, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్ , సహాయ కార్యదర్శి రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పవిత్ర ,శంకర్ గౌడ్ , ధర్మపురి ప్రెస్ క్లబ్ సభ్యులు పాత శ్రీనివాస్ బొంగురాల రాజేష్, చిలువేరి సురేష్, ముప్పట్ల రాజేందర్, కస్తూరి ప్రవీణ్ , కొండా వినయ్ కుమార్ ,రాజారాం నరేష్ ,చీటి సతీష్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు మనవాభివృద్ధికి మార్గదర్శకాలు

### కెఎన్ఎం కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జున రెడ్డి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :**గ్రంథాలయాలు సమాజా భివృద్ధికి, మనిషి సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని, జ్ఞానానికి, అభివృద్ధికి అవి మార్గదర్శకాలని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని విని యోగించుకొని తమ జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి అన్నారు. డా.ఎస్.ఆర్. రంగనాథన్ జయంతి సందర్భంగా మంగళవారం కళాశాలలో గ్రంథ పాలకులు పి.నాగరాజు ఆధ్వర్యం లో జాతీయ గ్రంథాలయ దినోత్సవ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఆర్. రంగనాథన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జున రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు నిత్యం గ్రంథాల యాన్ని దర్శించడం వలన వారు భావి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని అన్నారు. ప్రపంచంలోని ప్రతి మార్పుకు, జరిగిన ప్రతి ఉద్యమానికి గ్రంథాలయాలు ఊపిరి పోసి, ముందుకు తీసుకెళ్ళి, సామాజిక పరిణామా లకు కారణ మయ్యాయని పేర్కొన్నారు. అనంతరం గ్రంథ పాలకులు పి. నాగరాజు మాట్లాడుతూ, రంగనాథన్ గ్రంథాలయ అభివృద్ధికి చేసిన కృషి ఎనలేనిదని, వారు సూచించిన పద్ధతులను ఇప్పటికీ భారతదేశం లో అనేక గ్రంథాల యాలు పాటిస్తున్నాయని, విద్యార్థులు పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత పొంది, ఉద్యోగ సాధనలో గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగ పడతాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికారమే లక్ష్యం

### బీసీ జేఏసీ జిల్లా ఇంచార్జ్ మహేష్ వర్మ




**నేటి సాక్షి - లక్షెట్టిపేట,(రేగుంట ప్రసాద్):** బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పని చేస్తున్నారని బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ మహేష్ వర్మ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ నాయకులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు ఒడ్డేపల్లి మనోహర్, మహేష్ వర్మ లు మాట్లాడుతూ ఈ రాష్ట్రము లో బీసీ ల రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. బీసీ ల నాయకత్వంలో ఎస్సీ, ఎస్టీ ముస్లిం మైనారిటీలను కలుపుకొని బహుజన రాజ్యాధికారం సాధించుకోవడం కోసం అందరం కలిసి కట్టుగా పోరాటం చేయాలన్నారు. ఈ సమాజంలో 60 శాతం ఉన్నటువంటి బీసీ ల ఓట్లు ఎన్నికల్లో ఎంతో కీలకమన్నారు.మన ఓటు మనమే వేసుకుని రాజ్యాధికారం సాధించాలని వివరించారు. దీనిలో భాగంగా మంచిర్యాలలో ఈనెల 20నఏర్పాటు చేస్తున్నటువంటి సభ కు మన బీసీ ల ఆశాజ్యోతి ఏమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్, బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుధాగాని హరిశంకర్ గౌడ్, బీసీ జేఏసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సంగం సూర్యారావు,జానయ్య యాదవ్, బీసీ ఉద్యమకారుడు హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర తదితరులు పాల్గొంటారని వెల్లడించారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ సంఘం నాయకులు బీసీ ప్రజలు, మహిళలు, విద్యార్థులు అధిక పాల్గొని ఈ సభను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో లక్షట్ పేట బీసీ సంఘం నాయకులు మాజీ జెడ్పీటీసీ ముత్తే సత్తయ్య, కళ్యాణం రవి, అంకతి గంగాధర్, చింతకింది సుధాకర్, బొప్పుస్వామి ముక్కెర చంద్రమౌళి, సిరిపురం రవి, రాందేని కోటేష్, బైరం చిన్నయ్య,భైరం చిన్నయ్య, నేరెళ్ల సత్తయ్య,సంఘ లచ్చన్న, గడ్డం సుధాకర్, తోట వెంకటేష్,మాలేం సుభాష్,అంకతి చిన్న తదితరులు పాల్గొన్నారు .

# ఆగస్టు 16న మందకృష్ణ మాదిగ రాక.



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లాపరిగి నియోజకవర్గం నికి ఆగస్టు 16న ఎమ్మార్పీఎస్ వావ్యస్థాపకులు గౌరవశ్రీ పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ రాక చేయూత పెన్షన్ దారులకు అండగా ఎమ్మార్పీఎస్ నిలబడి పెన్షన్ పెంచే వరకు పోరాటం ఆగదు అనీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి వికారాబాద్ జిల్లా ఇంచార్జ్ దుడ్డు రామకృష్ణ మాదిగ అన్నారు ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పరిగి ఇంచార్జ్ గుట్టకింది రవికుమార్ మాదిగ ఎమ్మార్పీస్ పూడూర్ మండల ఇంచార్జ్ చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ పరిగి సీనియర్ నాయకులు ల్లాజార్ మాదిగ రమేష్ మాదిగ గ్రామ పెద్దలు వికలాంగుల లు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు తదితరులు పాల్గొన్నారు

# రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

**నేటి సాక్షి,వేమనపల్లి :** జూన్ 5 వరకు కొత్తగా పట్టాదారు పాసు పుస్తకం వచ్చిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వీరన్న సూచించారు.నేటితో దరఖాస్తులు ముగియనుందని దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు ఫారం,పట్టాదారు పాసు పుస్తకం,పట్టాదారు ఆధార్ కార్డు,నామిని ఆధార్ కార్డుతో నీల్వాయి,వేమనపల్లి రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలన్నారు.

# యూరియా కొరత తీర్చాలి

### బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మేకల ఎల్లయ్య



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** చందుర్తి మండలంలో యూరియా కొరతపై బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మేకల ఎల్లయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి డిప్యూటీ తహసీల్దార్కు వినతి పత్రం అందజేశారు. క్యూలైన్లో గంటల తరబడి నిలిచి ఉన్న ఒక బస్తా యూరియా మాత్రమే ఇస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా సరఫరా లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ వేములవాడ - కోరుట్ల రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళాశాలలో ఇంటర్నేషనల్ యూత్-డే యాంటీ రాగింగ్-డే




**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల లోని వెటర్నరీ సైన్స్ కళాశాలలో మంగళవారం ఇంటర్నేషనల్ యూత్-డే, యాంటీ రాగింగ్-డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమనికి ముఖ్య అతిథిగా కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులే దేశాన్ని ప్రగతి పథంలో నడిపించగల సత్తా ఉన్న యువత మన భారతదేశంలోనే అధికంగా ఉందని తెలుపుతూ, తోటి విద్యార్థులతో సోదరీ సోదర భావంతో స్నేహంగా ఉండాలని, ర్యాగింగ్ మహమ్మారిని కళాశాలల పరిధిలోకి రాకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ దాసరి శ్రీనివాస్ మరియు అధ్యాపక బృందం విద్యార్థిని, విద్యార్థులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
13 ఆగస్టు 2025


# ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడం నేరమా?

- వర్షం దాటికి నీట మునిగిన పెద్దపులి నాగారం గ్రామం ప్రైమరీ స్కూల్.
- భయాందోళనలో ఇంటికి బయలుదేరిన విద్యార్థులు
- చేతులెత్తేసిన స్కూల్ యజమాన్యం
- పట్టించుకోని అధికారులు నాయకులు





**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 12 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పెద్దపులి నాగారం గ్రామంలో ప్రైమరీ స్కూల్లో.. ఆదివారం అర్ధరాత్రి 10 గంటల నుండి పడుతున్న వర్షం దాటికి.. సోమవారం ఉదయం నుండి పెద్ద ఎత్తున ఫేమరు స్కూల్లో నీటి వరద రావడంతో.. అక్కడ కరెంట్ తీగలు ఊడి పడడంతో వెంటనే అప్రమత్తమైన స్కూల్ యజమాన్యం తాత్కాలికంగా కరెంటు వైర్లను తీసి పైన కట్టేసి పెట్టడం జరిగింది.. స్కూల్లో విద్యార్థులు కూర్చొని ఉంటే ఏదైనా ప్రమాదం రావచ్చు అనే ఉద్దేశంతో సోమవారం స్కూల్ నుండి ఇంటికి పంపించడం అలాగే మంగళవారం రోజు కూడా అదే వరద కొనసాగడంతో.. ఏమి చేయలేని పరిస్థితుల్లో.. చేతులెత్తేసిన పాఠశాల యజమాన్యం. దీనిపై ఉన్నత అధికారులకు సమాచారం అందజేసిన పట్టించుకోని అధికారులు.. స్కూల్ యజమాన్యం మాట్లాడుతూ.. పిల్లలకు ఏదైనా ప్రమాదం జరగవచ్చని వెంటనే అప్రమత్తమై పంపించడం జరిగింది అని తెలియజేస్తూ అలాగే వాటర్ లో నుంచే బాత్రూమ్స్ కి వెళ్ళాలి వాళ్ళు క్లాస్ రూంలో కూర్చుంటే కూడా మొత్తం తడిచిపోయే అవకాశం ఉంది వెంటనే దీనికి తగిన పరిష్కారం చేయాలని కోరారు.. విద్యార్థుల తల్లిదండ్రుల సైతం... ఈ యొక్క స్కూల్ నీ వెంటనే ఉన్నత అధికారులు స్పందించి దీనిపై తగిన చర్యలు చేపట్టాలని అధికారులను వేడుకోవడం జరిగింది స్కూల్ మొత్తం ఒక చెరువును తలపిస్తున్న దృశ్యం మనం రెండు రోజుల నుంచి చూడడం జరుగుతుంది కాబట్టి వెంటనే ఇప్పటికైనా అధికారులు చోద్యం చూడకుండా వెంటనే స్పందించవలసిందిగా గ్రామస్తు లందరూ విన్నవించుకుంటున్నారు




# లిఫ్ట్ చివరి భూములకు నీరు అందించాలి

- లిఫ్టు ల విద్యుత్ లైన్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలి
- విలేకరుల సమావేశంలో శశిధర్ రెడ్డి

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు పరిధిలో ఉన్న ఎత్తిపోతల పథకాల చివరి భూములకు సాగు నీరు అందించాలని తెలంగాణ లిఫ్ట్ రైతుల సంఘం అధ్యక్షులు పాదూరి శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గతంలో ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయ బావుల మోటర్లు కు కలిపి ఒక్కటే లైన్లు ఉండటం వలన వ్యవసాయ బావులకు మాదిరిగానే, లిఫ్టులకు 9 గంటలు విద్యుత్ అందించేవారు. దీంతో చివరి ఆయకట్టుకు నీరు అందకుండా పంట పొలాలు బిడ్లుగా ఉండేవన్నారు. సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యం లో చివరి భూములకు నిరందించే కొరకై అనేక పోరాటాలు చేసి అప్పటి ప్రభుత్వాన్ని ఒప్పించి ఎన్ఎస్పీ శాఖ నిధుల ద్వారా సబ్ స్టేషన్ల నుండి నేరుగా ప్రతి లిఫ్టుకు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారన్నారు. అప్పటి నుండి కొంత కాలం వరకు చివరి భూములకు నీరు అందించారు. కానీ 2022- 23 లో సాగర్ ప్రాజెక్టులో నీరు లేనప్పుడు లిఫ్టులు ఖాళీగా ఉన్నప్పుడు దాని సాకుతో వ్యవసాయానికి మంజురైనా ట్రాన్స్ఫార్మర్లకు అదనంగా విద్యుత్తు లైను వేయకుండా లిఫ్టుల పైనే లైన్లు వేసి విద్యుత్ అధికారులు చేతులు దులుపుకున్నారు. దీనిపై లిఫ్ట్ రైతంగం అభ్యంతరం తెలిపినప్పటికీ మా శాఖ లైన్లు, మా ఇష్టం మాకు తెలుసులే...మీకు కావలసింది కరెంటే గదా అని నిర్లక్ష్యం సమాధానం చెప్పారని ఆరోపించారు. అలాగే వారి నిర్లక్ష్యం వలన లిఫ్టు రైతులకు నిరంతరం కరెంటు అందించే అవకాశం లేకుండా పోయిందని విమర్శించారు. దీంతో చివరి ఆయకట్టుకు సాగు నీరు అందక చివరి భూముల బిడ్లుగా మరే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి వెంటనే లిఫ్టులకు ఉన్న వ్యవసాయ విద్యుత్ కలెక్షన్లు నైనా తొలగించాలని, లేకపోతే లిఫ్టులకు ప్రత్యేక లైన్లు వేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై అధికారులు స్పందించి లిఫ్టులకు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేసి నిరంతరం కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని లిఫ్టు రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు కందుకూరి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిలుట్ల సైదులు, భాషా తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలి

## భూషణ్ రావు పేట జడ్పీ స్కూల్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**నేటి సాక్షి - కథలాపూర్ ( రాధారపు నర్సయ్య ) :** కథలాపూర్ మండలం భూషణ్ రావు పేట్ గ్రామంలో మంగళవారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల తీరును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. క్లాస్ రూమ్ లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని కలెక్టర్ ఆరా తీశారు. అదే విధంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని కలెక్టర్ హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాలలోని ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని, సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు. వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం ప్రగతి సాధించే విధంగా విద్యా బోధనకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారికి పాఠాలు చదివించి వారి బోధన స్థితిగతులను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, తరగతుల నిర్వహణ, పారిశుద్ధ్య సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, భోజన తయారీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.





### పరిశుభ్రత చాలా ముఖ్యం

పాఠశాల తరగతి గదులలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. వర్షాకాలం అయినందున దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించి, శానిటేషన్ చేయించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన తప్పకుండా పాటించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి , ఎమ్మార్వో , ఎంపిడిఓ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భూ సమస్యల పైన చట్టాల పైన అవగాహన సమావేశం

**లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో తహసిల్దార్ శ్రీనివాస చారి**



**నేటి సాక్షి (భూమయ్య మెదక్ జిల్లా. కొల్చారం :** కొల్చారం మండల కేంద్రం లోని రైతు వేదిక నందు బుధవారం ఉదయం 11.00 గంట లకు లీఫ్స్ సంస్థ ఆధ్వర్యం లో రైతులకు భూ సమస్యల పైన చట్టాల పైన సునీల్ అడ్వకేట్ తో అవగాహన సమావేశం నిర్వహించడం జరుగుచున్నదని తహసిల్దార్ శ్రీనివాస చారి తెలిపారు. ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొని రైతులం దరూ కొల్చారం మండల కేంద్రం లోని వేదిక నందు జరుగుచున్న అవగాహన సమావేశంలో పాల్గొనాలని తహసిల్దార్ శ్రీనివాస చారి తెలిపారు

# రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతి

**నలుగురు కుమారుల తీవ్ర ఆవేదన**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 12 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం కోలన్ గూడ గ్రామానికి చెందిన రేషన్ షాప్ డీలర్ మారేశ్ కన్నా సోమవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని గాయాల పాలయ్యాడు. ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మారేశ్ కన్నా చనిపోయాడు. అతనికి నలుగురు కుమారులు విజయ్ కుమార్, వినోద్ కుమార్, విక్రమ్ కుమార్,చిట్టిబాబు ఉన్నారు. వారు మాట్లాడుతూ ఇప్పుడే ఇందిరమ్మ ఇల్లు వచ్చి కొత్త ఇల్లు కట్టుకున్న తర్వాతే మా పెళ్లిళ్లు జరుపుతామని నాన్న చెప్పాడు. ఈ ఈ సమయంలో ఇలా జరిగిందని చాలా బాధతో ఉన్నాం. పూర్తి వివరాలు తెలియాల్సిందని పోలీసులు చెప్పారు.

# ఉప్పల్ నూతన సి ఐ కె భాస్కర్ భాధ్యత ల స్వీకారణ



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 12 :** ఉప్పల్ నూతన సి ఐ గా కె భాస్కర్ భాధ్యతలు స్వీకరించరు. ఈ సందర్భంగా నూతన సి ఐ కే భాస్కర్ మాట్లాడుతూ ఉప్పల్ లోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులకు సమన్యాయం అందిస్తానని తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తూ ఉప్పల్ లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానని, అదేవిధంగా ఉప్పల్ లోని ప్రజలందరూ సహకరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

# పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**హెచ్ బి కాలనీ కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్**



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 13 :** హెచ్ బి కాలనీ కమ్యూనిటీ హాల్ ను హౌసింగ్ బోర్డు డిపార్ట్మెంట్ వారు వేలం వేయుటకు నిర్ణయం తీసుకొని ముందస్తు జాగ్రత్తగా కాలనీల సంక్షేమ సంఘాలకు కెవిఎట్ పిటిషన్ వేసి నోటీసులు ఇవ్వడం జరిగిందని, ఈ కమ్యూనిటీ హాల్ వేలం ప్రక్రియని నిలుపుదల చేసి, ఈ కమ్యూనిటీ హాల్ ని కాపాడి జీహెచ్ఎంసీ కి అప్పగించి స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రోడ్డుభవనాలు మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి తో కలిసి వినతి పత్రం అందజేసిన హెచ్ బీ కాలనీ ఫేజ్-1 అండ్ ఫేజ్-2 కాలనీల సంక్షేమ సంఘ ప్రతినిధులు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి






**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా లో రాబోయె 72 గంటలు అందరూ అప్రమత్తంగా ఉండాలి .లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి. ఎక్కడ ఏం జరిగినా సమాచారం కంట్రోల్ రూం కు చేరేలా చూడాలి ,ముంపు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి,ఎక్కడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగడానికి వెల్లేదు,సహాయక చర్యలకు అవసరమైన నిధులు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డి సూచిం చారు. మంగళవారం సాయంత్రము హైదరాబాద్ నుండి రాబోయే భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, కలెక్టర్ లకు అధికారులకు సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడి కక్కడ అప్రమత్తంగా ఉండాలి మొబైల్ ట్రాన్స్ఫార్మర్ లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలి .డ్రైనేజ్ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి అత్యధిక వర్షాలు పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలి .గతంలో ఖమ్మంలో 2 గంటల్లో 42 సెం.మీ వర్షం పడింది .అలాంటి పరిస్థితులను కూడా ఎదుర్కొనేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలి.ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేసి 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి .హైదరాబాద్ లో ప్రమాద స్థాయికి నీరు చేరిన చోట ప్రజలు వెళ్లకుండా పోలీసు సిబ్బంది అలెర్ట్ చేయాలీ .వర్షాల నేపథ్యంలో మూడు కమిషనరేట్ లలో ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సహకారం తీసుకోవాలి వర్షాలు, వరదల పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఎఫ్ఎం రేడియోలలో అలర్ట్ చేయాలి .మన వ్యవస్థలో 24 గంటల్లో 2 సీఎం.మీ వర్షం ను దృష్టిలో ఉంచుకొని పట్టణాలు నిర్మాణం అయ్యాయి ,క్లౌడ్ బరస్ట్ సమయాల్లో పరిస్థితులను ఎదుర్కొనేలా సన్నద్ధం కావాలి .పరిస్థితులనుబట్టి స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించాలి .ఐటీ ఉద్యోగులు వర్క్ ఫ్రం హోమ్ చేసేలా చర్యలు తీసుకోవాలి.సాధ్యమైనంత వరకు రోడ్లపై ట్రాఫిక్ తక్కువగా ఉండేలా చూడాలి. అత్యవసర టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి.మీడియా తప్పుడు వార్తలతో భయానక వాతావరణం సృష్టించే ప్రయత్నం చేయొద్దు సమాచార శాఖ మీడియాకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలి.రాబోయే 72 గంటలు అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలన్నారు.వీడియో కాన్ఫరెన్సు అనంతరము జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ సి యం సూచనల మేరకు అధికారులు ,సిబ్బంది అందరు అందుబాటులో ఉండి భారి వర్షాల నేపథ్యంలో జిల్లా లో ఎలాంటి ప్రాణ నష్టం, పశువుల నష్టం, జరుగకుండా అన్ని శాఖల సమన్వయం తో పని చేయాలనీ అధికారులకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని 08416235291- 7995061192 నెంబర్లు ఏర్పాటు చేసి 24గంటలు సిబంది షిఫ్టుల వారిగా డ్యూటీ లో ఉంటారని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు అలుగు దగ్గర సెల్ఫీలు నిషేధం

**అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు**

**కూసుమంచి పోలీస్ శాఖ హెచ్చరిక**



**నేటి సాక్షి పాలేరు, ఆగస్ట్ 12:** కూసుమంచి మండలం పాలేరు జలాశయం అలుగు వద్ద సెల్ఫీలు దిగడం నిషేధించబడిందని కూసుమంచి ఎస్ఐ నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం దాటి పోవడంతో 24 ఆటోమేటిక్ గేట్లు తెరుచుకొని అలుగు పడుతున్న దృశ్యాలను అక్కడికి వచ్చిన కొందరు ప్రమాదకరంగా సెల్ఫీలు దిగుతున్నారు. దీంతో సెల్ఫీల దిగుతూ తమ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ప్రజలను హెచ్చరించారు.. పాలేరు జలాశయం అలుగు ప్రాంతం అలుగు పారే ప్రాంతాల్లో ప్రమాదకర స్థలాలలో సెల్ఫీలు నిషేధించడం జరిగిందనీ , అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకోబడుతుందని తెలిపారు..

## సామూహిక మంగళ గౌరీ వ్రత వేడుకలు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :**కోరుట్ల పట్టణంలోని శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయం సన్నిధిలో పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో శ్రావణ మాస సందర్భంగా సామూహిక మంగళ గౌరీ వ్రతాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ప్రధాన అర్చకులు ప్రదీప్ శర్మ మంగళ గౌరీ వ్రతాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్ మరియు కార్యవర్గం- యువత కార్యవర్గం పాల్గొని భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా మంగళ గౌరీ వ్రతాన్ని నిర్వహించారు.


## పై అవార్డ్స్ గురించిసమావేశం



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** పెగడపల్లి మండల ప్రజా పరిషత్ పెగడపల్లి కార్యాలయము నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశము లో PAI AWARDS ( పంచాయతీ అవార్డ్స్ ) విషయం లో తీసుకోవాల్సినటువంటి చర్యల గురించి లైన్ డిపార్ట్మెంట్స్ వారి యొక్క లాగిన్ లలో అప్లోడ్ చేసే విధానం గురించి పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమం లో తహసీల్దార్ రవీందర్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## ఎరువుల కోసం బారులు తీరిన రైతులు

**రైతన్నకు తప్పని యూరియా తిప్పలు**



**నేటి సాక్షి గన్నేరువరం( బుర్ర అంజయ్య గౌడ్):** మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం లో మంగళవారం నాడు రైతులు ఎరువుల కోసం బారులు తీరారు గన్నేరువరం వచ్చిన 200 యూరియా బస్తాలు రైతులు చాలాసేపు వేచి చూసి యూరియా అయిపోయిన తర్వాత ఎరువులు అందని రైతులు నిరాశతో చాలామంది రైతులు అందని రైతులు వెనుతిరిగి ఇంటికి వెళ్ళిపోయారు రైతులు ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని అందరికీ యూరియా అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు గంప ఎంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## సర్దార్ పాపన్న చరిత్ర వెలుగులోకి తేవడానికి కృషి

**సర్దార్ సర్వాయి పాపన్న సంఘం అధ్యక్షుడిగా పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్**

**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 13 :** పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న మహారాజు 365 సంవత్సరాల క్రితం మొగల్ చక్రవర్తిని గడగడ లాడించి బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించారు. సర్దార్ పాపన్న ను ఆదర్శంగా తీసుకొని 23 సంవత్సరాలుగా నిరంతరం పాపన్న చరిత్రని ప్రచారం చేస్తూ సర్దార్ పాపన్న సినిమా, పాపన్న విగ్రహాలు ఏర్పాటు చేస్తూ సర్దార్ సర్వాయి పాపన్న ట్రస్ట్ ద్వారా సేవలందించడం పాపన్న చరిత్రను ప్రచారం చేయడంలో పూర్తి సమయాన్ని అందించారు. విద్యార్థి దశలోనే పాపన్న చరిత్రని గ్రామ గ్రామాన తీసుకువెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. 23 సంవత్సరాలుగా నిరంతరం పాపన్న చరిత్రకే పోరాటం అందులో భాగంగా ప్రభుత్వాలను ఎన్నో సందర్భాల్లో కలవడం సర్దార్ పాపన్న జయంతి వర్ధంతి అధికారంగా నిర్వహించాలని విన్నవించడం అది ప్రభుత్వం అంగీకరించడం అభినందనీయం. ప్రస్తుతం ఉన్న ముఖ్యమైన డిమాండ్ జనగాం జిల్లాకు సర్దార్ పాపన్న గౌడ్ మహారాజ్ జిల్లాగా ప్రకటిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో పొందుపరిచింది అట్టి విషయాన్ని ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాం. ట్యాంక్ బండ్ పై సర్దార్ పాపన్న మహారాజు గారి విగ్రహం ప్రతిష్టించాలి, సర్దార్ పాపన్న గారి స్ఫూర్తి కేంద్రం ఏర్పాటు చేయాలి ఇది ముఖ్యమైన డిమాండ్. తెలంగాణ రాష్ట్రం లో 33 జిల్లాలో సర్దార్ సర్వాయి పాపన్న సంఘం కమిటీ ఏర్పాటు చేయబోతున్నాం. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం మా ముఖ్యమైన పోరాటం. ఏ పొలిటికల్ పార్టీకి సంబంధం లేకుండా కేవలం ప్రజల క్షేమం కోసమే బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కోసం ఈ సంఘం ఏర్పాటు చేయడం జరిగినది.



## రాజ్యాంగ పరిరక్షణ చదువరులతోనే సాధ్యం

- **డిజిటలీకరణకు కృత్రిమ మేథకి పెద్దపీట వేసే గ్రంథాలయాలు నేటి ఆవశ్యకత**
- **డా.ఎం.డి.రియాజ్, తెలంగాణా రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్**



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 13 :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ తెలుగు గ్రంథాలయ విభాగాల ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా తెలంగాణా రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ పీఠాధిపతి / చైర్మన్ డా. ఎం.డి.రియాజ్ హాజరయ్యారు. గ్రంథాలయాలు జ్ఞాన భాండాగారాలని వాటిని భవిష్యత్తుకు దిక్సూచిగా వాడుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు ముఖ్య అతిథిని సభకి డా.జి.తిరుపతయ్య పరిచయం చేశారు. ముఖ్య అతిథి డా.రియాజ్ మాట్లాడుతూ పుస్తక పఠనం వ్యసనం అవ్వాలని, ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణ చదువరులతోనే సాధ్యమని సూచించారు. విద్య ద్వారానే వ్యక్తిత్వ వికాసం, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, సామాజిక సేవాభావం అంకురిస్తాయని పేర్కొన్నారు. డిజిటలీకరణకి, కృత్రిమ మేథకి పెద్దపీట వేసే గ్రంథాలయాలు నేటి ఆవశ్యకతగా పేర్కొన్నారు.సభా నిర్వాహకులు తెలుగు సహాయా చార్యులు జె.విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ భారత గ్రంథాలయ పిహామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ సేవలను ప్రస్తావించి, పుస్తకపఠనం, సాహిత్య అధ్యయనం ఆవశ్యకతని సమ్మిళిత సమాజాభివృద్ధి మార్గాన్ని వివరించారు. గ్రంథాలయ అధికారి డా.ఆర్. చంద్రసాగర్ కళాశాల ఓనోస్ యన్ డిఎల్ఐ రిజిస్ట్రేషన్లను గూర్చి, కళాశాల గ్రంథాలయ ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా వ్యాసరచన వంటి వివిధ పోటీలను, పుస్తక ప్రదర్శనని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, డా.సిహెచ్ సత్యనారాయణ, కె.గీత,, పి.విజయ్ కుమార్, డా.వి.శ్రీనివాసరావు, డా.పి.వెంకటేశ్వర్లు తదితరులు, విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ పరిశీలన

- **జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. మరియు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**నేటి సాక్షి - జగిత్యాల రాధారపు నర్సయ్య :** జగిత్యాల జిల్లాలో 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. మరియు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పెరేడ్ గ్రౌండ్లో పనులను పూర్తి ఏర్పాట్లు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ..పోలీస్ పెరేడ్ గ్రౌండ్ పనులు పూర్తి చేయాలని స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు వచ్చే ప్రజలకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జగిత్యాల డిఎస్పి రఘుచందర్, పిడి డిఆర్డిఏ రఘువరన్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
13 ఆగస్టు 2025


# అతిభారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం రేవంత్ రెడ్డి
- రాబోయే 3 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు
- విద్యుత్ పునఃరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరిగేలా కార్యాచరణ
- ఆకస్మిక వరదల సమయంలో ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు హెలికాప్టర్లో సిద్ధం చేసుకోవాలి
- వరద పరిస్థితుల ఆధారంగా విద్యాసంస్థలకు సెలవు మంజూరుపై నిర్ణయం





**నేటి సాక్షి - జగిత్యాల రాధారపు నర్సయ్య :** అతి భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని , రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.మంగళవారం భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన వరద నియంత్రణ చర్యల పై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాన్ కంట్రోల్ సెంటర్ నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ బి. ఎస్. లత, కలిసి పాల్గొన్నారు.

## అధికారులు అలెర్ట్ గా ఉండాలి

ఈ సందర్భంగా..సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ ప్రాంతంలో అధికంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఇంచార్జి మంత్రి వర్యులు రెవెన్యూ, పోలీసు, హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. నగరంలో వర్షాలు ఉన్నప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసేలా చూడాలని అన్నారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్. ఎఫ్ బృందాలను సిద్ధం చేయాలని, ఆకస్మిక వరదల సమయంలో ప్రజల ప్రాణాల రక్షణకు ఏర్ లిఫ్టింగ్ చేసేందుకు హెలికాప్టర్లు సిద్ధం చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. గత సంవత్సరం ఖమ్మంలో మనకు ఎదురైన ఇబ్బందులు మరొకసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.వరద సహాయక చర్యలకు కలెక్టర్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం ఆదేశించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం ఆహారం ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఖమ్మం ,రామగుండం, కరీంనగర్, వరంగల్ వంటి కార్పొరేషన్ ప్రాంతాలలో డిజాస్టర్ మేనేజ్మెంట్ కోసం ప్రత్యేక అధికారులను నియమించి 24ఐ7 మానిటరింగ్ చేయాలని సీఎం ఆదేశించారు. కార్పొరేషన్ ప్రాంతాలలో ముందుగానే అవసరమైన బృందాలను సిద్ధంగా పెట్టుకోవాలని అన్నారు.వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు సమాచారం వరదల గురించి ప్రజలకు సామాజిక మాధ్యమాల్లో, ఎఫ్.ఎం రేడియో , వివిధ మాధ్యమాల ద్వారా ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఐటీ సంస్థలతో మాట్లాడి వీలైనంత వరకు వర్క్ ఫ్రం హోం జారీ చేసేలా చూడాలని, రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకొని విద్యా సంస్థలతో చర్చించి సంబంధిత శాఖ అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని సీఎం తెలిపారు. హైడ్రా, జిహెచ్ఎంసి ,మెట్రో వాటర్ సర్వీస్ శాఖల మధ్య సమన్వయం ఉండేలా చూడాలని అన్నారు. ఫ్లై ఓవర్ పై నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, పంప్ ల ద్వారా నీటిని డ్రైనేజి కు తరలించాలని సీఎం అన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో మరీ అప్రమత్తం

గ్రామీణ ప్రాంతాల్లో పిడుగు పాటుకు మరణించే పశువులకు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయకపోవడం వల్ల సహాయం చేయలేకపోతున్నామని, పోలీసు అధికారులకు సమాచారం అందించి వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని అన్నారు. వరదల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని అన్నారు.ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు వంతెనల పై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు.

## ముఖ్యంగా వైద్యసిబ్బంది అందుబాటులో ఉండాలి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని , ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు. భారీ వరదల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులు దెబ్బతినకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న భారీ నీటి పారుదల ప్రాజెక్టుల క్రింద సాధ్యమైన మేర విద్యుత్ ఉత్పత్తి చేయాలని అన్నారు. భారీ నీటిపారుదల ప్రాజెక్టులను నింపుకోవాలని, వస్తున్న వరదను అంచనా వేస్తూ అవసరమైన మేర నీరు దిగువకు విడుదల చేయాలని అన్నారు.

## చెరువులు తెగిపోకుండా చర్యలు..

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. గ్రామాలలో భారీ వర్షాల వల్ల చెరువులు తెగి పోకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సరఫరా చేయక పోయినప్పటికీ బఫర్ స్టాక్ తో రైతులకు సర్దుబాటు చేశామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియాను రైతులకు సరిపడా సకాలంలో సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. యూరియా అక్రమ రవాణా జరక్కుండా జిల్లాలలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి చర్యలు చేపట్టాలని అన్నారు.

## కనెక్టివిటీ దెబ్బ తినకుండా చర్యలు..

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ..

మూసి నది ఉధృతంగా పారుతున్న నేపథ్యంలో అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వరదలు అనే పద్యంలో కనెక్టివిటీ దెబ్బ తినకుండా చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పునరుద్ధరణ పనులు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## వరదల నియంత్రణకు టాస్క్ ఫోర్స్

మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..జిల్లాలో వరదల నియంత్రణ పై టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిలీఫ్ క్యాంప్ ఏర్పాటు చేయాలని అన్నారు. భారీ వర్షాలు వచ్చిన తర్వాత పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు.

## భారి నుంచి అతి భారీ వర్షాలు..

ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ.. భారత వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాబోయే మూడు రోజులలో 24 జిల్లాల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎస్ ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్ శాఖ, నీటిపారుదల శాఖ, మున్సిపల్ శాఖ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని సిఎస్ ఆదేశించారు. రాష్ట్రంలో ఒకేసారి కుంభవృష్టి వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు వరదలు వచ్చే అవకాశం ఉందని, తక్కువ సమయంలో ఎక్కువ వరద రానున్న నేపథ్యంలో సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యంత్రాంగం సిద్ధం కావాలని అన్నారు.వర్షాల్లో డ్యూటీ కోసం సెలవులు రద్దు: కలెక్టర్ సత్యప్రసాద్ వీడియో సమావేశానంతరం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లా అధికారు లందరూ అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ రెవెన్యూ ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులు 24/7 అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు ప్రభుత్వ అధికారులు,ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలనీ పేర్కొన్నారు.

# ఎరువుల విక్రయాలను ఖచ్చితంగా నమోదు చేయాలి

- యూరియా విక్రయాల పరిశీలన
- రైతులకు పంట వెస్తీర్ణం ఆధారంగా యూరియా పంపిణీ చేయాలి
- సిరికొండ-భూషణ్ రావు పేట-మేడిపల్లిలో జిల్లా కలెక్టర్ పర్యటన



**నేటి సాక్షి - కథలాపూర్ రాధారపు నర్సయ్య :** కథలాపూర్ మండలం భూషణ్ రావుపేట్ మరియు సిరికొండ గ్రామంలో మరియు మేడిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు

## ఎరువుల విక్రయాల వివరాలకు ఆధార్ తప్పనిసరి

ఎరువుల క్రయ విక్రయాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా ఆధార్ కార్డుతో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.మంగళవారం రోజున కథలాపూర్ మండలం భూషణ్ రావు పేట్ సిరికొండ గ్రామాలలో మరియు మేడిపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ యూరియా, ఇతర ఎరువుల స్టాక్ వివరాలను, ఎరువుల సరఫరాపై ప్రతీ రైతుకి ఎన్ని బస్తాలు సరఫరా చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రైతులకు సంబంధించిన భూమి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రస్తుతం రైతులు వేసిన పంటకు అవసరమైన ఎరువులు మాత్రమే సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. రికార్డులు పరిశీలించి స్టాక్ ఎంత వచ్చింది, ఎంత సరఫరా చేసాం అన్నది తప్పనిసరి రికార్డ్ చేసుకోగలరని అధికారులను కలెక్టర్ ఆదేశించించారు.

## రైతులకు ఎక్కువ మొత్తంలో ఎరువులు పంపిణీ చేస్తే...

రైతులకు ఎవరికైనా ఎక్కువ మొత్తంలో ఎరువులు పంపిణీ చేసినట్లయితే అట్టి సొసైటీ సిబ్బందిపై, వ్యవసాయ శాఖ సిబ్బందిపై కఠిన చర్యలు తప్పని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జి వాకర్ రెడ్డి, తహసిల్దార్ లు ఎంపీడీవోలు సంబంధిత అధికారులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# సాగు నీరు అందించడంలో సర్కారు విఫలం

## భాజపా నాయకులు కొమ్ము రాంబాబు, హన్మంతరావు



**నేటి సాక్షి, ఎండపల్లి:** పంట పొలాలకు సాగు నీరు అందించడంలో సర్కారు విఫలం అయ్యిందని భాజపా పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం మండలంలోని రాజరాంపల్లి–పాతగూడూర్ కూడలిలోని ఎస్ఆర్ఎస్పీ కెనాల్ వద్ద భాజాపా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పత్రిక సమావేశంలో భాజపా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు, మండల అధ్యక్షులు రావు హన్మంత రావు మాట్లడుతూ... పంట పొలాలకు నీరు అందుతుందో లేదో అని రైతులు ఆందోళనలో ఉన్నారని ఇప్పటికి వరకు పొలాలు దున్ని నాట్లు పూర్తైన వాటికి కూడా సాగు నీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని, ప్రధానంగా డి 83/బి కెనాల్ క్రింద మండలంలోని సుమారు 14000 వేల ఆయకట్టు పొలాలు సాగు నీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని తక్షణమే ప్రభుత్వం నంది పంపు హౌస్ లింక్ కెనాల్ చివరి దశ నిర్మాణ పనులు పూర్తి డి 83/బి కెనాల్ కు నీరు విడుదల చేయడానికి స్థానిక మంత్రి చొరవ చూపి పంటలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాజాపా నాయకులు పొన్నం నరేష్, వెండిపెల్లి రాజశేఖర్, గొసనవేని గంగచలం, జక్కుల సాగర్, ఎనగంటి రమేష్, మామిడిపెల్లి రమేష్, ఏలేటి బాస్కర్ రెడ్డి, కొయ్యడ రజినికాంత్, మేరుగు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నీ భక్తులను చల్లంగా కాపాడు తల్లి

## మాజీ మంత్రి సబితా ఇంద్ర రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 12 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ, రావిర్యాల గ్రామంలో స్వయంభు శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవత బోనాల ఉత్సవం మరియు కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో మాజీ మంత్రులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి షాద్నగర్ మాజీఎమ్మెల్యే అంజయ్య బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాకేష్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, అతి పురాతన స్వయంభు శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయం బోనాల ఉత్సవానికి అశేషంగా తరలివచ్చిన భక్తులు తాళమేళాలతో, డప్పుల వాయిద్యాలతో, పోతరాజుల వీరంగంతో, శివసత్తుల ఆటపాటలతో అమ్మవారికి బోనాలు సమర్పించారని తెలిపారు. ఉత్సవాలు శాంతియుతంగా ముగిసేలా అందరూ సహకరించాలని ఆమె కోరారు.ఉత్సవాలకు అన్ని రకాల సదుపాయాలు కల్పించిన మున్సిపల్ సిబ్బంది, పోలీస్ శాఖకు సబితా ఇంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డి గళ్ళ రత్నం, అధ్యక్షులు జిల్లా లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ సుమన్, రవి నాయక్, సప్పిడి రాజు, వెంకట్ రాజిరెడ్డి, సామ్యూల్ రాజు మరియు పలువురు పాల్గొన్నారు.

# మంత్రి ని కలిసిన నాల్గవతరగతి ఉద్యోగుల సంఘం నేతలు



**నేటి సాక్షి - జగిత్యాల :** రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి పుష్పగుచ్చం అందించారు. ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంఘం అధ్యక్షురాలు క్యారంగుల అరుణ ఆధ్వర్యంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ ను జగిత్యాల లో కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించారాని అరుణ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి నారాయణ, కార్యవర్గ సభ్యులు సృజన, శంకరమ్మ, రమ, శిరీషా, శేఖర్ రెడ్డి, షౌకత్, తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాపనులను పరిశీలించిన కలెక్టర్

- **ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి**
- **కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



**నేటి సాక్షి - కథలాపూర్ ( రాధారపు నర్సయ్య ) :** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వేగవంతంగా నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులకు సూచించారు. ఇండ్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాలు పనులు లను ప్రారంభించేలా అధికారులు చూడాలన్నారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు.

### కలెక్టర్ సుడిగాలి పర్యటన

జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మంగళవారం సుడిగాలి పర్యటన చేపట్టారు. కథలాపూర్ మండలం భూషణ్ రావు పేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులు చేపట్టిన ఇండ్లనిర్మాణాలను జిల్లా కలెక్టర్..క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. భూషణ్ రావుపేట్ అర్హులైన లబ్ధిదారులకు కుటుంబాలకు ఇందిరమ్మ ఎన్ని ఇండ్లు మంజూరు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు సత్వరమే ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. వివిధ కారణాల వల్ల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్ధిదారులను కలిసి, వారికి ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా ఇండ్ల.నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారులకు సూచించారు.

### లబ్ధిదాలను పలకరించిన కలెక్టర్

ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి, ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణాలను పనులను వేగవంతంగాపూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంట వెంటనే డబ్బులను మీ ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు. కలెక్టర్ వెంట. కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి జి వాకర్ రెడ్డి,తహసిల్దార్ ఎంపీడీవో మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి దహనం

**డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో**



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ లలో నమోదైన 36 కేసుల్లో నిందితుల నుండి సీజ్ చేసిన ప్రభుత్వ నిషేధిత గంజాయి 35.96 –కిలోలను, ఎన్డీపీఎస చట్ట ప్రకారం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా దసనం చేశారు. పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేయడం జరిగిందని..దహనం చేసిన గంజాయి విలువ సుమారు 9 లక్షలు రూపాయలు ఉంటుందని జిల్లా ఎస్పీ వివరించారు. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ గా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మరియు కమిటీ సభ్యులగా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ వెంకటరమణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఉన్నారు. ఎన్డీపిఎస్ యాక్ట్ నిబంధనల ప్రకారం.. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్డీపిఎస్ యాక్ట్ లోని నియమ నిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదు చేయనడిన 36 కేసులలో నిల్వ ఉన్న గంజాయిని దహనం చేయడం జరిగిందని తెలియజేసారు. కొందరు అక్రమార్జన లో భాగంగా, గంజాయి సాగు, విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా పోలీసుల ద్వారా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వ హించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసిన, అమ్మిన, సేవించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు రఘు చందర్, రాములు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సి.ఐ లు రవి,కరుణాకర్, ఆర్ఐ కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# పాత టెండర్ విధానమే కొనసాగించాలి

**స్వేరోస్ జోగులాంబ గద్వాల్ జిల్లా అధ్యక్షులు బండారి సునంద్**



**నేటి సాక్షి జోగులాంబ గద్వాల్ :** జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు 2025–26 విద్యా సంవత్సరం నుంచి కూరగాయలు, పండ్లు, కోడిగుడ్లు, నాన్వెజ్, క్యాటరింగ్కు సంబంధించి పాత టెండర్ విధానాన్ని కొనసాగించాలని స్వేరోస్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు బండారీ సునంద్ గారు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త టెండర్ విధానం అమలులోకి తెస్తే ఈ నెల 13వ తేదీ నుంచి అన్ని గురుకులాలకు నిత్యావసర సరుకులను నిలిపి వేస్తామని హెచ్చరించారు. నిత్యావసర సరుకులకు సంబంధించి పాత టెండర్ విధానాన్ని మార్చారని, దీనివల్ల పాత టెండర్ దారులకు ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. నాలుగు నెలల నుంచి బిల్లులు చెల్లించడం లేదని తెలిపారు. కొత్త టెండర్ విధానంలో నిబంధనలు మారిస్తే వాటిని అమలు చేసే ఆర్థిక స్థోమత తమకు లేనందున, ఆ విధానాన్ని సడలించాలని కోరారు. కొత్త టెండర్లలో అధిక ఈఎండీలు పెట్టారని తెలిపారు. మెనూ ప్రకారం కూరగాయలు కావాలంటే మార్కెట్ ప్రకారం ధరలు చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద వర్గాలకు నోటికాడి కూడిని దక్కనివ్వకుండా చేస్తుంది. గురుకుల విద్యా సంస్థలలో పాత టెండర్ విధానాన్ని కొనసాగించాలని బండారీ సునంద్ గారు హెచ్చరించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త టెండర్ విధానంలో 3 కోట్ల టర్న్ అవర్ చూపించాలనే నిబంధన చిరు కాంట్రాక్టర్లు కడుపు కొడుతున్నారని ధ్వజమెత్తారు, మండలాన్ని ఒక యూనిట్ గా తీసు కోవడం వల్ల,చాలామంది చిరు కాంట్రాక్టర్లు ఉపాధి కోల్పోతుందని తెలియజేశారు,గురుకులలో కూరగాయలు,పండ్లు, కోడిగుడ్లు,మటన్, ఫుడ్ సరఫరా చేయుటకు పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్వేరోస్ నెట్వర్క్ ద్వారా నిరసన కార్యక్రమాలు చేపడుతామని తెలియజేశారు.

# ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ గౌరవ మాజీ ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు పోలేపల్లి ఉదయ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు రూపవతు విష్ణు ముఖ్యఅతిథిగా హాజరై శ్వేత–అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భారతదేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘమని, స్వాతంత్రం రాకపూర్వమే 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో నగరంలోని బెనారస్ యూనివర్సిటీలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య పురుడోసుకున్నదాని గుర్తు చేశారు. కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏదైనా ఉన్నదంటే అది ఒక్క ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమే అని, నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ పాఠశాలలలో కళాశాలలలో మౌలిక సదుపాయాల కల్పించాలని, పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెస్, కాస్మోటిక్ చార్జీలను ధరలకు అనుగుణంగా పెంచాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని, గురుకుల విద్యార్థులకు సొంత భవనాలను కేటాయించాలని అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్న ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సన్నీ, వినయ్, రాంబాబు, అమృత, ప్రణయ్, శోభన్, వినోద్, శేఖర్, బాబు, సుందర్ జగపతి, సన్నీ, శృతి, మమత, హరిణి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ రహదారి పనులపై స్పందించిన సీఎం

- **రేపటి నుంచే పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశం**
- **ఫలించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ**
- **సీఎంకు, మంత్రికి ధన్యవాదాలు తెలిపిన పరమేశ్వర్ రెడ్డి**



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 13 :** ఉప్పల్ లో ప్రధాన రోడ్డు సమస్య పరిష్కారం కానుంది. గుంతలు పడ్డ రహదారితో ప్రజల ఇబ్బందులు తొలగిపోనున్నాయి రోడ్డు నిర్మాణం, అభివృద్ధి, మరమ్మతు పనుల విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ గా తీసుకోవడంతో ఈ సమస్యకు పరిష్కారం లభించింది. రేపటి నుంచే రోడ్డు పనులను సమన్వయంతో చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని ఆర్ అండ్ బి, జీహెచ్ఎంసి అధికారులను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఉప్పల్ రోడ్ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. వీరిద్దరూ కూడా సానుకూలంగా స్పందించారు పరమేశ్వర్‌రెడ్డి సోమవారమే ఈ రోడ్డును జీహెచ్ఎంసీకి అప్పగించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరడంతో సానుకూలంగా స్పందించిన విషయం తెలిసిందే. మంత్రి వెంకటరెడ్డి ఆదేశాలతో జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ రహదారిని నిర్మించేందుకు ఒకే చెప్పారు మంగళవారం పరమేశ్వర్‌రెడ్డి ఆర్ అండ్ బీ చీఫ్ ధర్మారెడ్డిని సైతం కలిసి ఉప్పల్ రోడ్డు విషయాన్ని వివరించారు. ఎలివేటెడ్ కారిడార్‌తో సంబంధం లేకుండా రోడ్డు నిర్మాణం, అభివృద్ధి, మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని కోరారు. దీంతో ధర్మారెడ్డి సైతం పనులను చేపట్టేందుకు ఒకే చెప్పారు.

### అసలు నేపథ్యం ఇది.

ఉప్పల్ –నారపల్లి మధ్యలో చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనులతో ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి అధ్వాన్నంగా మారింది. వర్షాకాలంలో వరద, బురద.. వేసవిలో దుమ్ము చెలరేగుతుంది ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి నేషనల్ హైవేస్, ఆర్ అండ్ బీ కంట్రోల్‌లో ఉంది. ఏదైనా రోడ్డు అభివృద్ధి, మరమ్మతు పనులనే ఈ రెండు విభాగాలే చేపట్టాలి. ఉప్పల్‌లో ఈ రెండు విభాగాలు ఎలాంటి పనులను చేపట్టకపోవడంతో రహదారి పరిస్థితి దుర్భరంగా ఉంది ఇదే విషయాన్ని ముందుగా పరమేశ్వర్‌రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేఎస్ నుంచి ఎన్ఓసీ తీసుకొని ఈ పనులను జీహెచ్ఎంసీకి అప్పగించాలని కోరారు మంత్రి సానుకూలంగా స్పందించడమే కాకుండా వెంటనే జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌కు ఆర్ అండ్ బీ ఉన్నతాధికారి ధర్మారెడ్డికి మంత్రి ఇదే విషయాన్ని చెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించడంతో ప్రభుత్వ యంత్రాంగం కదిలింది. పరమేశ్వర్‌రెడ్డి చూపిన చిన్న చొరవతో లక్షలాది మంది కష్టాలు తీరనున్నాయి. ఇలాంటి పరిస్థితిలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి చేసిన కృషి ఫలించింది.

# గంజాయి కి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలి



- **ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు ఇరుగురాల భూమేశ్వర్**

**నేటి సాక్షి - జగిత్యాల :** అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ 90ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్ కె ఎన్ ఆర్ జూనియర్ కళాశాల ముందు అఖిల భారత విద్యార్థి సమైక్య జెండా ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు ఇరుగురాల భూమేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యి జెండా ఆవిష్కరణ చేశారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్తి నాయకులనుద్దేశించి భూమేశ్వర్ మాట్లాడారు. 1936 ఆగస్టు 12 న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లక్నో బెనారస్ లో ఏఐఎస్ఎఫ్ ఏర్పాడి నేటికి 90 ఏళ్ళు అయింది చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అని నినదించి స్వాతంత్ర్య పోరాటాల్లో పాల్గొనీ తెలంగాణ తొలి దశ మలి దశ ఉద్యమంలో పాల్గొని పోరాడిన చరిత గల భారత దేశ మొట్ట మొదటి ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. 90వ వసంతం ల్లోకి అడుగుపెడుతుందని. ఏఐఎస్ఎఫ్ జెండాను విద్యార్థులు తమ హక్కుగా చేర్చుకొని విద్య వ్యతిరేక పోరాటాలు చేయాలని పిలుపు ఇచ్చారు. ఒకవైపు ప్రభుత్వం అరకొర నిధులు ఇచ్చి విద్యను నిర్లక్ష్యం చేస్తుంటే మరో వైపు విచ్చలవిడిగా గంజాయి సరఫరా జరుగుతున్న అధికార యంత్రాంగం దాన్ని నియంత్రణ చేయడం లో విఫలము అవుతుంది ఇది కొంత మంది విద్యార్థుల పై తీవ్రంగా ప్రభావం పడుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు గంజాయికి వ్యతిరేకంగా పోరాడాలని భవిష్యత్తు సమర శీల పోరాటాలకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు వెన్న మహేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమాలీక్ ఉపాధ్యక్షులు మంద రాకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ భుక్య భరత్ రాథోడ్ వేణు సంజయ్ రేవంత్ సాయి హర్ష నిఖిల్ మణి దీప్ సోహైల్ సాహిబ్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్ ప్రత్యేక తనిఖీలు



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, రానున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా భద్రతా చర్యలను మరింత బలోపేతం చేశారు ఈ క్రమంలో డాగ్ స్క్వాడ్ మరియు బాంబ్ డిస్పోజల్ టీమ్ ఆధ్వర్యంలో జగిత్యాల, కోరుట్ల మెట్ పల్లి లో ప్రధాన ప్రదేశాలు, కార్యాలయాలు, ప్రజా రవాణా కేంద్రాలు, సమావేశ ప్రాంగణాలు, ముఖ్య రహదారులు, వంతెనలు మరియు పబ్లిక్ గ్యాదరింగ్ ప్రదేశాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అనుమానాస్పద వాహనాలు, సంచులు, పార్సెల్లు, వదిలివేసిన ప్యాకేజీలు మరియు అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. భద్రతా ప్రమాణాల ప్రకారం ప్రతి ప్రాంతాన్ని సిస్టమేటిక్‌గా తనిఖీ చేసి,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడడం జరుగుతోంది. ప్రజలు కూడా అపరిచిత వస్తువులు లేదా అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు లేదా 100 నంబర్ కి సమాచారం ఇవ్వాలి అని ఎస్పి గారు అని సూచించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రశాంతంగా, భద్రత గా జరిగేందుకు పోలీసులు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నారని జిల్లా ఎస్పీ తెలిపారు.